ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16

కడప

ఆదివారం 20 ఆగస్టు 2017



అమ్మను కోల్పోయా

కష్టాన్ని నమ్ముకొని జీవిస్తున్న నాకు స్నేహితుని రూపంలో ఓ దరిద్రుడు జీవితంలోకి వచ్చాడు. సాఫీగా సాగుతున్న నా జీవితంలో మట్కాను రంగరించాడు. పది రూపాయలకు వెయ్యి రూపాయలు వస్తుందని చెబుతూ నన్ను ఆ ఆటవైపునకు తీసుకెళ్లాడు. ప్రభుత్వం ఇచ్చిన రెండు సెంట్ల స్థలం అమ్ముకున్నా. పోట్లదుర్తిలో వున్న ఎకరా భూమిని సైతం అమ్మేశా. చివరకు నా భార్య అమ్మగారు నా కూతురి పేరిట బ్యాంకులో వేసిన రూ.12 వేలను కూడా మట్కాకు ధార పోశా. ఇలాంటి పరిస్థితుల్లో నా తల్లి అనారోగ్యానికి గురైంది. ఆమె వైద్యానికి కూడా ఖర్చుచేయలేని స్థితికి వచ్చా. ఓసారి నా వద్ద రూ.300 వుంటే నా తల్లి సంగటి, మాంసం చేసి పెట్టాలని కోరింది. మాంసం కోసం బయటకు రాగానే ఆ దరిద్రుడు తారసపడి మాటలు చెప్పి మట్కా ఆడేందుకు తాడిపత్రికి తీసుకెళ్లాడు. వున్న డబ్బు పోయింది. ఇంటికి వచ్చే సరికి నా తల్లి శవమై కనిపించింది. తల్లికి సంగటి కూడా తినిపించలేని దౌర్భాగ్యుడిగా మిగిలా. ఇంతటి దుర్మార్గపు ఆట మట్కా అంటూ ఎర్రగుంట్లకు చెందిన వేణుగోపాల్ కంటతడి పెట్టాడు. దీంతో సమావేశ మందిరంలో ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. కలెక్టర్, ఎస్పీలు సైతం మౌనంగా వేణుగోపాల్ వంక చూశారు. ఎవరు కూడా మట్కా జోలికి పోవద్దంటూ ఎర్రగుంట్లలో ఎస్ఐగా వచ్చిన శ్రీనివాసరెడ్డి తనలో మార్పు తెచ్చారని, ఓ వ్యక్తి వద్ద గుమాస్తాగా చేర్పించడంతో రూ.4 వేలతో ప్రారంభమైన నా జీతం ప్రస్తుతం రూ.7 వేలకు చేరుకొని కుటుంబ సభ్యులను పోషించుకుంటున్నానని చెప్పాడు. దీంతో సమావేశ మందిరం హర్షధ్వానాలతో మారుమోగింది. - వేణుగోపాల్, ఎర్రగుంట్ల

- ఏ జబ్బుకైనా మందు ఉంటుంది. మందులేని జబ్బు మట్కానే. ఇప్పటికైనా మట్కా బాధితులలో మార్పు రావాలి. - కలెక్టర్ బాబూరావునాయుడు

- ఏ మాత్రం గెలిచే అవకాశం లేని ఆట మట్కా. మట్కా జూదంతో ఎప్పుడూ ఎక్కడా ఉన్నతస్థితికి చేరుకున్న వారు లేరు. - జిల్లా జడ్జి శ్రీనివాసులు

- కష్టపడి పైకి వచ్చేవారే చిరస్థాయిగా నిలుస్తారు. అదృష్టంతో పైకి రావాలని కోరుకునే వారు ఏనాడు ఉన్నతస్థాయికి చేరుకోలేరు. - ఎస్పీ అట్టాడ బాబూజీ

మట్కాను నిర్మూలిద్దాం



పరివర్తన సమావేశంలో పాల్గొన్న జిల్లా జడ్జి శ్రీనివాస్, కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ అట్టాడ బాబూజీ , లోకాయుక్త జడ్జి ప్రసాద్, పులివెందుల ఏఎస్పీ కృష్ణారావు

కష్టపడే మనస్తత్వం వున్న జిల్లావాసులు మట్కాను వీడితే అన్ని విధాలా అభివృద్ధి చెందవచ్చని కలెక్టర్ టి.బాబూరావునాయుడు అన్నారు. ఎస్పీ బాబూజీ అట్టాడ నేతృత్వంలో మట్కా మహమ్మారితో అన్ని విధాలా నష్టపోయిన బాధితులు, బీటర్లలో మార్పు రావాలన్న ఉద్దేశ్యంతో పోలీస్ విభాగం 'పరివర్తన' కార్యక్రమాన్ని శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించింది. ఈ సమావేశానికి పెద్దఎత్తున మట్కా జూదం బాధితులు, మట్కా నిర్వాహకులు హాజరయ్యారు.

- వివరాలు మధ్యపేజీలలో



16 లో

గండి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

శ్రావణమాసం చివరి శనివారంతో గండి వీరాంజనేయస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయ పాలకవర్గం భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించింది.

ప్రొద్దుటూరు గీతాశ్రమం ప్రభుత్వ పరం

దేవాదాయశాఖ సహాయ కమిషనర్


దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కృష్ణ గీతాశ్రమాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ ప్రకటించారు. 3 లో

6 లో

అడ్డదారుల్లో పదోన్నతులు

కీలక నేత ప్రమేయంతోనే వ్యవహారం?

- వారికి.. అండగా పాలకపక్షం
- అవినీతి అక్రమాలకు పాల్పడినా.. ఆమోదమే..?
- ఇలాంటి వారిలో మరికొందరు
- అన్ని విభాగాల్లోనూ కొనసాగుతున్న వైనం
- జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదులు
- ఇదీ కడప నగర పాలక సంస్థలో తీరు



కడప నగరపాలక సంస్థ పరిపాలనా విభాగంలో ఒక ఎన్ఎంఆర్‌గా నియామకమైన ఉద్యోగి అడ్డదారుల్లో జూనియర్ అసిస్టెంట్‌గాను, ఆపై సీనియర్ అసిస్టెంట్‌గాను పదోన్నతి పొందారు. ప్రభుత్వ రోస్టర్ విధానానికి విరుద్ధంగా ఇప్పుడు మేనేజర్‌గా పదోన్నతికి ఎలా ఎంపిక అయ్యారనేది సందేహాలకు తావిస్తోంది. ఈ ఉద్యోగి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని విచారణ దశలో ఉండగానే మళ్లీ మేనేజర్‌గా పదోన్నతి పొందడం వెనుక పైస్థాయిలో పైరవీలకు పాల్పడ్డారనే విషయం బాహాటంగా వినిపిస్తోంది.

వడ్డించే వారు మన వారైతే పంక్తి చివర్లో కూర్చున్నా కడుపు నిండా భోజనం చేయవచ్చనే సామెత కరెక్టుగా కడప నగర పాలక సంస్థలో పనిచేస్తున్న అధికార సిబ్బందికి వర్తిస్తుంది. నియామకాలు మొదలు పదోన్నతుల వరకు ఇలా ఏ విభాగాల్లో ఉన్నా సరే.. వారికి అడ్డదారుల్లో పదోన్నతులు లభిస్తున్నాయనే విషయం బాహాటంగా వినిపిస్తోంది. వీరికి పాలకపక్షం కీలక నేత పూర్తిస్థాయి అండదండలు పుష్కలంగా అందిస్తుండటంతో వారు తమనెవరూ ఏమీ చేయలేరనే ధీమాను ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది

ఉన్మాది డాక్టర్ మాకొద్దు

ఏపీవీవీపీ ఉన్నతాధికారులకు జిల్లా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది విన్నపం

ప్రొద్దుటూరు క్రైం : ఆర్థో వైద్యుడు డేవిడ్‌రాజ్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై ఎయిడ్స్ రక్తం నింపిన సిరంజీతో దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనలో జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు, నర్సులు, ఇతరత్రా సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. ఎప్పుడు ఏ విధంగా ఉపద్రవం ముంచుకొస్తుందోనని బెంబేలెత్తిపోయారు. ఈ క్రమంలోనే శనివారం జిల్లా ఆస్పత్రి సభాభవనంలో వైద్యులు, నర్సులు, సిబ్బంది సమావేశం అయ్యారు.

డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన ఆర్థోవైద్యుడు డేవిడ్‌రాజ్ తీరును ఎండగట్టారు. అనుమతి లేకుండా ఓ ఎయిడ్స్ రోగి నుంచి సిరంజీతో రక్తం తీసుకోవడమే కాకుండా ఆ సిరంజీతో ఆస్పత్రి సూపరింటెండెంట్‌పై దాడి చేయడాన్ని ఉన్మాద చర్యగా పేర్కొంటూ, ఈ ఉన్మాది డాక్టర్ మాకొద్దు అంటూ ఏకాభిప్రాయానికి వచ్చారు. ప్రభుత్వం సరెండర్ చేసుకుని వెనక్కి పిలుచుకోవాలని తీర్మానం చేసుకున్నారు. ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు ఉన్నతాధికారులకు



డాక్టర్ డేవిడ్‌రాజ్

విన్నవిస్తూ లేఖ పంపినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, సిరంజీ దాడి ఘటన వెనుక సదరు వైద్యుడి మానసిక పరిస్థితి సరిగా లేదని, అ క్రమంలోనే ఆస్పత్రి సూపరింటెండెంట్‌పై ఎయిడ్స్ రక్తం సిరంజీతో దాడి చేశాడని వైద్యఆరోగ్యశాఖ జిల్లా అధికారులు నిర్ధారణకు వచ్చి, ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వని విషయం తెలిసిందే. తమ పై అధికారులకు మాత్రం జరిగిన ఘటన గురించి నివేదికను పంపుతూ, ఆ డాక్టర్‌ను సరెండర్ చేసుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు ఏపీవీవీపీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని వారు పేర్కొన్న విషయం విదితమే.

డాక్టర్ డేవిడ్‌రాజ్‌పై హత్యాయత్నం కేసు నమోదు

ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఆర్థో వైద్యుడిగా పని చేస్తున్న డాక్టర్ డేవిడ్‌రాజ్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ సదాశివయ్య తెలిపారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్‌పై ఆ వైద్యుడు శుక్రవారం ఎయిడ్స్ రక్తం సిరంజీతో దాడికి పాల్పడిన ఘటనను సుమోటోగా పోలీసులు స్వీకరించారు. జిల్లా ఆస్పత్రి అవుట్‌పోస్టు విభాగం ఇన్‌చార్జ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డాడికి పాల్పడిన డేవిడ్‌రాజ్‌పై ఐపీసీ 307 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సదాశివయ్య తెలిపారు.

డీడీల మాయంలో ఇద్దరి సస్పెన్షన్

ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో 22 మసీదులకు మరమ్మతుల కోసం జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన రూ.1.76 లక్షల నిధుల డీడీలు మాయంపై ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులపై వేటు పడింది. శుక్రవారం 'మసీదుల మరమ్మతు నిధుల డీడీలుమాయం' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో వార్త ప్రచురితమైంది. వార్తకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి డీడీల మాయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోమని కమిషనర్ శేషన్నను ఆదేశించారు. ఆ మేరకు కమిషనర్ శేషన్న మసీదుల మరమ్మతు నిధుల డీడీలు ఎప్పుడు వచ్చాయి, మున్సిపల్ సిబ్బంది ఎవరెవరు ఇందులో నిర్లక్ష్యం వహించారని విచారించారు. నెల కిందటే డీడీలు మున్సిపల్ కార్యాలయానికి చేరినా ఆ విషయాన్ని కమిషనర్‌కు గానీ, చైర్మన్‌కు గానీ తెలియపరచకుండా సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. అంతే కాక డీడీలు కమిషనర్, చైర్మన్ అనుమతి లేకుండా అనధికారికంగా బయటకు వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయాన్ని టీడీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరీద్, చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చైర్మన్ రఘు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఇష్టారాజ్యంపై కమిషనర్‌పై మండిపడ్డట్టు తెలిసింది. పరిపాలన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఉద్యోగుల సస్పెన్షన్ ఉత్తర్వులు

గాడి తప్పుతున్నా ఉద్యోగుల నిర్లక్ష్యంపై ఉదాసీనంగా ఉంటే మున్సిపాలిటీని ఆర్థికంగా దివాలా తీయిస్తారని హెచ్చరించినట్లు తెలిసింది. దీంతో కమిషనర్ శేషన్న డీడీలు వచ్చినా కమిషనర్, చైర్మన్ల దృష్టికి తీసుకురాకుండా నిర్లక్ష్యం వహించిన సీనియర్ అసిస్టెంట్ నందం భాస్కర్ , జూనియర్ అసిస్టెంట్ షఫివుల్లాలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మాయమైన డీడీలు మున్సిపల్ అధికారులకు స్వాధీనం చేసేవరకు వారు ఎటువంటి పరిస్థితుల్లో పట్టణం వదిలి వెళ్లరాదని షరతులు విధించారు.

సెన్సార్‌బోర్డు మెంబర్‌గా మధుసూదనబాబు



మధుసూదనబాబును అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్ అడ్వైజరీ కౌన్సిల్ ప్యానల్ మెంబర్‌గా ప్రొద్దుటూరుకు చెందిన డాక్టర్ పంజగల మధుసూదనబాబు ఎన్నికయ్యారు. ఈ మేరకు సీబీఎఫ్‌సీ నుంచి ఆయనకు నియామక ఉత్తర్వులు అందాయి. మధుసూదనబాబు రాయలసీమ వ్యాయామ విద్య కళాశాలలో సీనియర్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ ఎమ్మెల్యే, కళాశాల చైర్మన్ డాక్టర్ ఎంవీ రమణారెడ్డి, కార్యదర్శి రామసుధాకర్‌రెడ్డి, ప్రధానాచార్యులు డాక్టర్ గోపాల్‌రెడ్డిలు అభినందించి.. మాట్లాడుతూ సినిమాల్లో అశ్లీలత లేకుండా, యువత కర్తవ్యబోధ, దేశభక్తిని పెంచే చిత్రాలు తీసుకువచ్చి సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఆయన ఓఎస్‌డీ సత్యకుమార్, సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డిలకు మధుసూదనబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వచ్ఛతలో కడప నెంబర్‌వన్‌

- గుంతకల్ డివిజన్‌ లో కడప రైల్వేస్టేషన్‌ కు ప్రథమస్థానం
- అఖిలభారత స్థాయిలో 162వ ర్యాంకు
- దక్షిణ మధ్య రైల్వేలో 7వ ర్యాంకు

కడప, ఎర్రముక్కపల్లె : రైల్వేస్టేషన్ల స్వచ్ఛతలో కడప రైల్వేస్టేషన్‌ గుంతకల్లు డివిజన్ పరిధిలో ప్రథమస్థానంలో నిలిచింది. అఖిల భారత పరిధిలో 162వ ర్యాంకు, దక్షిణ మధ్య పరిధిలో 7వ స్థానం సాధించింది. ఇటీవల రైల్వేస్టేషన్‌్ల స్వచ్ఛతపై భారతీయ రైల్వేస్ ఉన్నతాధికారులు థర్డ్ పార్టీ ఆధ్వర్యంలో పరిస్థితి పరిశీలించి నివేదికలు అందించారు. దీంతో ఏ-గ్రేడ్ రైల్వే స్టేషన్‌్ల స్థానాల్లో కడపకు అఖిలభారత పరిధిలో 162వ స్థానం లభించింది. దక్షిణ మధ్య రైల్వే జోన్‌ పరిధిలో 6 డివిజన్లు ఉన్నాయి. అందులో గుంతకల్లు డివిజన్‌ ఒకటి. ఈ జోన్‌ లో కడప రైల్వేస్టేషన్‌ కు 7వ స్థానం లభించింది. డివిజన్‌ స్థాయిలో పరిశీలిస్తే ప్రథమస్థానంలో నిలిచింది.

స్టేషన్‌ మేనేజర్ కృషి అభినందనీయం : కడప రైల్వేస్టేషన్‌ ను స్వచ్ఛతలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కడప రైల్వేస్టేషన్‌ మేనేజర్ నాసీరుద్దీన్‌ సేవలు అభినందనీయం. ప్రతిరోజూ రైల్వేస్టేషన్‌ కు వచ్చే ప్రయాణికులు ఇబ్బంది పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిని సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తుంటారు. అందరి సమిష్టి కృషితో ఈ స్థానం లభించిందని స్టేషన్‌ మేనేజర్ నాసిరుద్దీన్‌ తెలిపారు.

కార్మికులకు సంక్షేమ ఫలాలు

అందించేందుకు కృషి

సుబ్బారావు, డీసీఎల్



Interview ఇంటర్వ్యూ

కడప, అర్బన్

జిల్లాలోని కార్మికులను చైతన్యపర్చి వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సుబ్బారావు అన్నారు. ఆంధ్రజ్యోతి నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు తెలిపారు.

ప్రశ్న: మీ పరిధిలోకి ఏమేమి వస్తాయి ?

జవాబు : నా పరిధిలోకి జిల్లాలోని కర్మాగారాలు, మోటార్ రవాణా సంస్థలు, ట్రస్టులు, దుకాణాలు వస్తాయి.

ప్రశ్న: మీ విధులు ?

జవాబు : కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాలకు వెళ్ళి వారికి సంక్షేమ పథకాల గురించి తెలియజేయడంతో పాటు బాగోగులు చూడటం చేస్తుంటాయి.

ప్రశ్న: మీరు కార్మికులను ఏ విధంగా చైతన్య పరుస్తారు ?

జవాబు : కార్మికులు పనిచేసే ఆయా సంస్థల్లో సదస్సులు నిర్వహిస్తాం. కరపత్రాల ద్వారా చైతన్య పరుస్తాం.

ప్రశ్న: కార్మికుల సంక్షేమ పథకాలు తెలుపుతారా ?

జవాబు : కార్మికులకు అనేక సంక్షేమ పథకాలున్నాయి. ప్రమాద మరణాలు, సహజ మరణాలు, ఆర్థికసాయం, వివాహ కానుక, ఇద్దరు పిల్లల వరకు ప్రసూతి ఆర్థిక సాయం, అంత్యక్రియలకు, ప్రమాదంలో అంగవైకల్యం, పాక్షిక అంగవైకల్యానికి ఆర్థిక సహాయం, పిల్లలకు స్కాలర్‌షిప్పులు.

ప్రశ్న: జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు ఎంతమంది నమోదు చేస్తున్నామన్నారు ?

జవాబు : దాదాపు 70 వేలకు పైగా నమోదు చేసుకుని గుర్తింపు కార్డులు పొందారు. ఇంకా కొందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఇంకా నమోదు చేసుకోని వారు వెంటనే నమోదు చేసుకుంటే మంచిది.

డెంగ్యూ లక్షణాలతో

ఇంటర్ విద్యార్థిని మృతి



మృతి చెందిన మాధవీలత

పెద్దముడియం: డెంగ్యూ లక్షణాలతో పెద్దముడియం మండలం పెద్దపసుపుల గ్రామానికి చెందిన మాధవీలత (16) అనే ఇంటర్ చదువుతున్న విద్యార్థిని కర్నూలు జిల్లా ప్రైవేటు ఆస్పత్రిలో శుక్రవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి వివరాల మేరకు... జమ్మలమడుగు నారాయణ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మాధవీలత మంగళవారం జ్వరంతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు గ్రామంలోని ఆర్‌ఎంపీ వైద్యుడి వద్ద చికిత్స చేయించారు. అయినా ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో జమ్మలమడుగులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు అమ్మాయికి డెంగ్యూ లక్షణాలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, ప్లేట్‌లేట్ కౌంట్ తగ్గుతున్నందున ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లాలని సూచించడంతో గురువారం సాయంత్రం మాధవీలతను కర్నూలుకు తరలించారు. గురువారం అర్ధరాత్రి నుంచి అక్కడి ఐసీయూలో చికిత్స పొందుతున్న మాధవీలత పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. మృతదేహాన్ని మేడిదిన్నె ఆరోగ్య సిబ్బంది, ఇతర వైద్య అధికారులు శనివారం పరిశీలించారు.

ప్రయోగాత్మక విద్యతో వైద్యంలో పురోగతి




కేస్‌స్టడీని పేపర్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తున్న విద్యార్థులు, పాల్గొన్న న్యాయనిర్ణేతలు

కడప, రిమ్స్ : ప్రయోగాత్మక విద్యాభ్యాసంతో వైద్యవిధానాల్లో పురోగతి లభిస్తుందని పలువురు వైద్యనిపుణులు తెలిపారు. శనివారం స్థానిక రిమ్స్‌లో అమర రిమ్స్‌కాX పేరుతో చేపట్టిన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు వైద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన వైద్యసేవలను తెలుసుకునే అవకాశం ఉందన్నారు. రిమ్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమన్నారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ శశిధర్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ గిరిధర్, ఆర్ఎంవో వెంకటశివ, నిమ్‌హ్యాన్స్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్, ఐఎంఏ సెక్రటరీ నాగార్జున యాదవ్, ఐఎంఏ సభ్యులు సాయిప్రసాద్, హెచ్X డీఎఫ్ చైర్మX మురళీధర్‌రెడ్డి, డాక్టర్ చంద్రబాబు, విజయచంద్రారెడ్డిలు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



పాల్గొన్న వైద్య విద్యార్థులు

కాగా రిమ్స్‌కాX కార్యక్రమంలో భాగంగా ఉదయం లెక్చర్ గ్యాలరీలో పేపర్ ప్రజెం టేషX కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందు లో సుమారు వందకు పైగా వైద్య విద్యార్థులు తమ కేస్‌స్టడీని సమర్పించారు. ఈ కార్య క్రమానికి న్యాయ నిర్ణేతలుగా మెడిసిX అసోసియేట్ ప్రొఫెసర్లు సురేశ్వర్‌రెడ్డి, చంద్రబాబు వ్యవహరించారు.

70 మద్యం బాటిళ్లు స్వాధీనం - ఒకరి అరెస్టు

ప్రొద్దుటూరు క్రైం: తొండలదిన్నె మార్గంలో శనివారం అక్రమంగా మద్యం బాటిళ్లను తరలిస్తూ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు అధికారులకు పట్టుబడ్డాడు. అతని నుంచి 70 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే... ప్రొ ద్దుటూరు టాస్క్‌ఫోర్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ నేతృత్వంలో ఎస్‌ఐ మహేంద్ర, సిబ్బందితో కలిసి రాజుపాలెం తొండలదిన్నె మార్గంలో వాహనాల తనిఖీ చేపడుతుండగా ఆటో రాగా తనిఖీలో మద్యం బాటిళ్లు బయటపడ్డాయి. ఈ మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్న వెలవలి వాసి బికారీసాబ్ గారి గౌస్‌పీర్‌ను అరెస్టు చేసి, అక్రమంగా తరలిస్తున్న 70 మద్యం బాటిళను, ఆటోను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ మహేంద్ర తెలిపారు. కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండుకు అదేశించినట్లు ఆయన తెలిపారు.



నిందితుడు, స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు, ఆటోతో ఎస్‌ఐ మహేంద్ర, సిబ్బంది

స్వచ్ఛతలో కడప బెస్ట్

డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ అధికారి కరంతుల్లాఖాన్




స్టేషన్‌ను పరిశీలిస్తున్న కరంతుల్లాఖాన్, తాగునీటిని పరిశీలన చేస్తున్న అధికారి

కడప, ఎర్రముక్కపల్లె: స్వచ్ఛతలో కడప రైల్వేస్టేషX భేష్ అని దక్షిణ మధ్య రైల్వేడిప్యూటీ చీఫ్ విజిలెXస అధికారి కరంతుల్లాఖాX పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు స్వచ్ఛ రైల్వే నిలయ్‌లో భాగంగా శనివారం కడప రైల్వేస్టేషX లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతపై ప్రయాణికులతో చర్చించారు. రైల్వేస్టేషX లో పలు కార్యాలయాలు, ప్రయాణికుల విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు, రైల్వేట్రాక్ పరిశీలించారు. అవసరమైన చోట అధికారులకు సూచనలు చేశారు. అనంతరం స్టేషX మేనేజర్ లాంజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషX మేనేజర్ నసీరుద్దీX పర్యవేక్షణలో కడప రైల్వేస్టేషX స్వచ్ఛతలో బాగుందన్నారు. భారతీయ రైల్వేను ప్రయాణికులు సొంత ఆస్తిగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. గుంతకల్ డివిజX ఏపీఓ (ఈ) తటయ్య, కడప ఏడీఈఎX స్ట్రాన్లీ, ఏడీఎస్‌టీఈ విజయ్, ఏడీఎంఓ శ్రీనివాస్, ఆర్‌పీఎఫ్ ఎస్‌ఐ నార్నారాం, చీఫ్ ట్రావెలింగ్ టిక్కెట్ ఇX స్పెక్టర్ ఆనంద్, కమర్షియల్ మేనేజర్ మోహX దాస్, స్టేషX మేనేజ ర్ నాసరుద్దీX, చీఫ్ హెల్త్ అధికారి ఎం.నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మృత్యుఒడికి తీసుకెళ్లిన మనవడు

● చేరదీసిన తాతపై దాడి ● కేసునమోదు



మనవడి దాడితో మృతిచెందిన పెద్దగంగన్న

వేంపల్లె: కన్నతల్లి లేకుంటే చేరదీసి పెంచి పెద్దచేసిన తాతపై మనువడు దాడిచేశాడు. గాయపడిన వృద్ధున్ని ఆస్పత్రికి తీసుకెళుతుండగా మృతిచెందిన సంఘటనపై పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.

వేంపల్లె మండలం తాళ్లపల్లె వాసి బి పెద్ద గంగన్నకు ముగ్గురు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె భర్త చనిపోగా ఆమెను వారి పిల్లల బాగోగులను తాత చూసుకుంటూ మనవళ్లను పెంచి పెద్దచేశాడు. ఈ క్రమంలో అబ్బ ఆస్తి కుమార్తెకు, వారి పిల్లలకే ఖర్చుచేస్తున్నాడని మనువడు మైకేల్ తరచూ గొడవపడేవాడు. ఆస్తి విషయంపై వారి మధ్య వివాదం జరిగేది. ఈ నేపథ్యంలో రాత్రి ఇంట్లో పడుకుని ఉన్న పెద్దగంగన్నపై మైకేల్ కర్రతో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం హుటాహుటిన తిరుపతికి తీసుకెళ్తుండగా మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుమార్తె వెంకటసుధావతి ఫిర్యాదు మేరకు మైకేల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



మార్చురీలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

రాజంపేట టౌన్: రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ గదిలో గుర్తు తెలియని మృతదేహం ఉందని రాజంపేట పట్టణ పోలీసులు ప్రకటించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజంపేట పాతబస్టాండులో 13వ తేదీన సుమారు 50 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి జ్వరంతో పడిఉన్నాడు. స్థానికుల సమాచారంపై 108 ద్వారా రాజంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తుండగా 15వ తేదీ మరణించాడు. దీనిపై ఆస్పత్రి వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని మృతదేహాన్ని మార్చురీలో ఉంచామన్నారు. ఇతను చనిపోయి నాలుగు రోజులంధైని, అప్పటి నుంచి మార్చురీలో ఉందని, మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి కోసం ఎవరూ రాలేదని పోలీసులు తెలిపారు. అయితే ప్రస్తుతానికి మార్చురీలోనే ఉంచామని, ఎవరికైనా ఇతను తెలిసి ఉంటే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

దేవాదాయ శాఖ పరం గీతాశ్రమం



విలేకరులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ శంకర్‌బాలాజీ

ప్రొద్దుటూరు టౌన్: దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కృష్ణ గీతాశ్రమాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని శనివారం నుంచి ఆశ్రమానికి తాను ఈఓగా వ్యవహరించనున్నట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్‌బాలాజీ ప్రకటించారు. ఆశ్రమంలో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు తక్కువవ ఖర్చుతో విద్య అందించేందుకు మలయాల స్వామి ఆశయాలను దేశవ్యాప్తం చేసేందుకు చిత్తూరుజిల్లా ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి మలయాలస్వామి శిష్యుడు నామా ఎరుకలయ్య 1946లో శ్రీకృష్ణాగీతాశ్రమం స్థాపించారన్నారు. ఆశ్రమం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం, అత్తిరాల శివాలయానికి ఏడాదికి ఒకసారి నూనె ఖర్చులు భరించడం, చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలకు సహాయం చేయడం, రామేశ్వరం ఆలయంలో సంక్రాంతి పండుగ పార్వేట పూజల ఖర్చు భరించాలని తీర్మానం చేసి గీతాశ్రమం ఏర్పాటు చేశారన్నారు. 1982లో దేవాదాయ శాఖలో గీతాశ్రమం విలీనం చేసి ఫౌండర్ ట్రస్టుగా నామాల ఎరుకలయ్యను నియమించారన్నారు. ఆయన కోరిక మేరకు 1995లో వ్యాసాశ్రమానికి అనుబంధంగా మార్చారన్నారు. అప్పటి నుంచి 2002 వరకు జమాఖర్చులను సక్రమంగా సమర్పించారన్నారు. ఆ తర్వాత పదేళ్లగా ఆదాయ వ్యయాలను ప్రభుత్వానికి చూపలేదన్నారు. గంగాధరానందగిరిస్వామికి ఏర్పేడు ఆశ్రమం పవర్ ఆఫ్ పట్టా ఇవ్వడంతో ఆయన ఆశ్రమం అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఇటీవల ఆస్తుల అన్యాక్రాంతంపై ఫిర్యాదులు వచ్చాయని, దీనిపై ఉన్నతాధికారుల ఆదేశం మేరకు 2015లో దేవాదాయ శాఖ కమిషనర్‌కు నివేదిక పంపామన్నారు. దీంతో ఏర్పేడు ఆశ్రమానికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదని, ఎరుకలయ్య ఆశయాలను నెరవేర్చేందుకు కమిషనర్ ఈనెల 2న ఆశ్రమం స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారన్నారు. ఆశ్రమం ఆధ్వర్యంలో 80 ఇళ్లు, దుకాణాలు, అయిదు విద్యాసంస్థలు ఉన్నాయన్నారు. 44.55 ఎకరాల భూమి ఉండగా 19 ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని, 24 ఎకరాలు లీజుకు ఇచ్చారన్నారు. 382 సర్వేలో 4.62 సెంట్ల స్థలంలో గీతాశ్రమం విస్తరించి ఉందన్నారు. ఆశ్రమం ఆస్తులు విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందన్నారు. ఆస్తులు ఉన్నా, ఆర్థిక అవకతవకలు జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వివిధ ఆలయాల ఈఓలు రమణారెడ్డి, వి.చంద్రశేఖర్‌రెడ్డి, వి.బాబు, రామచంద్రాచార్యులు, జగన్‌మోహన్‌రెడ్డి, ఎ.సి. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

రాజంపేట టౌన్ : పట్టణంలోని సరస్వతి విద్యామందిరం విద్యార్థులకు హెచ్X ఎం ఆధ్వర్యంలో శనివారం దాత డి.మనోజ్‌కుమార్ విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కావాల్సిన పలకలు, పెన్నులు, పుస్తకాలు, ప్యాడ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో శరత్X బాబు, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆకతాయిలకు అడ్డాగా.. ఇండోర్ స్టేడియం

● సీఎం చేత ప్రారంభించిన వైనం ● రూ.2.10కోట్ల నిధులు నిరుపయోగం ● ధ్వంసమైన కిటికీలు, అద్దాలు, ఇండోర్ మైదానం

రాజంపేట రూరల్

క్రీడల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి నిర్మించిన ఇండోర్ స్టేడియం ఆకతాయిలకు అడ్డాగా మారింది. క్రీడల కోసం ఏర్పాటైన ఈ స్టేడియాన్ని సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో నిరుపయోగంగా తయారై కిటికీలు, అద్దాలు ధ్వంసమై ప్రభుత్వ ఆస్తులకు రక్షణలేకుండా పోతోంది. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలోనే కోట్లు వెచ్చించి నిర్మించిన క్రీడామైదానం పరులపాలవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణవిషయం. వివరాల్లోకి వెళితే.. పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి లోరాజంపేట, రైల్వేకోడూరులో ఏర్పాటు చేయడానికి అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రూ.210 కోట్లు నిధులు మంజూరు చేశారు. రాజంపేట పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 2.10కోట్ల రూపాయలతో ఇండోర్‌స్టేడియాన్ని ఏర్పాటు చేశారు. ఈ భవనం నత్తనడకన సాగుతూ అధికారులకు తలనొప్పిగా మారడంతో 2014లో ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత శాప్‌గ్రీX ఫీల్డ్ స్టేడియం పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించడంతో ఎట్టకేలకు పూర్తి చేయడం గతేడాది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. అయితే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేసిన కాంట్రాక్టర్‌లు ఆ స్థాయిలో క్రీడాసామాగ్రిని పూర్తి చేయలేదు. రావాల్సిన నిధులు చేతికందాయి... మాకు ఈ స్టేడియంతో ఇంకేం పనుంది... అని కాంట్రాక్టర్ చేతులు దులుపుకొని వెళ్ళారు. అక్కడి నుంచి శాప్‌గ్రీX ఫీల్డ్ స్టేడియం కష్టాలు ఎదుర్కోవడం మొదలైంది. క్రీడామైదానంలో ఏర్పాటు చేయాల్సిన క్రీడాసామాగ్రి నిర్మించకపోవడంతో ఆకతాయిలకు అడ్డాగా మారింది. వేల ఖర్చులు వెచ్చించి నిర్మించిన భవనాన్ని సర్వనాశనం చేశారు. బాత్రూంల పైపులైన్లను పగులగొట్టి ఇష్టమొచ్చినట్లు పారేశారు. క్రీడామైదాన స్థలాన్ని మలమూత్రవిసర్జన స్థలంగా మార్చేశారు. సాయంత్రం అయితే ఆ ప్రాంతానికి చేరుకొని మందుబాబులకు రెస్టారెంట్‌గా మారింది. స్టేడియంలో ఫ్యాX లు, ట్యూబ్‌లైట్లు, కిటికీలను ధ్వంసం చేసి తీసుకెళ్ళారు. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ప్రధాన వాకిలిని ధ్వంసం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి క్రీడలను నేర్పించాల్సిన భవనాలు కాస్త ఆకతాయిలకు అడ్డాగా మారాయి. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులంతా క్రీడల పట్ల ఆసక్తి పెంచుతాం అంటూ ఉపన్యాసాలు దంచివెళ్ళి ఆ తర్వాత ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణం.



ధ్వంసం చేసిన ఇండోర్‌స్టేడియం కిటికీ అద్దాలు



రాజంపేటలో ఏర్పాటు చేసిన శాప్‌గ్రీన్ ఫీల్డ్ స్టేడియం

షాపింగ్ కాంప్లెక్స్‌లు అంతేనా..!

ఈ స్టేడియం నిర్మించిన సమయంలో స్టేడియంకు మెయింటినెX్స ఖర్చులకోసం కోట్ల రూపాయలు విలువ చేసే భూముల్లో 10షాపింగ్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేశారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయాన్ని వాటి మెయింటినెX్స కోసం వెచ్చించాలన్న ఉద్దేశంతో వాటిని నిర్మించారు. అయితే వాటిని నిర్మించి సంవత్సరం గడుస్తున్నా ఇంత వరకు ఎవ్వరికీ బాడుగులకు ఇవ్వకపోవడం, వాటిమీద కమిటీ వేయకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ఇష్టమొచ్చిన వారికి కమిటీలో స్థానమా..?

ఎంతో క్రీడల పట్ల నైపుణ్యం ఉన్న సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లను, సీనియర్ అధ్యాపకులను ఆర్డీవో, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉన్నటువంటి ముఖ్యమైన వ్యక్తులను ఒక కమిటీగా ఏర్పాటు చేసి వారి నిర్వహణ చేయాల్సి ఉంటుంది. అలా కాకుండా రాజకీయ నాయకుల ఒత్తిళ్ళు, రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు ఇందులో సభ్యులుగా చేరడంతో క్రీడామైదానం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ విషయమే తెలియదు..

క్రీడామైదానానికి సంబంధించిన వ్యవహారంపై రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ రాజును వివరణ కోరగా దానికి సంబందించిన సమాచారం తనకేమీ తెలియదని సమాధానమిచ్చారు. ఇది ప్రారంభించినప్పుడు కానీ, ఏర్పాటు చేసినప్పుడు కానీ నాకు ఎవరూ తెలుపలేదని స్థలం మాత్రం మా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందినదేనని చెప్పారు.

పూర్తిస్థాయిలో పరిశీలిస్తాం..

క్రీడామైదానంలో చోటు చేసుకున్న పరిస్థితులపై కడప డీఎస్‌పీవో ఉమాశంకర్‌ను వివరణ కోరగా ఇందుకు సంబందించిన సమస్యలు తన దృష్టికి రాలేదని మీరు చెప్పే వరకు ఆ సమస్యలే. తెలీదని బుధవారం శాప్‌గ్రీX ఫీల్డ్ స్టేడియంను పరిశీలిస్తానని సమాధానమిచ్చారు. ఇందుకు సంబందించిన నివేదికలను జిల్లా స్థాయి అధికారులకు సమర్పిస్తానన్నారు. ఈ విషయమై రాజంపేట ఆర్డీవోను వివరణ కోరడానికి ఆంధ్రజ్యోతి ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులో లేరు.



తలుపులు ధ్వంసం చేసిన దృశ్యం



దుస్థితిలో సీఎం ప్రారంభించిన శిలాఫలకం



నిరుపయోగంగా షాపింగ్ కాంప్లెక్స్

పేదలకు ఇళ్ళస్థలాలు, పక్కా గృహాలు కేటాయించాలి

ఒంటిమిట్ట : మండలంలోని పేద ప్రజలకు తక్షణమే ఇళ్ళస్థలాలు, పక్కా గృహాలు కేటాయించాలని మండల సీపీఎం కార్యదర్శి నరసయ్య, కేవీపీఎస్ నాయకుడు చిన్న య్యలు డిమాండ్ చేశారు. వారు ఒంటి మిట్టలో శనివారం విలేకరులతో మాట్లాడు తూ మండలంలో 2వేల మంది వరకు పేదలు ఇళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. వారికి ఇళ్ళస్థలాలు కేటాయిం చాలని అనేక సార్లు ధర్నాలు, ఆందోళనలు చేపట్టినా అధికారులు పట్టించుకోలేదన్నారు. రెవెన్యూయంత్రాంగం 230మందికి ఇళ్ళస్థలా లు లేని పేదలను గుర్తించామని చెబుతు న్నా వాటితో పాటు మిగతాపేదలందరికీ ఇళ్ళస్థలాలు, పక్కా గృహాలు కేటాయించాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారు చెప్పారు. ఈకార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఎర్రబల్లి డ్రైనేజీ వద్ద కూలిన కవర్‌స్లాబ్

రాజంపేట టౌన్ : రాజంపేట పట్టణంలోని ఎర్రబల్లి రేషX షాపు ముందుబాగాన డ్రైనేజీపై ఉన్న కవర్‌స్లాబ్ కూలింది. గతంలో కురిసిన వానకు అటుగా వచ్చిన వాహనాలు దానిపై నుంచి వెళ్ళడంతో కవర్‌స్లాబ్ పై వేసిన సిమెంటు బండలు విరిగిపోయాయి. అయితే అక్కడున్న వీధిలోకి వాహనాలు వెళ్ళాలంటే ఆ డ్రైనేజీ గుండానే వెళ్ళాలి. ఈ బండ పగిలిపోవడంతో అటుగా వెళ్ళే చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు ఎక్కడ డ్రైనేజీలో పడిపోతామోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా స్థానికులు కనీసం వాటిపై తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



వృద్ధమహిళలకు ఆర్థిక సాయం

నందలూరు: మండలంలోని నల్లతిమ్మయ్యగారిపల్లె గ్రామానికి చెందిన వృద్ధమహిళ కత్తిపోలేరమ్మకు కుటుంబ అవసరాల నిమిత్తం కువైట్ శ్రీకృష్ణయాదవ్ సేవా సమితి వారు శనివారం 10వేల రూపాయలు వితరణగావించారు. ఈ శ్రీకృష్ణయాదవ్ సేవా సమితి సభ్యులు గంటా వెంకటకృష్ణ మాట్లాడుతూ తమ సేవా సమితి వ్యవస్థాపకుడు నల్ల కంచు రామకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో సాయమందించామన్నారు. కార్యక్రమంలో నూతటి శివయ్య, వలసాని గుండాలయ్య, బైనబోయిన వెంకటేష్, బుజ్జి, పుల్లయ్య, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

నందలూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాల్సిన అవసరం ఉందని రైల్వే ట్రాక్షX డివిజనల్ ఇంజనీర్ శ్రీతేజ పేర్కొన్నారు. శనివారం స్థానిక రైల్వేకేంద్రంలోని రన్నింగ్‌రూమ్ వద్ద ఎస్టీ ఛాX చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయ భాస్కర్ రావు మాట్లాడుతూ నేడు వాతావరణం కాలుష్యంతోనిండి పోయి కొత్తరకాల వ్యాధులు పుట్టు కొస్తున్నాయని, కాలుష్యాన్ని అంతం చేసేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. ఎంపీడీవో మల్లీశ్వరి మాట్లాడుతూ నేడు ప్రపంచం మొత్తం మీద భూతాపం పెరిగిపోతోందని, భూతాపాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్క రూ మొక్కలు నాటి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీఎల్ఐ కిరణ్ మో హX రెడ్డి, రమేష్, రాజ్‌కుమార్, కేర్ టేకర్‌మురళీ, సంఘ్ కార్యదర్శి రవిశంకర్, కార్మిక నాయకు లు రవిప్రకాష్, న్యాయవాది షమీఉల్లాఖాX , ఐకేపీఎస్ నాయకులు పోతురాజు మస్తానయ్య, ఆదినారాయణ, అబ్బాస్, కX స్ట్రక్షX అధినేత సయ్యద్‌అమీర్, ఎస్టీ ఛాX చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కరిముల్లాఖాX , జుల్ఫీకర్, వరాలు పాల్గొన్నారు.



రైల్వేకేంద్రంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

ఘనంగా అంజన్నకు పూజలు



సుండుపల్లె: శ్రావణ చివరి శనివారం కావడంతో మండలంలోని ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా తిమ్మసముద్రం అగ్రహారం, బైరాగిగుట్ట ఆలయంలో స్వామి వారిని ప్రత్యేంగా అలంకరించి ఆకుపూజ, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు, భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

కొండెక్కిన నిత్యావసర సరుకులు





రాజంపేట టౌన్ : ఈ కాలం.. ఆ కాలం అనే తేడాలేకుండా నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలు ఏమి కొనాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. వై ఓపు కూరగాయల ధరలు వేధిస్తుండగా మరో వైపు పప్పు ధాన్యాలు తగ్గినట్లు తగ్గి మళ్లీ పైకెక్కడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారు. నిన్నా మొన్నటి వరకు కంది పప్పు కిలో రూ.60 నుంచి రూ.70 మధ్య ఉండగా రెండు రోజులుగా రూ.80 వరకు ధర పలుకుతోంది. ఇలాగా మినుములు, పెసలు తదితర పప్పు ధాన్యాలకు మరలా రెక్కలు వస్తున్నాయి. ఇక కూరగాయల ధరలు చెప్పనలవికావడంలేదు. నిన్నా మొన్నటి వరకు పచ్చిమిర్చి ధర పైపెకి ఎగసి ప్రస్తుతానికి కిందకు దిగి వస్తుండగా సామాన్యుడికి నిత్యావసరమైన ఉల్లిపాయల ధరలకు రెక్కలొస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ.30 ధర పలుకుతోంది. ఇవి ఇంకా పెరిగితే ఇక ఉల్లిపాయకు నీళ్లు వదలాల్సిందే. ఆకుకూరలు సైతం మార్కెట్లో ఎక్కువ ధరలకే లభిస్తుండడం శోచనీయం. కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచడం జరుగుతున్నదని విమర్శలున్నాయి. ప్రభుత్వం అధికారులు స్పందించి దాడులు చేస్తే అక్రమ నిల్వాలు బయటపడడంతో పాటు ధరలు కొంతలో కొంతైనా తగ్గడానికి వీలుకలుగుతుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఎస్టీతో నిత్యావసర సరుకు లు తగ్గుతాయనుకున్న ప్రజలు ఆశలు అడిఆశాలవుతున్నాయి.

పెద్దగొల్లపల్లెలో వైద్య శిబిరం



సుండుపల్లె: మండలంలోని పెద్దగొల్లపల్లెలో శనివారం సుండుపల్లె వైద్యాధికారిణి సమీర ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లెలో పర్యటించి లార్వాను పరిశీలించి బ్లీచింగ్ చల్లించారు. 30 మందికి వైద్య సేవలందించడంతో పాటు మందులు పంపిణీ చేశారు. 8 మంది రోగులకు రక్తనమూనాలను సేకరించారు. వారానికి ఒకరోజు డ్రైడే పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్ శివారెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :లై
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: నక్షత్రం
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

భక్తులతో పోటెత్తిన కోదండపాణి కోవెల



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న ఒంటిమిట్ట కోదండపాణి



స్వామివారి ఆలయంలో భక్తులు

ఒంటిమిట్ట : ఏకశిలా నగిరి ఒంటిమిట్టలోని కోదండపాణి కోవెల శనివారం భక్తులతో పోటెత్తింది. శ్రావణమాసంలో చివరి శనివారం కావడంతో సుమారు 4వేల మంది వరకు భక్తులు, యాత్రికులు తరలి రావడంతో కోవెల కిక్కిరిసిపోయింది. ముందుగా కోవెలలోని శ్రీ సీతారామలక్ష్మణ సమేత మూలవరులకు ప్రధానఅర్చకులు వీణారాఘవాచార్యులు, అర్చకులు శ్రావనX కుమార్‌ల అధ్వర్యంలో తిరుమంజన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పట్టుపీతాంబరాలు, తులసీగజ మాలలతో, ఆభరణాలతో ప్రత్యేక అలంకరణలు చేసి నైవేద్యం సమర్పించారు. విష్ణు సహస్రనామార్చనలు, ఆదిత్య హృదయం, శ్రీసూక్తం, పురుషసూక్తం, హనుమాన్X చాలీసా పారాయణంతో వేదోక్తంగా పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అంతకు ముందు ఆలయ పర్యవేక్షకుడు లక్ష్మీనాగరాజు సంప్రదాయబద్దంగా పట్టుపీతాంబరాలు, పూజాసామగ్రిని తీసుకొచ్చి స్వామి వారికి సమర్పించారు. కోవెలలో గంటల తరబడి భక్తులు సేదతీరి శిల్పసంపదను వీక్షించి ప్రత్యేక ప్రసాదాలను స్వీకరించారు.

ఉపాధి రికార్డులు సక్రమంగా నిర్వహించండి



మాట్లాడుతున్న ఏపీడీ మొగిలిచెండు సురేష్

వీరబల్లి: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతికూలీకి వంద రోజులు పని కల్పించడంతో పాటు కార్యాలయ కార్యచరణకు సంబంధించిన 7 రికార్డులను బాధ్యతగా నిర్వహించాలని అడిషినల్ పీడీ మొగిలిచెండు సురేష్ పేర్కొన్నారు. ఉపాధి హామీకి సంబంధించిన రికార్డుల పరిశీలనపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ ఏ పనులు జరుగుతున్నాయి. . కూలీలకు పని కల్పించే అంశాలతో పాటు రికార్డుల నిర్వహణపై కూలంకుషంగా చర్చించారు. అనంతరం ఎంపీడీవో జనార్ధన్‌రావు, ఏపీవో శివశంకర్‌రెడ్డి, ఉపాధి సిబ్బంది ఆయనను సన్మానించారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో ఉపాధి ద్వారా చేపడుతున్న ప్లేగ్రౌండ్‌ను పరిశీలించారు.

ప్రజలు ధైర్యంగా వచ్చి సమస్యలు చెప్పవచ్చు

మన్నూరు సీఐ మురళీనాయక్.,
సెల్ : 9440796932



ఇంటర్వ్యూ

రాజంపేట టౌన్ : ప్రజలు ధైర్యంగా వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ న్యాయం అందిస్తామని మన్నూరు సీఐ మురళీనాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

ప్రశ్న : ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా.?

జవాబు : పోలీస్ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు దొంగతనాలు, ఎర్రచందనం అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న : ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు : ఎర్రచందనం అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు స్పెషల్ పార్టీతో కలిసి అడవుల్లో పర్యటించి స్మగ్లర్లను పట్టుకొని వారితో పాటు దుంగలను స్వాధీనం చేసుకుంటున్నాం. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటున్నాం..

ప్రశ్న : రాజంపేటలో చోరీలు ఎక్కువగా జరుగు తున్నాయా.?

జవాబు : రాజంపేటలో దొంగతనాలు జరగకుండా గట్టి గస్తీని నిర్వహిస్తున్నాం. అలాగే నైట్‌బీట్ పోలీ సులతో రాత్రిపూట చెకింగ్‌లకు వెళుతు న్నాం.

ప్రశ్న : సీసీ కెమెరాల పనితీరు ఎలాఉంది.?

జవాబు : రాజంపేట పట్టణం, మన్నూరు పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసిఉన్నారు. ఈ సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడడంతోపాటు దొంగలను పట్టుకొని శిక్షిస్తున్నాం.

ప్రశ్న : ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు : రాజంపేటలో ప్రతి రోజూ ట్రాఫిక్ పెరిగిపోతూనే ఉంది. దీనికి అనుగుణంగా పోలీసులతో ట్రాఫిక్ నిబంధనల చర్యలు చేస్తున్నాం. అలాగే బక్రీదు, వినాయక చవితి పర్వదినాలు దగ్గర్లో ఉన్నందున పోలీసులు అలర్ట్‌గా ఉన్నారు.

రిమ్స్‌కాన్

రిమ్స్ అధ్యాయంలో మరో చరిత్ర

వైద్య విద్య అభ్యాసానికి సదస్సు



వైద్య విద్యార్థులలో సృజనాత్మకత కోసం : దస్తగిరి

వైద్య విద్యార్థుల్లో వైద్య విద్యకు సంబంధించి కొత్త విషయాలను తెలుసుకుని సృజనాత్మకతను చాటేందుకు ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయి. పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక జ్ఞానాన్ని సంపాదించి వైద్య సేవల్లో ఒకింత ముందుకు ఉండేందుకు దోహదపడతాయి.

కడప, రిమ్స్

రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (రిమ్స్)లో నిర్వహిస్తున్న అమరారిమ్స్ కాన్ 17 నిర్వహణ రిమ్స్ వైద్యశాలకు మరో అధ్యాయంగా నిలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 10 వైద్య కళాశాలలో 260 మందికి విద్యార్థులు, 90 మంది వైద్యులు ప్రఖ్యాతిగాంచిన వైద్య కళాశాలల్లోని ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొంటున్న గొప్ప వేదిక. వైద్యంలోని నూతన పోకడలను వైద్య విధానంలో పురోగతి కోసం నిర్వహించిన ఓ సదస్సు. ఇలా పలు ప్రాముఖ్యతలు సాధించుకున్న రిమ్స్‌కాన్ రిమ్స్‌లో నిర్వహించడం గర్వకారణం.

రిమ్స్‌కాన్ ప్రాముఖ్యత

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వారి అనుమతితో రిమ్స్‌కాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థుల పాల్గొని వైద్య విధానాల్లోని నూతన పోకడలను ఈ వేదికపై చర్చిస్తారు. రిమ్స్‌కాన్ కార్యక్రమంలో మూడు విభాగాలుగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా వర్కుషాపు, ప్రజెంటేషన్ , ప్లీలిమినరీ సెషన్ నిర్వహిస్తారు. వర్కుషాపులో బేసిక్ సర్జికల్ సెక్షన్ గురించి అలాగే ప్రాథమిక అత్యవసర వైద్య చికిత్స, రేడియాలజి సేవలు, ఈసీజీ నిర్వహణ తదితర అంశాలకు సంబంధించి అవగాహనను నిర్వహిస్తారు.

ప్రజెంటేషన్

ప్రజెంటేషన్స్‌లో భాగంగా కేస్, పేపర్, రీసర్చ్ విభాగాలుగా నిర్వహించి. ఆయా విభాగాలలో విద్యార్థుల ద్వారా వారి అనుభవంలో ఎదురైన పలు అనుభవాలను వేదికపై ఉంచి ఈ విషయాలను ఇతర వైద్య విద్యార్థులకు తెలియపరుస్తారు. తద్వారా కీలకమైన వైద్య చికిత్సలు ఎదుర్కొన్న వైద్యులు ఆ విషయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వీలవుతుంది. అలాగే ప్రాథమిక సెషన్ లో ప్రముఖ వైద్య కళాశాలల్లోని వైద్య నిపుణుల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇందులో కీలకమైన ప్రముఖులు హాజరైన రిమ్స్‌కాన్ లో పాల్గొన్న వైద్య విద్యార్థులకు విలువైన సూచనలను, వారి అనుభవాలను వైద్య సేవల గురించి వివరిస్తారు.

ఇలా రిమ్స్‌కాన్ లో సుమారు 260 మంది వైద్య విద్యార్థులు 10 వైద్యకళాశాలల నుంచి 260కి పైగా హాజరై మెరుగైన వైద్య సూచనలను తెలుపడం, తెలుసుకోవడం చేస్తున్నారు. భారీ ఖర్చుతో అన్ని సౌకర్యాలతో ఆగస్టు 18 నుంచి మూడు రోజుల పాటు రిమ్స్ వైద్యవిద్యార్థులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు వర్క్‌షాపు ముగియగా. రెండవ రోజు ప్రజంటేషన్ తో పాటు రిమ్స్‌కాన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



నిపుణుల సలహాలు : శ్రీవిద్య

ప్రముఖ వైద్య నిపుణులు హాజరై ఇచ్చే వైద్య సూచనలు భవిష్యత్తులో వైద్యానికి బాగా ఉపయోగపడతాయి. అలాగే రోగులకు మెరుగైన వైద్య సేవలు చేయడానికి ఈ సదస్సులు గొప్ప అవకాశాన్ని కల్పిస్తాయి. ప్రముఖ వైద్యులతో సూచనలు వినే అవకాశం ఉంటుంది.



కార్యక్రమం కోసం మూడు నెలలుగా 14 కమిటీల ఆధ్వర్యంలో .. శశికిరణ్

రిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం కోసం మూడు నెలలుగా కృషి చేస్తున్నాం. రిమ్స్ ప్రతిష్టను చాటుకోవడంతో పాటు ప్రతి వైద్య విద్యార్థికి వైద్య విధానల్లోని నూతన అంశాలను తెలియపరచాలన్న కుతూహలంతో రిమ్స్‌లో నిర్వహించాలని మూడు నెలలుగా కష్టపడి ఏర్పాటు చేశాం.



వర్కుషాపుల ద్వారా విజ్ఞానం

మౌనిక, హౌస్‌సర్జన్



వర్కుషాపులో పాల్గొని వాటిని నిర్వహించడం వల్ల భవిష్యత్తులో సేవలను మెరుగ్గా నిర్వహించేందుకు వీలవుతుంది. వర్కుషాపుల ద్వారా అధైర్యాన్ని జయించి భవిష్యత్తులో ధైర్యంగా సేవలను కొనసాగించడానికి వీలవుతుంది.

అడ్డదారుల్లో పదోన్నతులు..!

కడప నగరపాలక సంస్థలో వ్యవహారం

కడప, కోటిరెడ్డిసర్కిల్

కడప కార్పొరేషన్ లో ఉద్యోగుల పదోన్నతుల వ్యవహారంలో మున్సిపల్ శాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆశాఖ ఉద్యోగ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అవినీతి అక్రమాలకు పాల్పడినందుకు శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఇంక్రిమెంట్లు కట్ చేసినా అలాంటి వారికి అందలం ఎక్కిస్తూ పదోన్నతులు కల్పించడం అనుమానాలకు తావిస్తోంది. మరిన్ని విభాగాల్లో చోటు చేసుకున్న అక్రమాల వ్యవహారానికి సంబంధించి కొందరిపై విచారణ కొనసాగుతోంది. అయితే వీరికి కూడ పాలకపక్షం వైపు నుంచి పూర్తి స్థాయి సహకారం ఉండటంతో చెలామణి అయిపోతున్నారు. ఇందులో ముఖ్యంగా పాలక పక్ష కీలక నేత సహకారం ఉండటాన్ని గుర్తించిన పలువురు డివిజన్ ప్రజా ప్రతినిధులు ప్రత్యక్షంగానే వాదనకు దిగిన సందర్భాలు ఉన్నాయి. ఇలా నగర పాలక సంస్థలోని పలు విభాగాల్లో పనిచేస్తున్న వారు అడ్డదారుల్లో పదోన్నతులు పొందడంతో పాటు తమనెవరూ ఏమి చేయలేరన్నా ధీమాను వ్యక్తం చేస్తున్నారని కొందరు డివిజన్ ప్రజా ప్రతినిధులు బాహటంగా పేర్కొంటున్నారు. దీనిపై కొందరు డివిజన్ ప్రజా ప్రతినిధులు ఆరోపించడంతో పాటు ఏకంగా జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడుకు ఫిర్యాదులు చేసిన సంఘటనలు ఉన్నాయి.



మున్సిపాల్ శాఖ నిబంధనలు ఇవీ...

ప్రభుత్వ పరంగా మున్సిపల్ శాఖ నియమ నిబంధనల మేరకు కార్పోరేషన్, మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికార సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తేలితే ఇంక్రిమెంట్లు కట్ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటారు. ఒక్కొక్క ఇంక్రిమెంటుకు రెండేళ్ల పాటు పదోన్నతులు కల్పించరాదనే నిబంధన ఉన్నప్పటికి వీటిని ఏమాత్రం లెక్క చేయకుండా పాలకపక్షం తమ ఆమోదముద్రతో వారికి బాసటగా నిలువడం అవినీతి పరాకాష్టకు నిదర్శనంగా ఉందని కొందరు ప్రజా ప్రతినిధులు బాహటంగా ఆరోపిస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా...

ఇటీవల జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో పాలకపక్షం తీసుకున్న నిర్ణయం వివాదాస్పదానికి తావిస్తోంది. ఆరోగ్యశాఖ విభాగంలో ఓ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సూపర్‌వైజర్‌గా పదోన్నతి కల్పిస్తూ జనరల్ బాడీ మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయం వెనుక ఆంతర్యం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఉద్యోగి పొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్నపుడు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవినీతి అక్రమాలను ఎదుర్కొని విచారణ అనంతరం సుమారు. రూ. 96,244 లను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఆ ఉద్యోగి ఇప్పటికే 4 ఇంక్రిమెంట్లతో పాటు 5వ ఇంక్రిమెంట్‌ను కూడ పోగొట్టుకున్నారు. ఈ లెక్కన పదేళ్లపాటు పదోన్నతికి అనర్హుడని నిబంధన తెలియజేస్తోంది. దీనిపై సదరు ఉద్యోగి న్యాయస్థానాన్ని అశ్రయించడంతో మౌఖిక ఆదేశాలు ఇస్తూ పదోన్నతి ఇవ్వచ్చో.. ఇవ్వకపోవచ్చో పాలకవర్గమే నిర్ణయం తీసుకోవాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఈ ఉద్యోగి పదోన్నతికి అనర్హుడంటూ కొంత మంది కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు.

కార్పొరేషన్‌లో ఇలా మరికొందరు అడ్డదారుల్లో పదోన్నతులను పొంది దర్జాగా కాలం వెల్లదీస్తూ అర్హులను అథఃపాతాళానికి నెట్టేస్తున్నారనే అంశం ఉద్యోగవర్గాల్లో హల్‌చల్ చేస్తోంది.

ఇలా మరికొందరూ...


పరిపాలనా విభాగంలో ఒక ఎన్ఎంఆర్‌గా నియామకమైన ఉద్యోగి అడ్డదారుల్లో జూనియర్ అసిస్టెంట్‌గాను, ఆపై సీనియర్ అసిస్టెంట్‌గాను పదోన్నతి పొంది ప్రభుత్వ రోస్టర్ విధానానికి విరుద్ధంగా పాయింట్లను కాదని మేనేజర్‌గా పదోన్నతికి ఎలా ఎంపిక అయ్యారనేది కూడా సందేహాలకు తావిస్తోంది. ఈ ఉద్యోగి కూడ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని విచారణ దశలో ఉండగానే మళ్లీ మేనేజర్‌గా పదోన్నతి పొందడం వెనుక పై స్థాయిలో పైరవీలకు పాల్పడ్డారనే విషయం బాహాటంగా వినిపిస్తోంది.

● నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న ఓ సహాయ ఇంజనీరుకు డిప్యూటీ ఈఈగా పదోన్నతి కల్పించాలని స్టాండింగ్ కమిటీ తీర్మానం వెనుక ఆంతర్యం ఏమిటనేది ప్రశ్నార్థకం. పదోన్నతి కల్పించడానికి కారణాలు ఏమిటని కొందరు డివిజన్ ప్రజా ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. కాగా సహాయ ఇంజనీర్‌కు కూడ 5 ఇంక్రిమెట్లు కట్ చేయాలనే ఆదేశాలను ప్రభుత్వం ఇచ్చినా బుట్టదాఖలయ్యాయనే ప్రచారం ఉంది.

అడ్డదారుల్లో అంచెలంచెలు...

కడప నగర పాలక సంస్థలో వీలీనం అయిన పంచాయతీలో పనిచేస్తూ సంస్థలోకి అడ్డదారుల్లో వచ్చిన ఓ బిల్ కలెక్టర్ అడ్‌హాక్ సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి తీసుకున్నాక, మళ్లీ సూపరింటెంటుంటుగా అడ్‌హాక్ పద్ధతిలోనే పదోన్నతి పొందిన తరువాత ఆపై ఆర్వోగా పదోన్నతి పొందడం పూర్తిగా సర్వీసు రూల్స్‌కు విరుద్ధమనే వాదన వినిపిస్తోంది. అయితే పాలకపక్షం పదోన్నతి కల్పిస్తున్నట్లు తీర్మానం చేస్తూ డీఎంఏకు పంపింది. కాగా ఆ ఉద్యోగి బిల్ కలెక్టర్‌గా తొలుత ఆర్‌ఓసి నెంబర్ 3559/2000-బి2 డేటెడ్ 6-11-2000 లో ఉద్యోగంలోకి చేరడం వెనుక పెద్ద తతంగం నడించిందనే ఆరోపణలు ఉన్నాయి. తండ్రి మెడికల్ ఇన్‌వ్యాల్యుడేషన్ జరగకుండానే జరిగినట్లు అప్పటి డీపీవో పేరుతో నకిలీ ఉత్తర్వులు సమర్పించారనే వాదన లేకపోలేదు. దీనిపై విజిలెన్స్, ఏసీబీ, మున్సిపల్ శాఖ డీఎంఏకు ఫిర్యాదులు అందడంతో విచారణ నిర్వహిస్తున్నారనే అంశం చర్చనీయాంశంగా మారింది.

మినీ లోకం



అక్టోబర్ 31నాటికి 600 మెగావాట్ల ప్లాంటు సీవోడీ

ప్లాంటు పరిశీలనలో డైరెక్టర్ సుందర్‌సింగ్




కూలింగ్ టవర్, రిజర్వాయర్ ఇతర పనులను పరిశీలిస్తున్న జెన్‌కో డైరక్టర్ సుందర్‌సింగ్

ఎర్రగుంట్ల: అక్టోబరు 31 నాటికి ఆర్టీపీపీ 600 మెగావాట్ల ప్లాంటు సీవోడీ చేసి తీరుతామని ఏపీ జెన్‌కో డైరెక్టర్ సుందర్‌సింగ్ అన్నారు. పనుల ఆలస్యంపై ఆయన కంపెనీ ప్రతినిధులు, కాంట్రాక్టర్లపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం 600 మెగావాట్ల ప్లాంటులో కలియతిరిగారు. కూలింగ్ టవర్‌లో పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగైతే కాంట్రాక్టర్‌ను మారుస్తామని హెచ్చరించారు. అనంతరం డీఎం ప్లాంటును పరిశీలించారు. యాష్‌ప్లాంటు, మిల్స్, కోల్‌రిజెక్ట్ మిల్, కోల్ ప్లాంటు, 4ఏ, 5ఏ, బీ7, స్టాకర్ నిర్మాణ పనులను పరిశీలించారు. కోల్ ప్లాంటు ఎట్టి పరిస్థితుల్లో తయారు కావాల్సిందేనన్నారు. స్టాకర్, కన్వేయర్ కాంక్రీట్ పనులను పరిశీలించారు. షిఫ్ట్ సిస్టంను అనుసరించాలన్నారు. రెండు స్ట్రీంలను వినియోగించుకోనున్నట్లు తెలిపారు.

సీవోడీతో పాటు పూర్తిస్థాయి విద్యుదుత్పత్తి డైరెక్టర్ సుందర్‌సింగ్

600 మెగావాట్ల ప్లాంటును సీవోడీ చేసి తీరతామని డైరక్టర్ సుందర్‌సింగ్ తెలిపారు. ప్రాజెక్ట్ పర్యటన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్లాంటును పూర్తి స్థాయి విద్యుదుత్పత్తితో నడపాలని ప్రిన్సిపల్, ఎనర్జీ సెక్రటరీల నుంచి ఆదేశాలున్నాయన్నారు. ఇందుకు సంబంధించి కోల్ అగ్రిమెంట్లు కూడా ఉన్నట్లు తెలిపారు. 50 మైక్రాన్స్ పరిమాణం గల బొగ్గును ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. దిగుమతి అయిన బొగ్గును క్రిష్ణపట్నం ఓడరేవు నుంచి ఆర్టీపీపీకి సరఫరా చేస్తామన్నారు. బొగ్గు కొరత కూడా రానివ్వమన్నారు. ఇక ప్రతివారం పనులపై సమీక్ష ఉంటుందన్నారు. నివేదికను ఎండీకి పంపుతున్నట్లు తెలిపారు. వేగం పెంచని కాంట్రాక్టర్స్‌ను ఉపేక్షించమన్నారు. అగ్రిమెంట్లు మార్చి మరొకరికి ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2200 మెగావాట్ల సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి జరుగుతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలోను రాష్ట్రంలో 5700 నుంచి 6500 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉందన్నారు. అయితే సోలార్, విండ్ పవర్ సరిగా లేనందున థర్మల్ పవర్‌ను అధికంగా వాడుతున్నట్లు తెలిపారు. థర్మల్ పవర్‌కు ఎప్పటికీ ప్రాధాన్యం తగ్గదని అయితే డిమాండ్‌ను బట్టి హెచ్చుతగ్గులుంటాయన్నారు. రెండురోజుల్లో కేరళలో సదరన్ రీజియన్ పవర్ కమిటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణా రాష్ట్రం చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలపై అడగనున్నట్లు తెలిపారు. వీటిని కచ్చితంగా చెల్లించాలని డిమాండ్ చేస్తామన్నారు. అనంతరం ఆయన కోఆర్డినేషన్ సమావేశంలో పాల్గొని నిర్మాణ కంపెనీలకు, కాంట్రాక్టర్లకు పనులు వేగవంతం చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించారు. కార్యక్రమంలో ఏపీ జెన్‌కో సీఈ సూర్యలక్ష్మి, ఆర్టీపీపీ సీఈ జి.శ్రీరాములు, ఎస్ఈలు సోమశేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, పీడీవీఎల్‌కుమార్, ఈఈ క్రిష్ణారావు, క్రిష్ణమోహన్, ఏడీఈలు, ఏఈ, బీహెచ్ఈఎల్, రిత్విక్, వీఏటెక్, ఇతర కంపెనీల ప్రతినిధులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మాగోడు ఎవరికి చెప్పుకోవాలి

- ఇష్టారాజ్యంగా డ్యూటీలు
- అర్ధరాత్రికో...తెల్లవారుజామునో ఇంటికి

రాయచోటిటౌన్: రాయచోటి ఆర్టీసీ డిపోలో 57 మంది మహిళలు కండక్టర్లుగా పనిచేస్తున్నారు. ఇక్కడ అధికారులు ఇష్టారాజ్యంగా డ్యూటీలు వేస్తున్నారు. ఆడవాళ్లమని కూడా చూడకుండా ఎప్పుడు పడితే అప్పుడు డ్యూటీలు వేయడంతో ఏ అర్ధరాత్రికో, తెల్లవారుజామునో ఇంటికి వెళ్లాల్సి వస్తోంది. సమయానికి తిండి కూడా తినలేకున్నాం. ఏమైనా మాట్లాడితే బెదిరిస్తున్నారు. మా గోడు ఎవరికి చెప్పుకోవాలంటూ శనివారం మహిళా కండక్టర్లు వాపోయారు. గతంలో రోజుకు 8 గంటలు డ్యూటీలు చేసేవాళ్లం. రాను రాను యాజమాన్యం మొండి వైఖరితో డ్యూటీల సమయం పెంచుతూ వచ్చారు. రాయచోటి డిపో పరిధిలోని రాయవరం వెళ్లాలంటే గంట సమయం పడుతుంది. పింఛాకు వెళ్లాలంటే కనీసం 1.30 గంట పడుతుంది. అలాంటిది డిపోలో పనిచేస్తున్న సీఐ కన్యాకుమారి జీపులో రూట్‌పై వెళ్లి ఇంత సమయం మీకెందుకు 45 నిమిషాల్లో రాయవరం వెళ్లవచ్చు. గంటా పది నిమిషాల్లో పింఛాకు వెళ్లవచ్చు అంటూ 8 సింగల్స్ తిరిగే పింఛా సర్వీసుకు వెళ్లే మహిళా కండక్టర్లను తిరిగి మరో సింగల్ కడప డ్యూటీకి పంపుతుండడంతో డ్యూటీ దిగి ఇంటికి వెళ్లేసరికి అర్ధరాత్రి అవుతోందని వారు వాపోయారు. బస్సు ప్రయాణికులను ఎక్కించుకోకుండా, ఎక్కడా నిలబెట్టకుండా వెళితే సీఐ చెప్పిన సమయం సరిపోతుంది. అంటే ప్రయాణికులతో పనిలేదా, ప్రయాణికులు లేకపోతే కలెక్షన్ ఏది ఇంత తక్కువ తెచ్చారా అని మాకు పనిష్మెంట్లు విధిస్తారు. ఇంత దారుణం ఎక్కడా చూడలేదంటూ వారు తమ గోడును వెల్లబుచ్చారు. కడపకు వెళ్లే కండక్టర్లకు కనీసం మధ్యాహ్నం సమయంలో అన్నం తినేందుకు కూడా సమయం దొరకకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. సీనియార్టీ ప్రకారం డ్యూటీలు వేయకుండా వారి ఇష్టారాజ్యంగా వేస్తూ మమ్మల్ని వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత దారుణం జరుగుతున్నా మా సమస్యలను పట్టించుకునే నాధుడే లేడని వారు వాపోయారు.



డిపో గేటు వద్ద నిరసన తెలియజేస్తున్న మహిళా కండక్టర్లు

పోలీస్‌స్టేషన్‌లో తప్పిపోయిన బాలుడు



పోలీసుల వద్ద వున్న బాలుడు

కడప, క్రైం : కడప నగరం పాలెంపల్లె టోల్‌ప్లాజా నుంచి ఆలంఖాన్ పల్లె వరకు ఒంటరిగా తిరుగుతున్న బాలుడిని తాలూకా పోలీసులు గుర్తించారు. బాలుడిని ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డి స్టేషన్ కు పిలుచుకు వచ్చారు. ఎస్ఐ వివరాల మేరకు ఖాజాపీర్ అనే బాలుడు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వచ్చి తప్పిపోయాడు. ఆలంఖాన్ పల్లె వద్ద సంచరిస్తుండగా బాలుడిని విచారించగా తండ్రి పేరు ఖాదర్‌బాషగా చెప్పుకొస్తున్నాడన్నారు. బాలుడిని గుర్తించిన వారు తమకు సమాచారం ఇచ్చి బాలున్ని వారి తల్లిదండ్రులకు అప్పగించాలని కోరారు.



పరివర్తన వేదికపై జ్యోతిప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు



కార్యక్రమాన్ని ఢంకా బజాయించి ప్రారంభిస్తున్న కలెక్టర్, జడ్జి, ఎస్పీ



కార్యక్రమంలో నృత్యం చేస్తున్న కళాకారుడు

మట్కాను సమూలంగా నిర్మూలిద్దాం



పరివర్తన వేదికపై బాబురావునాయుడు జిల్లా కలెక్టర్

"మట్కా లాంటి దురలవాట్లు ప్రధాన శత్రువుగా వున్న కడప జిల్లాలో ఈ శత్రువును సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతో వుంది. ఆ మేర పోలీసు, రెవెన్యూ, న్యాయవ్యవస్థ కలిసి కృషి చేయాలి. జిల్లావాసులు మట్కాను వీడితే అన్ని విధాలా అభివృద్ధి చెందవచ్చు.



పరివర్తన వేదికపై బాబూజీ అట్టాడ జిల్లా ఎస్పీ

అదృష్టం పేరుతో మట్కా ఆడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, నిజాయితీగా బతికేందుకు ఎన్నో మార్గాలున్నాయి. మట్కా మహమ్మారిని సమూలంగా నాశనం చేయడం ఒక్క పోలీసుశాఖ బాధ్యత మాత్రమే కాదని ఇతర శాఖలు, మీడియా, ప్రజల సహకారం తప్పనిసరి.



పరివర్తన వేదికపై శ్రీనివాసులు జిల్లా ప్రధాన జడ్జి

ఏమాత్రం గెలిచే అవకాశం లేని ఆట మట్కా. అక్రమ లాభం ఆశించేవారు ఎప్పటికీ అధోగతిపాలే. ఏరంగంలోనైనా అక్రమ లాభం పొందడం చట్టరీత్యా నేరమని ప్రజలు నష్టపోతుంటే న్యాయవ్యవస్థ చూస్తూ ఊరుకోదన్నారు."

'పరివర్తన' కార్యక్రమంలో కలెక్టర్ బాబూరావునాయుడు

భారీగా హాజరైన మట్కా బాధితులు, బీటర్లు

కడప, సెవెన్‌రోడ్స్

భారతదేశానికి ప్రధాన శత్రువు పేదరికమని మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం అభిప్రాయపడడమే కాక ఆ మేర ఇగ్నైటెడ్ మైండ్స్ అనే పుస్తకంలో పొందుపరిచారు. అయితే కడప జిల్లాకు మట్కా లాంటి దురలవాట్లు ప్రధాన శత్రువుగా వున్నాయి. ఇలాంటి శత్రువును సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతో వుంది. ఆ మేర పోలీసు, రెవెన్యూ, న్యాయవ్యవస్థ కలిసి కృషి చేయాలి. కష్టపడే మనస్తత్వం వున్న జిల్లావాసులు మట్కాను వీడితే అన్ని విధాలా అభివృద్ధి చెందవచ్చని కలెక్టర్ టి.బాబురావునాయుడు అన్నారు. ఎస్పీ బాబూజీ అట్టాడ నేతృత్వంలో మట్కా మహమ్మారితో అన్ని విధాలా నష్టపోయిన బాధితులు, బీటర్లలో మార్పు రావాలన్న ఉద్దేశ్యంతో 'పరివర్తన' కార్యక్రమాన్ని శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ కష్టపడకుండా ఏదీ సాధించలేమని.. సంపాదించలేమని అన్నారు. మట్కా లాంటి దురలవాట్లకు లోనైతే ఆర్థికంగా కృశించి పోతారని అన్నారు. తాగుడు, పేకాట, మట్కా లాంటి దురలవాట్లకు లోనుకావడం వల్ల కుటుంబాలకు కుటుంబాలే నాశనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మద్యంకు బానిసై పులివెందులలో ఓ వ్యక్తి తన భార్యను కిరాతకంగా హత్యచేశాడని, జూదం వ్యసనంతో అప్పులపాలై మరో వ్యక్తి తల్లీబిడ్డలను నిర్దాక్షిణ్యంగా చంపాడన్నారు. అంటే దురలవాట్ల వల్ల కుటుంబాలు ఏ విధంగా నాశనమవుతాయో తెలుసుకోవాలన్నారు. ఏ జబ్బుకైనా మందు వుంటుందని,మందులేని జబ్బు మట్కానేనని మట్కాబాధితులలో పరివర్తన తీసుకువచ్చేందుకు పోలీసు యంత్రాంగం కృషి ప్రశంసనీయమన్నారు. అయితే పరివర్తన చెందినప్పుడే పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ



ఎస్పీని సన్మానిస్తున్న జిల్లా జడ్జి



జిల్లా జడ్జిని సన్మానిస్తున్న జిల్లా రథసారథులు కలెక్టర్, ఎస్పీ

అక్రమలాభం ఆశిస్తే అధోగతే...

జిల్లా జడ్జి శ్రీనివాసులు

ఏమాత్రం గెలిచే అవకాశం లేని ఆట మట్కా అని జిల్లా జడ్జి జి.శ్రీనివాసులు అన్నారు. భారతంలో ధర్మరాజు సైతం అక్రమ లాభం కోసం జూదమాడారని, దీంతో ఆస్తులు, అన్నదమ్ములు, రాజ్యం కోల్పోయారన్నారు. ఇలాంటి ఆటనే మట్కా అని, దీనివల్ల ఉన్నతస్థితికి చేరుకున్న వారు లేరన్నారు పోలీసు, రెవెన్యూ, న్యాయశాఖలు సంయుక్తంగా మట్కా మహమ్మారిపై కొరడా ఝుళిపిస్తాయన్నారు. పోలీసు యంత్రాంగం చేపట్టిన పరివర్తన కార్యక్రమం అభినందనీయమన్నారు

అదృష్టం తాత్కాలికం.. కష్టపడడం శాశ్వతం

బాబూజీ అట్టాడ -జిల్లా ఎస్పీ

కష్టపడి పైకి వచ్చేవారే చిరస్థాయిగా నిలుస్తారని, అదృష్టంతో పైకి రావాలని కోరుకునే వారు ఏనాడు ఉన్నతస్థాయికి చేరుకోలేరని ఎస్పీ బాబూజీ అట్టాడ అన్నారు. అదృష్టం పేరుతో మట్కా ఆడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. మట్కా ఆడేవారిపై కేసులు పెడుతున్నాం, జైలుకు పంపుతున్నాం. అయితే ఈ చర్యలతో వారిలో ఎటువంటి మార్పు రాలేదని గ్రహించామన్నారు. దీంతో కలెక్టర్‌తో చర్చించి పరివర్తన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. జిల్లా జడ్జి సహకారం మరువలేనిదన్నారు. దురలవాట్లకు లోనై తమతో పాటు కుటుంబాలను కూడా నాశనం చేసుకుంటున్న వారిలో పరివర్తన తెచ్చి సన్మార్గంలో నడిపేందుకు నిర్ణయించి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. జిల్లా లీగల్‌సెల్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ఎస్పీ ప్రయత్నం ప్రశంసనీయమని కష్టపడని వారికి సమాజంలో తిరిగే అర్హత వుండదన్నారు. అంతకు ముందు డంకా బజాయించి కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీలు ప్రారంభించారు. అనంతరం పరివర్తన టెలీఫిల్మ్‌ను జడ్జి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఏఎస్పీ క్రిష్ణారావు సహా జిల్లాకు చెందిన డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. పరివర్తన సమావేశానికి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో మట్కా బాధితులు, బీటర్లు హాజరయ్యారు. జడ్జిని కలెక్టర్, ఎస్పీలు సన్మానించగా కలెక్టర్‌ను ఎస్పీ సన్మానించారు. ఎస్పీని కలెక్టర్ శాలువా కప్పి మెమెంటోతో సన్మానించారు



మట్కాతో సర్వస్వం కోల్పోయాం

మట్కా మహమ్మారి ఉచ్చులో పడొద్దు బాధితులు

కడప, సెవెన్‌రోడ్స్

మట్కా ఆడడం, నిర్వహించడంతో సర్వస్వం కోల్పోయామని, చివరకు కుటుంబ సభ్యులు కూడా శాశ్వతంగా దూరమయ్యారని, కావున ఈ మహమ్మారి ఉచ్చులో ఎవరూ పడవద్దని కొందరు మట్కా బాధితులు చెప్పారు. ఎస్పీ బాబూజీ అట్టాడ నేతృత్వంలో శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో మట్కా బాధితులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.



నేను మారాను.. కుటుంబం వృద్ధిలోకి వచ్చింది

మట్కా స్వామి, ప్రొద్దుటూరు

నేను బ్రాహ్మణున్ని. అయితే వ్యసనాలకు కులమతాలు వుండవు. ఏదో ఒక పని చేసుకొని జీవించేవాడిని. అయితే ఓ స్నేహితుడు మట్కా గురించి చెప్పి నన్ను ఆ వైపుకు మళ్లించాడు. రూపాయికి రూ.90లు వస్తుందని చెప్పి మట్కా ఉచ్చులో దింపాడు. రోజులు, వారాలు, సంవత్సరాల తరబడి ఆడుతూ బానిసగా మారాను. నాకు ముగ్గురు పిల్లలు. మట్కా వ్యసనంతో అవమానాలకు గురవుతూ వచ్చాను.చివరకు తెలుసుకున్నా మట్కా వల్ల నాశనం తప్ప ప్రయోజనం వుండదని, సొంత పనులు చేసుకుంటూ జీవిస్తూ వచ్చా. ప్రస్తుతం నా బిడ్డలలో కొడుకు అమెరికాలో వున్నాడని, ఇద్దరు కుమార్తెలను పెద్ద ఆఫీసర్లకు ఇచ్చి పెళ్లి చేశాను. కావున ఎవరు కూడా మట్కాను ఆడవద్దు.



ఆస్తులు ఆవిరయ్యాయి

- జాఫర్, మైదుకూరు

తాను సాధారణ కుటుంబంలో పుట్టినవాడిని. ఏదొక పనిచేసుకొని జీవించే నాకు మట్కా వ్యసనంగా మారి రోజుల్లోనే లక్షలు సంపాదించాలన్న ఆశతో వున్న డబ్బును మట్కాలో పెడుతూ వచ్చా. మైదుకూరులో రెండు సెంట్ల స్థలం, ఇల్లు అమ్ముకున్నా. ఆస్తులన్నీ ఆవిరైపోయాయి.



భార్యకు చికిత్స కూడా చేయించలేకపోతున్నా

గౌస్‌పీర్, రాజంపేట

మట్కాతో సర్వం కోల్పోయాను. నా భార్య కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. అయితే వైద్యం చేయించేందుకు కూడా నాకు స్తోమత లేకుండా పోయింది.నా ఆరోగ్యం క్షీణించింది. మట్కాతో ఆస్తులే కాదు ఆరోగ్యం కూడా కుశించిపోతాయి. దయవుంచి ఎవరు మట్కా జోలికి పోవద్దు.

అన్నమో.. రామచంద్రా...!

ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థుల ఆకలి కేకలు తిండి లేక.. జ్వరాలు సోకుతూ. తిప్పలు

నెల రోజులుగా పత్తా లేకుండా పోయిన వార్డెన్ భాస్కర్

ఒంటిమిట్ట కోదండరాముని కోవెలకు కూసంత దూరంలో ఉన్న ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్ ఆకలి కేకలకు నిలయమైంది. అక్కడి విద్యార్థులు వారం రోజులుగా తిండి, నీరు లేక అన్నమో రామచంద్రా... అని మొరపెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మరో ప్రక్క జ్వరాలు సోకుతూ పట్టించుకునే నాధుడే లేక విద్యార్థులు విలవిలలాడుతున్నారు. కడపలో నివాసముంటున్న హాస్టల్ వార్డన్ భాస్కర్ నెలరోజులుగా పత్తా లేకుండా పోవడంతో తిండి తిప్పలు కరువైన విద్యార్థులు హాస్టల్ వదిలి ఒక్కొక్కరిగా వెళ్లిపోతున్నారు. సాంఘిక సంక్షేమ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటం ఇక్కడి విద్యార్థులకు శాపంగా మారింది. దీంతో వారి తల్లిదండ్రుల తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

ఒంటిమిట్ట

ఒక పక్క ప్రభుత్వం దళిత విద్యార్థుల సంక్షేమం కోసం హాస్టల్స్‌లో మెరుగైన వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయిస్తోంది. అయితే ఇక్కడ హాస్టల్ వార్డెన్ వసతుల కోసం కేటాయిస్తున్న నిధులను శుభ్రంగా మింగేస్తూ దుర్భర పరిస్థితులు కల్పించడం విషాదకరం. ఒంటిమిట్ట ఎస్సీ హాస్టల్‌లో 3 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 60మంది వరకు ఉన్నారు. ఈ సంఖ్య కేవలం రిజిష్టర్‌లో నమోదు మాత్రమే.. వాస్తవానికి అక్కడ విద్యార్థులు 30మంది మించి లేరు. ఈ ఏడాది జూన్ లో విద్యాసంవత్సరం మొదలై రెండు నెలలు గడుస్తున్నా వార్డెన్ భాస్కర్ మాత్రం వారినికి ఒక రోజు చొప్పున నాలుగు దఫాలుగా హాస్టల్‌కు వచ్చారు. ప్రస్తుతం నెల రోజులుగా ఆయన హాస్టల్ ముఖం చూడ కుండా పత్తా లేకుండా పోయారు. దీంతో విద్యార్థులకు వంట మనిషి, సమాటి, వాచ్ మెన్ లు మాత్రమే దిక్కయ్యారు. వారు కూడా సక్రమంగా ఉండరు. హాస్టల్‌లో నెల రోజులుగా మోటారు చెడిపోయి బోరు నుంచి నీరు బంద్ అయ్యాయి. దీంతో విద్యార్థులు సమీపాన ఉన్న వీరాంజనేయస్వామి గుడి దగ్గరికి ప్రధాన రహదారిని దాటుకొని బిందెలతో నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇక స్నానానికి విద్యార్థులు శ్రీరామ తీర్థానికి వెళుతున్నారు. వారిలో కొందరికి ఈత రాకుండా మునిగిపోతే ఇక అంతే సంగతులు. హాస్టల్ సిబ్బంది తమ సొంత డబ్బులతో కొద్ది రోజులుగా నామమాత్రంగా సరుకులు తెచ్చి విద్యార్థులకు అరకొర భోజనం పెట్టారు. ప్రస్తుతం వారం రోజులుగా గ్యాస్, నిత్యావసర సరుకులు లేక విద్యార్థులకు తిండి అందక పస్తులతో అలమటిస్తున్నారు. జ్వరాలతో బాధ పడుతున్నారు. ఇలా తిండి లేక జ్వరాలు సోకిన 20మంది విద్యార్థులు సొంత ఊర్లకు వెళ్ళిపోయారు. హాస్టల్‌లో విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను చెల్లించకుండా, తిండి పెటకుండా వార్డెన్ భాస్కర్ శుభ్రంగా మెక్కేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. హాస్టల్‌లో విద్యార్థులకు బోధన కరువైంది. ట్యూటర్లు లేరు. వసతులు మృగ్యమయ్యాయి.



వసతులు మృగ్యమైన ఒంటిమిట్ట ఎస్సీ హాస్టల్

తిండి, నీరు లేవు..

అధికారులకు విద్యార్థులు మొర..

హాస్టల్‌లో తిండి, నీరు లేక దయనీయ స్థితిలో ఉన్నామని, తమకు వసతులు కల్పించాలని విద్యార్థులు శనివారం మధ్యాహ్నం ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్ళి తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీవో వెంకటప్రసాద్‌లకు మొరపెట్టుకున్నారు. వార్డెన్ సక్రమంగా రావడం లేదని, తీవ్ర అవస్థలు పడుతున్నామని వారు ఆవేదనతో చెప్పారు. దీనిపై తహసీల్దార్ స్పందించి కోదండరామాలయ అన్నదాన సత్రంలో విద్యార్థులకు భోజనం పెట్టించారు. అనంతరం ఆయన హాస్టల్‌ను తనిఖీచేసి వస తులపై ఆరా తీశారని విషయం తెలుసుకున్న హాస్టల్ వార్డెన్ భాస్కర్ హడావుడిగా రావడంపై తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు తిండి తిప్పలు పెట్టకుండా గాలికి వదిలేయడం ఏమిటని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపిస్తానని హెచ్చరించారు. వెంటనే విద్యార్థులకు భోజనంతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని ఆయన ఆదేశించారు.



హాస్టల్‌లో జ్వరం బాధపడుతున్న విద్యార్థి గంగాధర్



బయటి నుంచి బిందెలతో నీరు తెచ్చుకుంటున్న విద్యార్థులు



వార్డెన్ రాక మూతపడిన గది



అన్నం పెట్టడం లేదని తహశీల్దార్‌కు మొరపెట్టుకుంటున్న విద్యార్థులు



జడ్పీ సమావేశం మందిరంలో జరిగిన పరివర్తన కార్యక్రమానికి హాజరైన డీఎస్పీలు, ప్రభుత్వ అధికారులు (కింద) ప్రజలు





మట్కా జోలికి వద్దు అంటూ సందేశాత్మక ప్రబోధం

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్ లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్ లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్ లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైల్లో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్ ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్ ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీబిఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లున్, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాలా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్ కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రొయేషియాకు చెందిన రెండో సీడ్ జురిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకున్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్ గా ఉన్న లక్ష్యసేన్ కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్ కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియోల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకున్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయామ్స్ వంటి ఆధునిక బైపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ బైపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్థకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా ఆన్ శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్ శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాకేజ్డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్ నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుచేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడీ టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్టు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div 2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times 207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. $-676.76+1237+897.34-?=1294.25$
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
$\Rightarrow 1457.58-?=1294.25$
$\Rightarrow ?=1457.58-1294.25$
$=163.33$

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
$=919+361=1280$

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
$=105+60+28+29+57+109$
$=388$

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
$=29$

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
$=40.90\%\approx41\%$

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
$=(26+114)-(28+72)$
$=140-100=40$

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
$=84+48+24+23+53+105$
$=337$
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
$=50.29\%$
$\approx50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
$3\times2+5=11$
$11\times3-6=$ **27**
$27\times4+7=115$
$115\times5-8=567$
$567\times6+9=3411$

12. (4) The number series is as follows:
$326.34375\div1.5+1.5=219.0625$
$219.0625\div2.5+2.5=90.125$
$90.125\div3.5+3.5=29.25$
$29.25\div4.5+4.5=11$
$11\div5.5+5.5=$ **7.5**

13. (4) The number series is as follows:
$5\times4+3=23$
$7\times3+3=24$
$9\times2+3=$ **21**
$11\times1+3=14$


14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe $=x$
$\therefore$ No. of empty pipe $=8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel $=x$ c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec $=(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జీసీ

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్ / రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్ ఎఫ్ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్ ఎఫ్ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 36
విభాగాలవారీ ఖాళీలు: హెచ్ ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్ లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్ / దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

ఎన్ ఎల్ఎస్ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ ఎల్ఎస్ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్)
అర్హత: డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

జువాలజీ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పెనగలూరు : మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఎంఎస్సీ జువాలజీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈ పోస్ట్ తాత్కాలికంగా భర్తీచేస్తున్నామన్నారు. గంటకు 150రూపాయలు ప్రకారం నెలకు 10వేల రూపాయలు మించకుండా ప్రభుత్వం వేతనంఇస్తుందన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయులు ఈ నెల 21 నుంచి 29వతేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తులు నేరుగా కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ





నూతన ఆలయంలో ప్రతిష్ఠించిన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్, పాల్గొన్న భక్తులు, వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం

పెనగలూరు : మండల కేంద్రమైన పెనగలూరు వడ్డిపల్లె కాలనీలో 15లక్షల రూపాయలతో గ్రామస్తులు నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్ఠింప చేశారు. మూడు రోజుల పూజల అనంతరం విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పురోహితుడు చెంచు సుబ్బనరసయ్య అధ్యక్షతన 9మంది వేదపండితుల బృందం శాస్త్రోక్తంగా పూజా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం నూతన దేవాలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఉత్సవ వరులకు వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనగలూరు గ్రామ సర్పంచX జేపూరు చిన్నవెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయానికి 50,116రూపాయలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, పెనగలూరు వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్త శ్యామా కృష్ణయ్యనాయుడు, పెనగలూరు-2 ఎంపీటీసీ కొత్తబాలకృష్ణ, నాగినేని మురళీకృష్ణనాయుడు, శ్యామా రామ్మోహనX నాయుడు, వడియరాజ సంఘం సభ్యులు కుంచాలవేణు, కుంచాల వెంకటసుబ్బయ్య, ఇడగొట్టి శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడూరు రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్



రైల్వేస్టేషన్‌లో చెత్తచెదారాలను తొలగిస్తున్న రైల్వేఅధికారులు

రైల్వేకోడూరు: భారతరైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో శనివారం గుంతకల్ డివిజన్ రైల్వే సీనియర్ సేఫ్టీఅధికారి ఎన్.హరి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి 30వ తేదీవరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రైల్వే స్టేషన్‌లో ఉన్న చెత్తచెదారాలను, ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. స్వచ్ఛ రైల్వే స్టేషన్లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రైల్వేశాఖ ముందుకుపోవడానికి దోహదపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో స్టేషన్‌మాస్టర్ నాగేశ్వర్‌రావు, చీఫ్‌బుకింగ్ సూపర్‌వైజర్ ఏ.పరమేశ్వరరాజు, రేణిగుంట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.జయంత్‌కుమార్, టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ నాగిరెడ్డి, చీఫ్‌సిగ్నల్‌ఇన్‌స్పెక్టర్ శ్రీకాములేస్, విద్యుత్ ఇంజినీర్ శ్రీకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపు నిర్వాహకుడు అరెస్టు

రైల్వేకోడూరురూరల్ : నియోజక వర్గంలోని చిట్వేలి మండలం కె.యస్ అగ్రహారంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న నాదూరు నరసింహులు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నున్న 20 విస్కీ మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు రైల్వేకోడూరు ఎక్సైజ్ సీఐ శివ సాగర్ తెలిపారు. బెల్టు షాపు నిర్వహిస్తున్నారనే సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలసి చిట్వేలి మండలంలో దాడులు నిర్వహించగా కేఎస్. అగ్రహారంలో నరసింహుల పట్టుబడినట్లు తెలిపారు. నిందుతుడ్ని, కోర్టులో హాజరు పెట్టగా జడ్డి రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు జహీర్ అహ్మద్, బి. సుధాకర్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చుక్కల భూముల నివేదికలు ఇవ్వండి

రైల్వేకోడూరురూరల్ : మండలంలోని చుక్కల భూముల నివేదికలను సత్వరమే ఇవ్వాలని స్థానిక తహసీల్దారు చెంద్రాయుడు సూచించారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో చుక్కల భూముల పై తహసీల్దారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులసేవలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు. డీటీ మోహన క్రిష్ణ, ఆర్ఐ, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబనకు అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న మేనేజర్ నాగేశ్వర్‌రావు

ఓబులవారిపల్లె : ఖాతాదారులు ఆర్థిక స్వావలంబన దిశగా అభివృద్ధి చెందేలా ఏపీజీబీ ద్వారా ప్రాధాన్యత ఇస్తామని మేనేజర్ కొండేటి నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. బ్యాంకు ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తైనసందర్భంగా శనివారం ఖాతాదారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రధానంగా వ్యవసాయం, వాహనాలు ఇతర ముఖ్య అవసరాలకు ఖాతాదారుని లావాదేవీలు బట్టి రుణాలు మంజూరు చేస్తామన్నారు. బ్యాంకు ప్రారంభం నాటి నుంచి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా మంగంపేట ఏపీజీబీ బ్యాంకు నందు డిపాజిట్‌లు, ఖాతా దారుల వివరాలు వివరించారు. ఈ ఏడు నుంచి జాతీయ బ్యాంకుల హోదాలో అన్నిరకాల రుణా లు మంజూరు చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రవీంద్రనాద్‌రెడ్డి, వంశీ, పృద్విలతో పాటు ఖాతాదారులు పాల్గొన్నారు.

పండుగలు మతసామరస్యంగా చేసుకోండి



మత పెద్దలతో మాట్లాడుతున్న తహశీల్దార్, ఎంపీడీవోలు

ఓబులవారిపల్లె : వినాయకచవితి, బక్రీదు పండుగలను హిందూ ముస్లింలు మత సామరస్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని తహశీల్దార్ నరసింహులు సూచించారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో హిందూ, ముస్లిం సోదరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి సాంప్రదాయాలలో వారి పండుగలను నిర్వహించుకోవాలని మత విద్వేషాలు ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ హిందూ ముస్లింలతో సమావేశం ఏర్పాటు చేసి విషయాన్ని తెలియజేశారు. ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, హిందువులు, ముస్లింలు పాల్గొన్నారు.

కోడూరులో వర్షం

రైల్వేకోడూరు: మండలంలో శనివారం ఒకమోస్తారు వర్షం కురిసింది. దీంతో ప్రధానదారిలో వర్షంనీరు ప్రవహించడంతో పాదచారులు ఇక్కట్లుపడ్డారు. పలువ్యాపారదుకాణాల్లో నీరువచ్చిందని వ్యాపారులు ఆందోళనపడ్డారు.

పెనగలూరులో: పెనగలూరు మండలంలో శనివారం రాత్రి 8గంటల ప్రాంతంలో ఓ మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఆకాశంలో మేఘాలు ఏర్పడుతూ.. పోతూ.. వస్తున్నప్పటికీ సాయంత్రం వేళ చల్లగాలులతో మోస్తారు చినుకులు పడ్డాయి.

గ్రామీణ తపాల ఉద్యోగులను రెగ్యులర్‌చేయాలి



ర్యాలీనిర్వహిస్తున్న గ్రామీణ తపాల సేవకులు

రైల్వేకోడూరు: గ్రామీణతపాల సేవకులను రెగ్యులర్ చేయాలని, 7వపే కమిషన్ వెంటనే అమలు చేయాలని కోడూరు జీడీఎస్ గ్రామీణతపాల సేవకులు శ్రీనువాసులు, మహేష్ చంద్ర, హరినాధ్, లక్ష్మీనారాయణ, మురళీలు డిమాండుచేశారు. ఆలిఇండియా గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం డిమాండ్లు అమలుచేయాలని ర్యాలీ నిర్వహించారు. చేపట్టిన నిరవధిక సమ్మె నాల్గోవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలేష్‌చంద్ర కమిటీ ఏఐజీడీ ఎస్‌వీ సవరణలతో కూడిన సిఫార్సులను వెంటనే అమలుచేయాలని కోరారు. టార్గెట్ పేరుతో జడీడీయస్‌లను బలవంతంగా చేయడం మానసికంగా వేధించడమేనని ఆందోళన వ్యక్తంచేశారు. డిమాండ్లు అమలు చేయకపోతే మాత్రం ఉద్యమాలు ఉధృతంచేస్తామని హెచ్చరించారు.

పేదలకు అన్నదానం

రైల్వేకోడూరు: రైల్వేస్టేషన్‌రూటులో రాష్ట్రకాపునాడు ప్రచారకార్యదర్శి నాగిశెట్టిహరిహరనాధ్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు అన్నదానం చేశారు. ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు కొండేటిచలపతి తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థినికి గోల్డ్‌మెడల్



విద్యార్థిని అమృతను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

రైల్వేకోడూరు: సొసైటీఫర్ అడ్వాన్సుమెంట్ సైన్స్ అండ్ టెక్నాలజి (ఎస్ఏఎస్‌టీ)మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో కోడూరులోని గౌరిశంకర్‌స్కూలుకు చెందిన విద్యార్థిని కె.అమృత గోల్డ్ మెడల్ సాధించింది. శనివారం స్కూలు కరస్పాండెంట్ గోపీనాధ్ మాట్లాడుతూ 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాస్థాయిలో గత ఫిబ్రవరినెలలో జరిగిన మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో స్కూలు గోల్డ్ మెడల్ సాధించిందని ఆయన తెలిపారు. విద్యార్థినికి గోల్డ్‌మెడల్‌తోపాటు, సర్టిఫికేట్, షీల్డు తదితరాలను బహూకరించారని తెలిపారు. విద్యార్థిని అమృతను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో హెడ్‌మిసెస్ టీ.మాధవి, ఐఐటీటీచర్ ఎం.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓబిలిలో ఘనంగా గంధోత్సవం



పెనగలూరు : ఓబిలి చెయ్యేటి ఒడ్డున గల పీరుపాపాబీ దర్గా ప్రాంగణంలో శనివారం పీరు పాపాబీ గంధోత్సవం వైభవంగా జరిగింది. ఎంపీపీ ఇర్షాద్‌బేగం కుటుంబ సభ్యులు హబీబుల్లా, అమీర్‌ఖాన్ దర్గాకు పూలఛాదర్‌ను సమర్పించారు. ఇదిఇలా ఉండగా దర్గాప్రాంగణంలో పకీరులు వాయించిన చిన్న డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. దర్గా అధ్యక్షుడు సలీం, గ్రామపెద్దలు పేర్కొన్నారు.

ప్రశాంతంగా మహిళా స్వీపర్ పోస్టుల ఇంటర్వ్యూలు



స్వీపర్ పోస్టులకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు, ఇంటర్వ్యూలకు హాజరైన మహిళలు

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో స్వీపర్‌పోస్టుల నియామకానికి సంబంధించి శనివారం టీటీడీ అధికారులు ఇంటర్వ్యూలు ప్రశాంతంగా నిర్వహించారు. ఆలయంలో ప్రస్తుతం 8మంది మహిళా స్వీపర్‌లు పనిచేస్తున్నారు. మరో 7మంది స్వీపర్లు అవసరమని టీటీడీ అధికారులు కొత్తపోస్టుల నియామకానికి దరఖాస్తులకు ఆహ్వానించారు. దీంతో 31మంది మహిళలు దరఖాస్తులు చేసుకున్నారు. వారు శనివారం టీటీడీ సెంట్రల్ ఔట్‌సోర్సింగ్ డిప్యూటీ ఈవో ఆర్.విజయ్‌కుమార్, హెల్త్ యూనివర్సిటీ అధికారి అమర్‌నాద్‌రెడ్డి, టీటీడీ డిప్యూటీ ఈవో సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం వారికి కోవెల పరిసరాల పరిశుభ్రత పనులను చేయించి పరిశీలించారు. త్వరలో స్వీపర్ల ఎంపిక చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు నాగరాజు, ఏఈవో శంకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మోదుగుల ఆధ్వర్యంలో

పెంచలకోన మహాపాదయాత్ర ప్రారంభం



పెంచలకోన మహాపాదయాత్రలో మోదుగుల పెంచలయ్య

రాజంపేట : శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ విద్యాసంస్థల అధినేత కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య ఆధ్వర్యంలో శనివారం ఉదయం పెంచలకోన మహాపాదయాత్ర ప్రారంభమైంది. తెల్లవారుజామునే ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. మోదుగుల పెంచలయ్య వెంట అనేక మంది పెంచలకోన పాదయాత్రకు వెళ్ళారు. ఈ సందర్భంగా మోదుగుల పెంచలయ్యను గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ, అజయ్‌బాబు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోదుగుల మాట్లాడుతూ ఈ పాదయాత్ర తాళ్ళపాక, హత్యరాల, బెస్తపల్లె, చక్రంపేట, చిట్వేలి, రాజుకుంట, రాపూరు ద్వారా పెంచలకోనకు సాగుతుందన్నారు. ప్రతి ఏడాది 17సంవత్సరాలుగా వంద రోజులు దీక్ష నిర్వహిస్తూ ఈ పాదయాత్ర చేయడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. లోకకల్యాణం కోసం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుకుంటూ ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పెంచలకోన నృసింహస్వామిపై తమకు ఎంతో విశ్వాసం ఉందని, ఆయన కృపవల్లే తాము ఉన్నత స్థాయికి చేరుకున్నామని, అందువల్లే ఈ పాదయాత్ర ప్రతిఏడాది నిర్వహిస్తున్నామని తెలిపారు.

సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన అవసరం



మాట్లాడుతున్న గెస్ట్‌లెక్చరర్ విక్రమ్‌కుమార్, సదస్సుకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులు

రాజంపేట : నిత్యజీవితంలోని, విద్యాపరంగా శాస్త్ర సాంకేతిక అంశాలను అర్థం చేసుకోవడంలో విద్యార్థులు తగు శ్రద్ధ చూపాలని వక్తలు పేర్కొన్నారు. శనివారం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మ్యాథమెటిక్స్ విభాగంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమనిటీస్ అండ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఫన్ విత్ మ్యాథమెటిక్స్ అనే అంశంపై హైదరాబాద్‌కు చెందిన సైన్స్ ప్రమోటర్ విక్రమ్‌కుమార్ గెస్ట్ లెక్చరర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చిక్కు సమస్యలను ఇచ్చి వాటిని ఎలా సులభంగా జవాబు సాధించాలో వివరణాత్మకంగా సోదాహరణలతో వివరించారు. విద్యార్థులకు ఆసక్తిరేకెత్తించేలా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎస్ఎంవీ నారాయణ, కో-ఆర్డినేటర్ ఎంసీ రాజు, కో-ఆర్డినేటర్ అబ్దుల్‌రహీం, విభాగాధిపతి డాక్టర్ బాలనాగేంద్రప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

రాజంపేట : రాజంపేట మండల పరిధిలోని ఊటుకూరు గ్రామ పంచాయతీలో గల వెంకటరాజంపేటలో శ్రీవేంకటేశ్వరస్వామి సమేత బీబీ నాంచారమ్మ, పద్మావతమ్మల కల్యాణోత్సవం కన్నులపండుగగా శనివారం జరిగింది. ప్రతి సంవత్సరంలాగానే శ్రావణ మాసంలో శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహించడం జరుగుతున్నదని గ్రామపెద్దలు తెలిపారు. ముందుగా వేదపండితులచే శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, మంగళధారణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కల్యాణ మహోత్సవానికి వెంకటరాజంపేట గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో హాజరైయ్యారు. గ్రామస్తులంతా ఒక్కటై స్వామి వారికి కల్యాణం గావించి అనంతరం తీర్థప్రసాదాలను అందించి రాత్రి సమయంలో గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

సిద్దవటం : వినాయకచవితి, బక్రీదు పండుగలకు ప్రశాంతంగా జరుపుకోవాలని తహశీల్దార్ మహబూబ్‌చాంద్ సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో శనివారం మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వినాయక చవితి సందర్భంగా పెన్నానది వది వద్ద లైట్లు, బోట్లు, పారిశుద్యం, బారీకేట్లు, క్రేను, ఆయా శాఖాధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. అలాగే సెప్టెంబర్ 2వ తేదీన జరగబోవు బక్రీదు పండుగకు ముస్లిం సోదరులకు ఈద్గా వద్ద నమాజు చేసుకునేందుకు, ఏర్పాట్లుచేయాలన్నారు. ఎస్ఐ అరుణ్‌రెడ్డి మాట్లాడుతూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

శనిత్రయోదశి ప్రత్యేక పూజలు

సిద్దవటం : కడప-చెన్నై ప్రధాన రహదారి పక్కన కనుములోపల్లె సమీపంలో శ్రీ మందగిరి శనేశ్వరస్వామి ఆలయంలో శనివారం తైలాభిషేకం పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శనిత్రయోదశిని పురస్కరించుకొని కడప, రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం, బద్వేలు మరికొన్ని ప్రాంతాల నుంచి భక్తులు భారీగా పాల్గొని శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. క్రమంగా భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో శనేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పూజారులు స్వామి వారికి కలశపూజ, క్షీరాభిషేకం, స్వస్తివాచనం, అర్చనలు, అలంకరణ నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు.

రామయ్యను దర్శించుకున్న ఎండీ విట్టల్

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని శనివారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విట్టల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అర్చకులు ఘనంగా స్వాగతంపలికారు. అనంతరం ఆయన ఏకశిలా రామున్ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రధాన అర్చకులు వీణారాఘవాచార్యుల ద్వారా ఆలయ విశిష్టతను తెలుసుకొని శిల్పసంపదను వీక్షించారు. వీరి వెంట సోషల్ వెల్ఫేర్ ఈఈ జనార్ధన్ రెడ్డితో పాటు పలువురు సోషల్‌వెల్ఫేర్‌అధికారులు ఉన్నారు.

ముగ్గురు తమిళ కూలీల అరెస్ట్

సిద్దవటం : సిద్దవటం అటవీ శాఖాధికారులు ఎర్రచందనం కేసులో శనివారం ముగ్గురు తమిళ కూలీలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సిద్దవటం రేంజ్‌లోని ఉప్పుగుంటల ప్రదేశంలో తమిళ కూలీలు కొందరు ఎర్రచందన అక్రమ రవాణాకు పాల్పడగా సిద్దటం అటవీ శాఖాధికారులు దాడులు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. కొంత మంది పరారయ్యారని డిప్యూటీ అటవీ క్షేత్రాధికారి పరుశురాముడు తెలిపారు. ఘటన స్థలం వద్ద 16ఎర్రచందనం దుంగలు లభ్యమైయ్యాయి. అవి స్వాధీనం చేసుకొని సిద్దవటంఅటవీ శాఖా కార్యాలయానికి తరలించామన్నారు. పట్టుబడిన వారిలో చెన్నై రాష్ట్రం విలుపురం జిల్లా విలుపత్త గ్రామానికి చెందిన కిసన్ విజయ్‌కుమార్, రామాన్ మణి, వండవల్లైరవిని అరెస్ట్ చేసి తహశీల్దార్ మహబూబ్‌చాంద్ వద్ద హాజరుపరిచామని ఆయన పేర్కొన్నారు. అనంతరం రిమాండ్‌కు ఆదేశించడంతో వారిని కడప సబ్‌జైల్‌కు హాజరుపరిచామని ఆయన తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు

సిద్దవటం : కడప-చెన్నై హైవే క్యాడర్ ఎస్ఐకు విధులకు ఆటంకపరిచిన ట్రాక్టర్ యజమాని నాగిరెడ్డిపల్లె వెంకటసుబ్బారెడ్డిపై కేసు నమోదు చేశామని సిద్దవటం ఎస్ఐ అరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. బాకరాపేట చెక్‌పోస్టు వద్ద శనివారం హైవే హోదా ఎస్ఐ రామాంజనేయులు వాహనాలు తనిఖీ చేపట్టారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణించిన ట్రాక్టర్ డ్రైవర్లకు ఎస్ఐ జరిమానావిధించారని దీంతో చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్‌యజమాని వెంకటసుబ్బారెడ్డి ఎస్ఐతో తీవ్రంగా వాగ్యువాదానికి దిగి విధులకు ఆటంకం కలిగించారని అతనిపై కేసు నమోదుచేశామని ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యాక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రాణించాలి



అండర్-14 జిల్లా ఫుట్‌బాల్ జట్టుతో ఒలంపిక్ అడ్‌హక్ కమిటీ చైర్మన్ తోటక్రిష్ణ తదితరులు

కడప, స్పోర్ట్స్ : ఈనెల 21 నుంచి 23వరకు అనంతపురం జిల్లాలోని ఆర్‌డీటీలో జరుగు రాష్ట్రస్థాయిలో ఫుట్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలని జిల్లా ఒలంపిక్ అడ్‌హక్ కమిటీ చైర్మన్ తోటక్రిష్ణ, క్రీడాపాఠశాల ప్రత్యేకాధికారి నటరాజరావు సూచించారు. శనివారం నగర శివారులోని క్రీడాపాఠశాలలో జిల్లా జట్టు ఎంపికకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల11న ప్రాబబుల్స్ ఎంపిక చేసిన అనంతరం 13 నుంచి 19 వరకు క్రీడాపాఠశాలలో శిక్షణ శిబిరంలో చక్కటి ప్రతిభకనబరచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. అనంతరం జిల్లా జట్టును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మహబూబ్‌హుసేన్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ మైకేల్ డానియేల్ ప్రతాప్, కోచ్ అనీల్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

అండర్-14 జిల్లా ఫుట్‌బాల్ జట్టు...

ఎం.జగదీష్, ఎస్‌ఎండీ యాసిన్ , బి.బాలాజీ, నాగేశ్వరరెడ్డి, ఎస్‌ఎండీ రఫీ, రాఘవేంద్ర, పూజిత, వెంకటశివ, సాయిజస్వంత్ , మహేష్, జగదీష్, బన్ని, బాష, పరమేశ్వరరెడ్డి, సాయిరామ్, కొండారెడ్డి, రాజేష్, మనోజ్‌కుమార్‌రెడ్డి, రామమూర్తిరెడ్డి, ధనుంజయరెడ్డి.

ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

కడప, ఐటిఐ సర్కిల్ : జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థిలులను దృష్టిలో ఉంచుకొని సీజన్ ప్రారంభంలో సాగుచేసిన పంటలను రక్షించుకోవడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయశాఖ అధికారుల మీద ఉందని వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కరుణాసాగర్ పేర్కొన్నారు. రాయచోటి రోడ్డులోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శనివారం జరిగిన శిక్షణ , సందర్శన కార్యక్రమంలోని ఏడీఏల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డీడీఏ విజయభారతి , 12 డివజన్ల ఏడీఏలు పాల్గొన్నారు.

త్వరలో ఆల్ట్రా తెలుగు వెలుగు బస్సుసర్వీసులు

ఆర్టీసీ ఆర్‌ఎం చెంగల్‌రెడ్డి

కడప, వినాయకనగర్ : ఏపీఎస్‌ఆర్టీసీ రాష్ట్రంలోనే మొదటిసారిగా జిల్లాలో ప్రయోగాత్మకంగా త్వరలో ఆల్ట్రా తెలుగువెలుగు బస్సు సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు కడప రీజియన్ రీజనల్ మేనేజర్ చెంగల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఛాంబరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్టీసీ యాజమాన్యం కడప రీజియన్ పరిధిలో కడప నుంచి రాజంపేటకు ఆల్ట్రా తెలుగు వెలుగు బస్సు సర్వీసు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ ప్రయోగం విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా ఈ సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. ఈ బస్సులో ఎక్స్‌ప్రెస్ కంటే తక్కువ, పల్లెవెలుగు కంటే ఎక్కువ ఛార్జీ వసూలు చేస్తారన్నారు. జిల్లాలో వనితకార్డు, క్యాట్‌కార్డు జారీకి పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 17 నుంచి 31వరకు పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి ఈ వనితకార్డు పొంది ఆర్టీసీ బస్సులో పది శాతం రాయితీతో పొందవచ్చన్నారు. ఒక్కో కుటుంబం రూ.వంద చెల్లించి వనితకార్డు పొందవచ్చన్నారు. కుటుంబంలోని మిగిలిన సభ్యులకు వేరువేరుగా వనితాకార్డు కావాలంటే రూ.20లు చెల్లించి పొందవచ్చన్నారు. ఈ కార్డు పరిమితి రెండేళ్లు వుంటుందన్నారు. క్యాట్‌కార్డు కావాలంటే రూ.250లు చెల్లించాల్సి వుంటుందని ఈ కార్డు పేదలు, ధనికులు అందరూ పొందవచ్చన్నారు.

వినాయకచవితికి ప్రత్యేక బస్సులు...

వినాయకచవితి పండుగను పురస్కరించుకొని ఈనెల 24తేదీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. మొత్తం 46 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు.

శబరిమలైకు కొత్తబస్సులు...

అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే శబరిమలై భక్తుల కోసం ఈ ఏడాది కొత్త బస్సు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన భక్తులు సమీపంలోని డిపోమేనేజర్లను కలిసి బస్సులు తీసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో విద్యుత్ బిల్లుల వసూలు

కడప, అర్బన్ : ఆదివారం సెలవు దినం అయినప్పటికీ జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం బిల్లుల వసూలు కేంద్రాలు యథాతథంగా పని చేస్తాయని ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శివప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు.

'అధికారులు పల్లె నిద్ర చేయాలి'

కడప, కోటిరెడ్డిసర్కిల్ : అధికారులు పల్లెనిద్ర చేసి వాస్తవాలుతెలుసుకొని ప్రజలకు మరింత సేవలందించవచ్చనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టిందని కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి పల్లెనిద్ర కార్యక్రమం అమలుపై జిల్లా అధికారులతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో సీపీవో తిప్పేస్వామి, ఆర్డీవోలు చినరాముడు, దేవేంద్రరెడ్డి, వీరబ్రహ్మం, అగ్రికల్చర్ జేడీ ఠాగూర్‌నాయక్, డీపీవో సుబ్రహ్మణ్యం, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారం బ్యాగును బాధితులకు అప్పగించిన ఆటోడ్రైవర్

కడప, క్రైం : రోడ్డుపై రూపాయి దొరికితేనే జేబులో వేసుకునే ఈ రోజుల్లో తన ఆటోలో ఎనిమిదిన్నర తులాల బంగారం వున్న బ్యాగును పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు ఓ ఆటో డ్రైవర్. వేంపల్లికి చెందిన మహమ్మద్‌బాష శుక్రవారం కుటుంబ సమేతంగా కడప సాయిపేటలోని అత్తగారింటికి వచ్చాడు. పాతబస్టాండులో బస్సు దిగి లగేజీతో ఆటోలో వెళ్లారు. సాయిపేటకు వెళ్లగానే బంగారంవున్న బ్యాగును ఆటోలోనే మరచిపోయి దిగి వెళ్లిపోయారు. ఆటో డ్రైవర్ కూడా చూసుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. బాధితుడు టూటౌన్ ఎస్‌ఐ రుషేంద్రబాబుకు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం సాయంత్రం ఆటోడ్రైవర్ ఎవరో తన ఆటోలో బంగారం నగలు వున్న బ్యాగును మరచిపోయారంటూ పోలీసులకు ఆ బ్యాగును అప్పగించారు. శనివారం కడప డీఎస్పీ షేక్ మాసుమ్‌బాష ఆటోడ్రైవర్ అంజినాయక్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, టూటౌన్ ఎస్‌ఐ రుషేంద్రబాబు, తాలూకా ఎస్‌ఐ రాజరాజేశ్వరరెడ్డి ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, వినాయకనగర్ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితుల సకాలంలో న్యాయం జరిగేట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.బాబూరావునాయుడు పేర్కొన్నారు. శనివారం స్థాయి విజిలెన్స్ పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 194 కేసులు పెండింగ్‌లో వున్నాయని వాటిని త్వరితగతిన విచారణ పూర్తి చేసి పరిష్కరించాలన్నారు. అందులో కడప సబ్‌డివిజన్ స్థాయిలో 69 కేసులు, పులివెందులలో 19, ప్రొద్దుటూరులో 34, జమ్మలమడుగులో 15, రాజంపేటలో 26, మైదుకూరు సబ్‌డివిజన్ లో 31 కేసులు పెండింగ్‌లో వున్నాయన్నారు. 23 కేసులకు సంబంధించి ఉపశమనంగా ఇప్పటి వరకు 16లక్షల 57వేల 500 రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎస్పీ బాబూజీ అట్టాడ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పోలీసుశాఖ అందరికీ అందుబాటులో వుండి కోర్టులో పెండింగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీ సభ్యుడు శివారెడ్డి మాట్లాడుతూ చెన్నూరు మండలంలో చేపలు పట్టే యానాదులపై ఎర్రచందనం కేసులు పెట్టారని దాన్ని తప్పుడు కేసుగా గుర్తించాలన్నారు. మైలవరం పోలీసు స్టేషన్ పరిధిలోని బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. రామాపురం రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్మాణాలు ఆగిపోయాయని విద్యార్థులకు సరిపడే సౌకర్యాలు, వసతులు కల్పించే విధంగా నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఇందుకు ఎస్పీ స్పందిస్తూ స్టేషన్ వారీగా వున్న కేసులను పరిశీలించి వాస్తవాలు గుర్తించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీ సభ్యులు డి.శ్రీనివాసులు, వేణుగోపాల్‌నాయక్ మాట్లాడుతూ చిన్నచౌకు పోలీసు స్టేషన్ పరిధిలో బాధితుడిపై జరిగిన దాడికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకుండా సాధారణ కేసుగా నమోదు చేసినట్లు ఎస్పీ దృష్టికి తెచ్చారు. చాలా మంది ఎస్టీలకు రేషన్ , ఆధార్‌కార్డులు లేవని మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి గతంలో జరిగిన కమిటీ సమావేశపు మినిట్స్‌పై తీసుకున్న చర్యలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జేసీ-2 శివారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సుబ్బారావు, కడప, జమ్మలమడుగు, రాజంపేట ఆర్డీవోలు చినరాముడు, దేవేంద్రరెడ్డి, వీరబ్రహ్మం, గిరిజన సంక్షేమ అధికారి లలితాభాయి, డీఈవో శైలజ, డీఎంహెచ్‌వో రామిరెడ్డి, ఎస్‌డీపీవోలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. శనివారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

● **రూ.300 దర్శనం టిక్కెట్లు**

ఆగస్టు 28న 80, 29న 1236, 30న 1250, 31న 560, సెప్టెంబర్ 1న 800 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

● **రూ.50 రూములు**

ఆగస్టు 24న 20 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.100 రూములు**

సెప్టెంబర్ 19న 56, 20న 18, అక్టోబర్ 9న 23, 10న 68, 11న 53 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.500 రూములు**

సెప్టెంబర్ 19న 33, అక్టోబర్ 9న 19, 10న 16, 11న 39, 12న 44 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.200 రూములు (శ్రీనివాసం) తిరుపతిలో**

ఆగస్టు 24న 9, సెప్టెంబర్ 6న 7, 13న 26, 14న 5, 18న 39 గదులు ఖాళీగా ఉన్నాయి.

● టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.


టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

● ప్రతి మంగళవారం సెలవు

● సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

గమనిక : ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్ కార్డు, ఓటర్‌కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

గండికి పోటెత్తిన భక్తులు



భక్తులతో కిటకిటలాడుతున్న గండి క్షేత్రం



అంజన్న దర్శనానికి క్యూలో బారులు తీరిన భక్తులు



ప్రత్యేకాలంకారంలో గండి అంజన్న

చక్రాయపేట: శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా చివరి శ్రావణ శనివారం గండి క్షేత్రం భక్తులతో పోటెత్తింది. క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. అంజన్న దర్శనానికి నాలుగైదు గంటలు పట్టింది. సర్వదర్శనం, వీఐపీ, రూ.50 దర్శనాలు ఐదు గంటల సమయం పట్టింది. కేరళవాయిద్య బృందాలు ఆకట్టుకున్నాయి. ఈ ఏడాది ప్రత్యేకించి కేరళ నుంచి వాయిద్య బృందాలను రప్పించారు. టికెట్ల వలన ఆదాయం దాదాపు రూ.10 లక్షలకు పైగానే ఉన్నట్లు సమాచారం. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లు కిటకిటలాడాయి. సహాయ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఛైర్మన్ వడ్లకుంట రాజారావు, దేవాదాయశాఖ సూపరింటెండెంట్ వెంకటసుబ్బయ్య, పాలక మండలి సభ్యులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. పోటెత్తిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో శ్రావణ మాసోత్సవాలు ఘనంగా ముగిశాయి. రాత్రి గ్రామోత్సవం ఉండడంతో పాపాఘ్ని నది భక్తులతో నిండిపోయింది. పూజారులు కేసరి, రాజారమేష్ వేకువనే స్వామి వారికి అభిషేకాది పూజలు చేసి తోమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. గర్భాలయాన్ని పూలతో పాటు చీనీకాయలతో అలంకరించారు.

సుమారు 45 వేల మందికి అన్నదానం

చివరి శ్రావణ శనివారం కావడంతో గండికి లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చారు. ఇందుకూరు నాగార్జునరెడ్డి 10 వేల మందికి, వేంపల్లె చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి 10 వేల మందికి, వేంపల్లెకు చెందిన శ్రీఆంజనేయ ట్రస్ట్ 10 వేల మందికి, ఆర్యవైశ్య అన్నదాన సత్రం వారు 10 వేల మందికి, ప్రొద్దుటూరు ఆర్యవైశ్యులు 5 వేల మందికి ఆకలి తీర్చారు.

ఉచిత బస్సు సేవ : భక్తుల సౌకర్యార్థం గండి అంజన్న సన్నిధి వరకు వేంపల్లె చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, నారాయణ హైస్కూల్ కరస్పాండెంట్ నారాయణరెడ్డి సహకారంతో భక్తులకు ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. దాదాపు ఆరు బస్సులతో వీరన్నగట్టుపల్లె నుంచి గండికి, అద్దాలమర్రి కాజ్‌వే నుంచి గండికి ఉచిత సర్వీసు కొనసాగించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఏసీ గురుప్రసాద్, ఛైర్మన్ రాజారావు ఈ ఏర్పాటు చేయడంతో ఎందరో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

భజనలు, సేవలు : చెక్కభజన, హరికథా కాలక్షేపాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా విద్యుత్ అలంకరణలు గావించారు. భారీగా వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు సీఐ రామకృష్ణుడు, ఎస్ఐ గోవిందరెడ్డి, లింగాల, లక్కిరెడ్డిపల్లె, చక్రాయపేట ఎస్ఐ సహా దాదాపు 200 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

అంజన్న సేవ చేసేందుకు ట్రిపుల్‌ఐటీ నుంచి 200 మంది, వేంపల్లెకు చెందిన అంజన్న సేవకులు అంజన్ కుమార్ ఆధ్వర్యంలో 100 మందిని ఏర్పాటు చేశారు. శ్రావణ మాసోత్సవాలు ఈ ఏడాది ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు సుబ్బరాయుడు, వెంకటస్వామి, అంజన్ రెడ్డి, పట్టెం అశోక్, భాస్కర్, కుళాయప్ప, శివశంకర్‌రెడ్డి, పసుపులేటి బాబు తదితరులు హాజరయ్యారు.

కడప ఎయిర్‌పోర్టులో సీఎం

కడప, సెవెన్‌రోడ్స్ : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం తిరుపతి నుంచి నంద్యాలకు వెళుతూ కడప ఎయిర్‌పోర్టులో దిగారు. ప్రత్యేక విమానంలో తిరుపతి నుంచి ఆయన ఉదయం 9.30 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ అట్టాడ బాబూజీ, ఇతర అధికారులు, మాజీ ఎమ్మెల్సీ పుత్తానరసింహారెడ్డి, టీటీడీ పాలక మండలి సభ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా తదితరులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కడప నేతలతో కాసేపు మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి వెళుతున్నారా అని ప్రశ్నించగా బయలుదేరుతున్నామని నేతలు చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి 9.45 గంటలకు హెలికాప్టర్‌లో నంద్యాలకు బయలుదేరి వెళ్ళారు.



సీఎం చంద్రబాబును కలిసి వస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు, పుత్తా నరసింహారెడ్డి, హరిప్రసాద్ తదితరులు

డాక్టర్ శ్రీనివాసరాజుకు అమెరికన్ ఫెలోషిప్

నెల్లూరు (వైద్యం) : నెల్లూరులోని కిమ్స్ ఆసుపత్రి గుండె వైద్య నిపుణుడు సీఎస్ శ్రీనివాసరాజును అత్యంత ప్రతిష్టాత్మకమైన అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ ఫెలోషిప్‌నకు ఎంపిక చేశారు. అమెరికాలోని ఓర్లాండ్ ఎఫ్ఎల్ పట్టణంలో వచ్చే ఏడాది మార్చి 12వ తేదీ ఈ ఫెలోషిప్‌ను ప్రదానం చేస్తారు. ఫెలో ఆఫ్ ది అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ 67వ వార్షిక సైంటిఫిక్ సదస్సులో దీనిని అందజేస్తారు. 18 సంవత్సరాలుగా కిమ్స్ ఆసుపత్రిలో చీఫ్ ఇన్టర్వెన్షనల్ కార్డియాలజిస్టుగా, కార్డియాలజీ విభాగాధిపతిగా డాక్టర్ శ్రీనివాసరాజు వైద్యసేవలు అందిస్తున్నారు. ఆయనను అమెరికన్ ఫెలోషిప్‌నకు ఎంపిక చేయడంపై ఆసుపత్రి వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుండె వైద్య చికిత్సల్లో అత్యుత్తమ సేవలు అందించినందుకు ఈ అవార్డును అందిస్తున్నట్లు అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ ప్రకటించింది. కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరినాయుడు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు తదితరులు డాక్టర్ శ్రీనివాసరాజుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



నేడు ఓపెన్‌స్కూల్‌పై అవగాహన సదస్సు

జమ్మలమడుగు: విజ్ఞాన్ ఓపెన్ స్కూల్ జమ్మలమడుగు వారి ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్‌పై జిల్లాస్థాయి అవగాహన సదస్సు ఎంపీడీవో కార్యాలయం వద్దగల ఎస్ఎస్ఆర్ యాదవ్ స్కూలులో ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు కో ఆర్డినేటర్ బి.చంద్రమౌళి తెలిపారు. శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర సమన్వయకర్త వెంకటేశ్వరరావు, కడప జిల్లా సమన్వయకర్త ఉలసాల రామసుబ్బన్న హాజరవుతారన్నారు. నియత పాఠశాలలో చదువుకునే అవకాశం లేని విద్యార్థినీ విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, గృహిణిలు, డ్రైవర్లు, వృత్తి వ్యాపార రంగంలో ఉన్నరు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘ సభ్యులు సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ప్రతిఒక్కరూ చెట్లను పెంచాలి


పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ కొండారెడ్డి, అటవీశాఖ అధికారులు

దువ్వూరు: వాతావరణ సమతుల్యం కోసం ప్రతిఒక్కరూ చెట్లను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తుమ్మల వెంకటకొండారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా గుడిపాడు గ్రామంలోని జడ్పీ హైస్కూలులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం ఆవశ్యకతపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, చెట్లు లేని ఊరు పిల్లలు లేని ఇళ్లు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల మైదానంలో అటవీశాఖ అధికారి చిన్నరాయుడు, ప్రధానోపాధ్యాయుడు యల్లారెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు బీట్ అధికారి హరినాథ్‌రాజు, పద్మనాగయ్య, మాబూ, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇళ్లు నిర్మిస్తున్నారంటూ ఫిర్యాదు


అక్రమ కట్టడం అని ఆరోపిస్తున్న ఇల్లు ఇదే

మైదుకూరురూరల్: నంద్యాలంపేట రెవెన్యూ పొలంలో బసవాపురం టోల్‌ప్లాజా వద్దనున్న మాదిగల ఇనాం భూమి సర్వే నెంబర్ 839-5-19లో ఐదు ఎకరాల పంతొమ్మిది సెంట్ల భూమిలో జాండ్లవరం గ్రామానికి చెందిన మీసాల సుబ్బయ్య అనే వ్యక్తి అక్రమంగా ఇళ్లను నిర్మిస్తున్నాడని జాండ్లవరం వీఆర్ఓ కాలనీకి చెందిన సంబటూరు సంటెయ్య, సంబటూరు శిఖామణి, చెప్పలి చెంద్రాయుడు, బసంటూరు శ్యామసుందర్ తదితరులు శనివారం తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి సమాచారాన్ని వెంటనే తెలపాల్సిందిగా ఆయన వీఆర్ఓను ఆదేశించాడు. అక్రమ కట్టడం నిలిపి వేయాలంటూ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు.

కలకడలో హత్యకు గురైన వ్యక్తి

పోరుమామిళ్ల వాసిగా గుర్తింపు

పోరుమామిళ్ల: చిత్తూరు జిల్లా హంద్రీనీవా కెనాల్ పోతువారిపల్లె సమీపంలో ఈ నెల 1వ తేదీన హత్యకు గురైన వ్యక్తి పోరుమామిళ్ల ప్రాంతానికి చెంది, బ్రహ్మంగారిమఠంలో తెలుగుగంగ కార్యాలయంలో ఉద్యోగి ప్రభాకర్‌గా గుర్తించినట్లు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. ఈ నెల 2న చిత్తూరు జిల్లా కలకడ పోలీసులకు లభ్యమైన శవం వద్ద పోరుమామిళ్ల నుంచి జులై 31న తిరుపతికి టిక్కెట్ తీసుకున్నట్లు ఆనవాళ్లు కనుగొన్నారు. ఈ విషయం అక్కడి పోలీసులు పోరుమామిళ్ల పోలీసులకు తెలుపడంతో స్థానిక పోలీసు అధికారులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో జ్యోతి అనే మహిళ తన భర్త ప్రభాకర్ గత నెల 31న మధ్యాహ్నం కుమార్తెను తిరుపతిలోని కళాశాలలో చేర్పించేందుకు వెళ్లాడని అప్పటి నుంచి ఇంటికి రాలేదని పోరుమామిళ్ల ఎస్ఐకు తెలిపింది. ఆమె



కలకడ ప్రాంతంలో హత్యకు గురైన ప్రభాకర్, ప్రభాకర్ (ఫైల్ ఫొటో)

చెప్పిన ఆధారాలు, ఆనవాళ్లు బట్టి కలకడ ప్రాంతంలో పోతువారిపల్లె సమీపంలో హత్యకు గురైన వ్యక్తికి సంబంధించిన ఆనవాళ్లు అక్కడి పోలీసులకు తెలుపడంతో హత్యకు గురైన వ్యక్తి ప్రభాకర్‌గా గుర్తించారు. ఈ విషయాన్ని పోలీసులు అతని కుటుంబ సభ్యులకు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రభాకర్ కుటుంబీకులు దుఃఖ సాగరంతో కలకడ పోలీసులను కలిసి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు వెళ్లారని ఎస్ఐ పెద్దఓబన్న తెలిపారు.

అటవీ సంపదను పరిరక్షించుకుందాం

- వనం మనం మహోత్సవంలో సెక్షన్ అధికారి గుర్రప్ప



మొక్కలు నాటుతున్న సెక్షన్ అధికారి గుర్రప్ప, విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఖాజీపేట: అటవీ సంపదను పరిరక్షించుకొంటే మానవుడి మనుగడ సాధ్యమవుతుందని, కొందరు స్వార్థంతో అటవీ సంపదను కొల్లగొడుతున్నారని వారిని క్షమించరాదని అటవీశాఖ సెక్షన్ అధికారి గుర్రప్ప పేర్కొన్నారు. మండల పరిధిలోని అప్పనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో వనం-మనం మహోత్సవం సందర్భంగా శనివారం మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే విడివిడిగా మొక్కలు నాటాలన్నారు. చెట్లులేని జీవితం ఊహించుకోలేమన్నారు. ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటాలని, అడవులను పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది అనంతరావు, ఖాజావల్లి, గురు చరణ్‌తో పాటు ప్రధానోపాధ్యాయుడు జాన్, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య నెహ్రూ యువకేంద్రం వాలంటర్స్ విష్ణువర్దన్, ఉపేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరసిద్ధి వినాయక వార్షికోత్సవం



పూజలందుకుంటున్న వరసిద్ధి వినాయకుడు, హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

దువ్వూరు: మండల కేంద్రమైన దువ్వూరులో కేసీ కాలువ గట్టుపై వెలసిన శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో శనివారం ఘనంగా ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక విగ్రహానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల సమక్షంలో హోమాన్ని నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వరసిద్ధి వినాయక విగ్రహంతో దువ్వూరులో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రతిఒక్కరూ మొక్కలను బాధ్యతగా నాటండి

మైదుకూరురూరల్: ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలను తప్పనిసరిగా ఒక బాధ్యతగా నాటాలని వనిపెంట ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి ఎల్.త్యాగరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బాలచెన్నయ్యలు పేర్కొన్నారు. మండలంలోని వనిపెంట గ్రామంలో శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ఉర్దూ పాఠశాల విద్యార్థులతో కలిసి వనిపెంట అటవీశాఖ అధికారులు ర్యాలీని నిర్వహించారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటండి, పర్యావరణాన్ని కాపాడండి అంటు నినాదాలు చేస్తూ గ్రామమంతా ర్యాలీని చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చరిత, షరీఫ్, శ్యామ్యేల్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న పాఠశాల విద్యార్థులు, అటవీశాఖ అధికారులు

సుందరయ్యనగర్‌లో పందుల మందను తొలగించాలి

ప్రొద్దుటూరు కల్చరల్: ప్రొద్దుటూరు మండలంలోని కొత్త పల్లె పంచాయతీ సుందరయ్యనగర్‌లో నివాసాల మధ్య పందులుండడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆ ప్రాంత వాసి వెంకటరమణ శనివారం తహసీల్దారుతోపాటు రూరల్ పోలీసులకు వినతి పత్రం అందజేశారు. తమ కాలనీలో నివసిస్తున్న ఓ వ్యక్తి పట్టణంలో ఉన్న పందులతోపాటు వివిధ ప్రాంతాల్లోని పందులను దొంగలించి కాలనీలో ఓ ఇంటిలో ఉంచుతున్నట్లు తెలిపారు. పందుల దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ పందులను తొలగించవలసిందిగా ఆ వినతి పత్రంలో కోరారు.

ఘనంగా వరదాంజనేయ స్వామికి పూజలు



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో అంజన్న

ముద్దనూరు: స్థానిక వరదాంజనేయస్వామి ఆలయంలో శనివారం చివరి శ్రావణమాసో త్సవం సందర్భంగా ఆంజనేయ స్వామికి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఉమ్మడిశెట్టి సుబ్బరాయుడు ఆధ్వ ర్యంలో స్వామికి ప్రత్యేక అలంకరణ ,ఆకు పూజ, అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామి స్వామి వారిని దర్శించుకున్నారు.

నాలుగో శనివారం కిక్కిరిసిన ఆలయాలు

కొండాపురం : నాలుగో శ్రావణ శనివారం సందర్భంగా పలు ఆలయాలు కిటకిటలాడాయి. ముఖ్యంగా గంగాపురం ఆంజనేయ స్వామి ఆలయం, దత్తాపురం ఆంజనేయ స్వామి ఆలయం తదితర చోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన వెల్లాల



పూజలు అందుకుంటున్న వెల్లాల ఆంజనేయ స్వామి



పాత మార్కెట్ లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

రాజుపాళెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ చెన్నకేశవ సంజీవరాయస్వామి దేవస్థానం శ్రావణమాసం నాలుగవ శనివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ పట్టణాలు, గ్రామాలు నుంచి భక్తుల సంఖ్య పెరగడంతో స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనం అందించారు. అనంతరం వారికి భోజన వసతి కల్పించారు.

పంచెల వేలం పాటలో రూ.18 వేలు ఆదాయం

వెల్లాల దేవస్థానంలోని స్వామివారి ధ్యాన మందిరంలో సంజీవరాయస్వామి, చెన్నకేశవ స్వామికి వచ్చిన పంచెల వేలంపాటలను ఈవో మద్దిలేటి, చైర్మన్ దుద్యాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలంపాటలో రూ.18,500 ఆదాయం వచ్చినట్లు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వివరించారు.

ఘనంగా ఆంజనేయస్వామికి పూజలు

ప్రొద్దుటూరు టౌన్: శ్రావణమాసం 4వ శనివారం సందర్భంగా స్థానిక పాత మార్కెట్ లోని ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిమాల, గజ మాల, వడమాల, గులాబీ దండలతో స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. 4వ శనివారం సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించి కాయాకర్పూరం సమర్పించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

కనువిందుగా వెంకటేశ్వరస్వామి గ్రామోత్సవం



వెంకటేశ్వరస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

రాజుపాళెం: మండల పరిధిలోని తొండలదిన్నె గ్రామంలో శ్రావణ 4వ శనివారంలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. తిరుమల మనగుడి కార్యక్రమంలో సభ్యులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. రాత్రికి ఆలయంలో భజన ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు భాగవత ప్రవచనం

వేంపల్లె: తాటిమాకులపల్లె గురివిరెడ్డి స్వామి ఆశ్రమంలో భాగవత ప్రవచనం ఉంటుందని కార్యక్రమ నిర్వాహకులు శివారెడ్డి తెలిపారు. విజయవాడకు చెందిన రామానుజ జీయర్ స్వామి ఈ ప్రవచనం చెబుతారన్నారు.

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

సుధ :	లై
వెంకటేశ్వర :	జయ జానకి నాయక
బీవీఎస్:	గౌతమ్ నంద
ఆరవేటి:	నేనే రాజు నేనే మంత్రి
అర్చన :	లక్ష్మీకటాక్షం
చాంద్ :	అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1:	నేనే రాజు నేనే మంత్రి
స్క్రీన్ -2 :	జయ జానకి నాయక
స్క్రీన్ -3 :	ఫిదా

చార్జ్ తీసుకోడు... విధులకు హాజరు కాడు

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ టెక్నికల్ ఉద్యోగి తీరిది

ప్రొద్దుటూరు కల్చరల్: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ ప్రొద్దుటూరు కార్యాలయ జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. శనివారం ఆంధ్రజ్యోతి కార్యాలయానికి వెళ్లగా ఆ ఉద్యోగి విధులకు హాజరు కాకపోవడంతో ఆసీటు ఖాళీగా ఉంది. జమ్మలమడుగు నుంచి ఇటీవల జరిగిన బదిలీపై ఆ ఉద్యోగి ప్రొద్దుటూరుకు వచ్చాడు. ఆ ఉద్యోగి హాజరైనా తక్కువ సమయంలోనే ఉంటున్నట్లు తెలిసింది. ఈ నెల వరుసగా వచ్చిన సెలవులకు ముందు నుంచి ఆ ఉద్యోగి విధులకు రానట్లు సమాచారం. ఈ ఉద్యోగి రాకపోవడం వల్ల ఎంబుక్కులను కాంట్రాక్టర్లకు ఇవ్వడం, ఏదైనా పనికి సంబంధించిన మెటీరియల్ ధరను తెలపడం తదితర పనులను చేపట్టాలి. ఈ ఉద్యోగి లేకపోవడం వలన కాంట్రాక్టర్లు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండడంతో డీఈకి రాజగోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. బదిలీలు పూర్తయినా జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ బదిలీ అయిన ఉద్యోగి నుంచిచార్జ్ తీసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది.

డీఈ వివరణ: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ చార్జ్ తీసుకోలేదు. బుధవారం కల్లా ఇరువురు ఉద్యోగులు ఓనిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తానన్నారు. ఆరోగ్యం సరిగా లేదని తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సోమవారం నుంచివిధులకు హాజరు కావాలని ఆదేశిస్తానని పేర్కొన్నారు.

ఆ రోడ్డుపై ప్రయాణం నరకప్రాయం



మోరగుడిలో రోడ్డు పొడవునా నిలిచిన వర్షం నీరు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామంలో 1వ వార్డులోని రోడ్లు దారుణంగా మారాయి. ఈ పూరి లక్ష్మీనారాయణ ఇంటి వద్ద నుంచి వీధిలో ప్రధాన రోడ్డు బురదకుంటగా మారి నడక నరకప్రాయంగా మారింది. ఆ రోడ్డులో పిల్లలు, పెద్దలు నడవాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత దారుణమైన రోడ్డు ఎక్కడా ఉండదని వాపోతున్నారు. చినుకుపడితే చిత్తడిగా మారి నెలల తరబడి నీళ్లు ఆగి ఉంటాయని వాపోయారు. మేజర్ గ్రామ పంచాయతీ గ్రామమైన 1వ వార్డులోనే రోడ్డు దారుణంగా మారింది. శుభ్రత గ్రామ పంచాయతీ అధికారులు గాలికొదిలేశారు. రాత్రిపూట ఇంటిలో నుంచి బయటకు రావాలన్నా బురదతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కాలువలు లేవని, సరైన రోడ్డు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ముద్దనూరు: మండల పరిధిలోని జమ్మలమడుగు రహదారిలోని మునయ్య కోన ప్రాంతంలో గుర్తు తెలియని మగ మృత దేహాన్ని శనివారం ఉదయం పోలీసులు గుర్తించారు.ఎస్ఐ నరసింహారెడ్డి సమాచారం మేరకు మునయ్య కోన సమీపంలోని కంప చెట్లల్లో మృత దేహం ఉందన్నారు. మృతునికి దాదాపు 50 నుంచి 55 సంవత్సరాలు వయస్సు ఉంటుందన్నారు. మృతుడు లుంగీ, సొక్కా దరించివున్నట్లు, మృతి చెంది దాదాపు వారం రోజులు దాటి ఉండవచ్చన్నారు. గుర్తు పట్టని విధంగా మృత దేహం ఉందన్నారు. మృత దేహాన్ని సంఘటనా స్థలంలోనే పోస్టు మార్టన్ నిర్వహించడం జరిగిందన్నారు. మృతుని వివరాలు తెలుసుకొనేందుకు అన్ని కోణాల్లో ఆరాతీస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ప్రొద్దుటూరు - 9985411190
- పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- క్రైం - 9490633105
- కల్చరల్ - 9966349431
- టౌన్ - 9866885470
- ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- రాజుపాళెం - 9642093626

రైల్వేస్టేషన్ మేనేజర్‌గా మౌలాలి

ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ మేనేజర్‌గా ఎస్.మౌలాలి శనివారం నియమితులయ్యారు. ఆయన గతంలో కలమల్ల రైల్వేస్టేషన్‌లో పనిచేసేవారు. అక్కడి నుంచి ప్రొద్దుటూరుకు బదిలీపై వచ్చారు. స్టేషన్‌లో రైలు రాకపోకల సమాచారం, ప్రయాణికుల సంక్షేమం పట్ల చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.



హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

కడప సిటీ	: 9985411176	వినాయకనగర్	: 9849744014	మారుతీనగర్	: 9849117632
సెవెన్ రోడ్స్	: 9985921355	కడప అర్బన్	: 9052239140	స్పోర్ట్స్	: 9059064398
కోటిరెడ్డిసర్కిల్	: 9347422385	ఐటిఐసర్కిల్	: 8886959903	వైవీయూ	: 9492563188
కడప క్రైం	: 9885477301	రూరల్	: 8520888323	ప్రకాష్‌నగర్	: 9866445574
రిమ్స్	: 9160619141	ఎర్రముక్కపల్లె	: 7702707108	రవీంద్రనగర్	: 9949232217

అంతర్జాతీయ ఫొటో గ్రాఫర్స్‌డే సందర్భంగా పలువురికి సన్మానం

కడప, అర్బన్ : అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా శనివారం సీనియర్ ఫొటోగ్రాఫర్ జిలాన్‌ను హరూన్ త్రీవీలర్స్ ఆటోమోటివ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌బీ ఆసిఫ్‌బాష ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖూన్ కరిస్తా మన్ నూర్‌ఆలీఖాన్, తారీఖ్, ఆటోమోటివ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ఫొటోగ్రాఫర్లకు సన్మానం...



సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న జిలానీబాష

కడప, ఎర్రముక్కపల్లె : గత స్మృతులను గుర్తు చేసుకునేందుకు ఫొటోగ్రఫీ ఎంతో ఉపయోగపడుతుందని కడప ఉప విద్యాధికారి జిలానీబాష పేర్కొన్నారు. కడప రాయల్ స్టూడియోలో శనివారం మౌలానా ఎడ్యుకేషన్ వెల్ఫేర్‌సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ అధ్యక్షతన సీనియర్ ఫొటోగ్రాఫర్లు రాయల్‌రశీద్, పద్మప్రియ చంద్రారెడ్డి, ఆర్‌కేభాస్కర్‌రెడ్డి, మూర్తి రవిచంద్రలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫొటోగ్రఫీ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ అయినందుకు గర్విస్తున్నా : చంద్రారెడ్డి


ఫొటోగ్రాఫర్లకు సన్మానం చేస్తున్న దృశ్యం

కడప, స్పోర్ట్స్: మానవుని జీవితంలో మధురమైన అనుభవాలు, జ్ఞాపకాలు అందించే ఫొటోగ్రాఫర్ అయినందుకు గర్విస్తున్నానని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పద్మప్రియ స్టూడియోస్ అధినేత చంద్రారెడ్డి అన్నారు. శనివారం టర్నింగ్‌పాయింట్ ఇనిస్టిట్యూట్‌లో బ్లడ్‌టులివ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు పట్టుపోగుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టర్నింగ్ పాయింట్ అధినేత ఉత్తమ్‌రెడ్డి, సీనియర్ ఫొటోగ్రాఫర్ శాస్త్రి, కన్యక పుల్లయ్య, శివ, శంకర్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, క్రిష్ణారెడ్డి, నిత్య, సుబ్బరాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మెహర్ అలీషా 420వ ఉరుసు ఉత్సవాలు


ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

కడప, అర్బన్ : స్థానిక వన్ టౌన్ పోలీసుస్టేషన్ సమీపంలో వెలసి వున్న మెహర్ అలీషా దర్గా 420వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గంధం, ఉరుసు ఉత్సవాలలో దర్గా గద్దేనషీన్ సర్‌పరస్త్ సయ్యద్ షా మహమ్మద్ జమాలుల్లా బాషా సాహెబ్ తమ స్వగృహం నుంచి గంధాన్ని చాందినీని పకీర్ల మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాస్వామికి సమర్పించారు. అనంతరం ఫాతెహా నిర్వహించి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

అవును.. ఇవి కడప రోడ్లే...

- వర్షం నీటితో గుంతల రోడ్లు
- పట్టించుకోని అధికారులు - ఇబ్బందుల్లో ప్రజలు

కడప, అర్బన్ : నగరంలో దశాబ్ధ కాలంగా కొన్ని రోడ్లకు మోక్షం లభించక చాలా అధ్వానంగా ఉన్నాయి. కొన్ని రోడ్లు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులతో నాశనమైతే కొన్ని తాతలకాలం నాటి రోడ్లు నిర్మాణాలకు నోచుకోక దుర్భరంగా వున్నాయి. ఆ మార్గంలో ప్రజలు, వాహన చోదకులు వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. నగరంలో మండిబజారు రోడ్డు, క్రిష్ణసర్కిల్, గంధర్వలాడ్జి పక్కన రోడ్డు, మోచంపేట రెడ్‌క్రాస్ సెంటర్ రోడ్డు ఇలా దీన స్థితిలో వున్నాయి. అధికారులు వీటిపై దృష్టి సారించని కారణంగానే ఇలా తయారయ్యాయి. కలెక్టర్, కమిషనర్ ఈ ప్రాంతాల్లో పర్యటించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.


రెడ్‌క్రాస్ సెంటర్ మోచంపేట వద్ద రోడ్డుపై నిలిచి కంపుకొడుతున్న వర్షం నీరు


గంధర్వలాడ్జి పక్కన వున్న గుంతలరోడ్డు

మోకాలినొప్పి స్టెమ్ థెరపీపై నేడు అవగాహన సదస్సు

కడప, ఎర్రముక్కపల్లె : కడప నగరం కోఆపరేటివ్ కాలనీలోని శ్రీసాయి నర్సింగ్ వారు హోటల్ గార్డెనియాలో ఆదివారం ఆపరేషన్ లేకుండా మోకాలు నొప్పి స్టెమ్ సెల్ థెరపీ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అత్యాధునిక పరికరాలతో ఫ్లెక్స్ ఫిజియోథెరపీ, అడ్వాన్స్‌డు లేజర్‌పెయిన్ సెంటర్ ద్వారా ఆపరేషన్ లేకుండా మోకాలు నొప్పులు తగ్గించే ఫిజియోథెరపీని అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'నేను తప్పు చేశాను' లఘుచిత్రం స్కూటర్ ర్యాలీ

కడప, అర్బన్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల జరిగే అనర్థాలపై ఒక లఘుచిత్రాన్ని రూపొందించారు. దాన్నిఆదివారం కళాక్షేత్రంలో ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పీవీఆర్ ట్రావెల్స్, డిజిటల్స్ అధినేత పోతుల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో కడపలోని పాతబస్టాండ్ ఎస్‌బీఐ ఎదురుగా ఉన్న పీవీఆర్ ట్రావెల్స్ నుంచి శనివారం సాయంత్రం స్కూటర్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో వీకేహోండా వాహనాలపై లఘుచిత్రానికి సంబంధించిన పోస్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి డ్రైవింగ్ చేయడం, చిన్నవయసులోనే వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం వుంది. అవగాహన కల్పించడానికి నేను తప్పుచేశాను అనే లఘుచిత్రాన్ని డైరెక్టర్ హేమారెడ్డి, నిర్మాత ఎస్పీ శివారెడ్డి నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర, పీవీఎన్ రాజు, చంద్రారెడ్డి, నిజాముద్దీన్ పాల్గొన్నారు.



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న పీవీఆర్ డిజిటల్స్, పీవీఆర్ ట్రావెల్స్ అధినేత పోతుల వెంకట్రామిరెడ్డి

ప్రభుత్వ పాఠశాలకు రోటరీక్లబ్ సహకారం


ఫ్యాన్లు వితరణ చేసిన రోటరీక్లబ్ సభ్యులు

కడప, స్పోర్ట్స్ : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందిస్తామని రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శివరామిరెడ్డి, డాక్టర్ వారణాసి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన ఆరు ఫ్యాన్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాసులరెడ్డి, రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు తోటసుబ్రహ్మణ్యం, రే కం నారాయణ, అనిల్‌కుమార్ రెడ్డి, దేవతి శంకరయ్య, దామోదర్ గుప్తా, రెడ్డప్ప తాజుద్దీన్, తోట సుబ్బారావు, మాధవరెడ్డి, బ్లడ్‌టులివ్ పట్టుపోగుల పవన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కటికవీధి అంగడియజమానులకు

డీఎస్పీ కౌన్సెలింగ్

కడప, క్రైం

కడప నగరం రవీంద్రనగర్‌లోని కటికవీధి అంగడి యజమానులకు శనివారం కడప డీఎస్పీ షేక్ మాసుమ్‌బాష కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించకూడదని సూచించారు. చట్టాలు ఎవరు అతిక్రమించినా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కటిక అంగళ్లను సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుంటారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కటికవీధి అంగడియజమానులు తదితరులు పాల్గొన్నారు.

సినిమాగ్రేడ్

కడప సినిమాలు

మురళి	: జయజానకి నాయక
రవి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: ఫిదా
ప్రతాప్	: జయజానకి నాయక
అమీర్	: టాయలెట్ ఎక్ ప్రేమ్‌కథ
రమేష్	: నేనే రాజు నేనే మంత్రి
తాహర్	: లిప్‌స్టిక్ అండర్‌మై బుర్కా
అప్సర	: లై
రాజా	: లై
ఎస్ఆర్	: లై

విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్రగాయాలు

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని బత్తేపల్లెకు చెందిన మల్లికార్జునకు విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలయ్యాయి. శనివారం నీరు-చెట్టు పనుల కింద కేశవరాచ చెరువు కటవ పనులు ఇనుప స్కేలుతో కొలతలు వేస్తుండగా ఆ మార్గమధ్యంలోనే విద్యుత్X పెద్దలైను వెళుతోంది. అప్పుడే పెద్దలైనుకు విద్యుత్X సరఫరా కావడంతో పైగా ఇనుప స్కేలు ఉండటంతో మల్లికార్జునకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అధికారులు, గ్రామస్తులు వెంటనే రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కడపకు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు


చిన్నమండెంలో పూజలందుకుంటున్న ఆంజనేయ స్వామి

రాయచోటిటౌన్: గత నెల 24 నుంచి ఈనెల 19వ తేదీ వరకు నెల రోజుల పాటు కొనసాగిన శ్రావణమాస ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. శ్రావణమాస చివరి శనివారం కావడంతో ఆంజనేయస్వామి ఆలయాలతో పాటు పలు శివాలయాలు, రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో ఉన్న శివరామాలయంలో దాత అందెల బాలయ్య భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు అన్నం వడ్డించిన అనంతరం ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు బయారెడ్డి మాట్లాడుతూ ఆకలితో ఉన్న అనాధలకు, పిల్లలకు, భక్తులకు ఆకలి తీర్చడం పుణ్యకార్యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మైనుద్దీన్, లయన్ నాగేశ్వరరావు, వృక్షరక్షణ సమితి అధ్యక్షుడు తులసీశ్వర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త వీరయ్య, నారాయణరెడ్డి, హరినాధరెడ్డి, రామాంజినేయులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో...: మండలంలోని దప్పేపల్లె, లక్కిరెడ్డిపల్లె జూనియర్ కళాశాల వద్ద గంగమ్మజాతర, పాలెం గొల్లపల్లె, బీ.యర్రగుడి ఆలయాల్లో శ్రావణమాసం నాల్గవ శనివారం పురష్కరించుకుని పూజలు నిర్వహించారు. విశ్వభారతి వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జూనియర్ కళాశాల (వంక) ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో నరసింహులు, వెంకట్రమణ, రామక్రిష్ణ, ధనకుమార్, శ్రీనివాసులు, శ్రీరాములు, గంగులయ్య, ఆంజినేయులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

గాలివీడులో...: మండల కేంద్రానికి సమీపంలో పాపాఘ్ని నదిలో సహజ సిద్ధంగా వెలిసిన గండిమడుగులో భక్తులు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూలివీడు పంచాయతీ దేవరకొండపైన వెలిసిన లక్ష్మీ నరసింహాస్వామి ఉత్సవాన్ని తిలకించడానికి పందికుంట, పూలుకుంట, కొర్లకుంట, నూలివీడు గ్రామాలకు చెందిన ప్రజలు తరలివెళ్లారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిన్నమండెంలో...: శ్రావణ మాసం చివరి శనివారం భక్తులు అంజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని చిన్నమండెం బలిజపల్లె ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అలాగే మండలంలోని చిన్నమండెం ఆంజనేయస్వామి, తొగటపల్లె ఆంజనేయస్వామి, మల్లూరు ఆంజేయస్వామి, కొండమూల గుండుఆంనేయస్వామి, గుట్టమొటుకువీరాంజనేయస్వామి, దిగువగొట్టివీడు ఆంజనేయస్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

రామాపురంలో...: మండలంలోని పలు గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ఘనంగా ఆకుపూజలు, ఘట్టాభిషేక పూజలు నిర్వహించారు. మండలంలోని సుద్దమళ్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో కొలువైన శ్రీరామదూత అభయహస్త ఆంజనేయస్వామి ఆలయంలో ధర్మకర్తలు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, నిర్వాహకులు ప్రసాద్‌రెడ్డి దంపతులు గ్రామస్తులతో కలిసి అభిషేకాలు, అలంకరణ పూజలు చేశారు. ఆంజనేయస్వామి మూలవిరాట్ పంచలోహ ఉత్సవ మూర్తులకు పట్టువస్త్రాలతో నిలువెత్తు పూలమాలతో అలంకరించారు. అలాగే మండలంలోని అన్ని ఆంజనేయస్వామి ఆలయాలో శ్రావణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు.




తూముకుంటలో, ఓబుల్‌రెడ్డిగారిపల్లెలోని ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు.. కొత్తపేట శివరామాలయం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

● ముగ్గురికి తీవ్రగాయాలు

రాయచోటిటౌన్: పట్టణ పరిధిలోని లక్కిరెడ్డిపల్లె మార్గంలో పాత గొల్లపల్లె సమీపంలోని రింగురోడ్డు వద్ద శనివారం ఆర్టీసీ బస్సును లారీ ఢీకొన్న సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. రాయచోటి నుంచి వేంపల్లెకు ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు పాతగొల్లపల్లె సమీపంలోని రింగురోడ్డు దాటుతుండగా కడప వైపు నుంచి బైపాస్‌లో బెంగుళూరుకు వెళుతున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో విద్యార్థినులు లోహిత, మనస్విని, భార్గవి తీవ్రంగా గాయపడగా మరో పదిమందికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్సల అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. గాయపడిన వారిలో చిన్నమండెం మండలం పడమటికోనకు చెందిన భార్గవి రాయచోటిలోని బంధువుల ఇంటికి వచ్చి గండికి వెళుతూ ప్రమాదానికి గురైందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అయితే ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

సేంద్రియ క్షేత్రాన్ని సందర్శించిన మాసాపేట విద్యార్థులు

రాయచోటిటౌన్: నిరంతర సమగ్ర మూల్యాంకణంలో భాగంగా మాసాపేటలోని సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు శనివారం పాఠశాలకు దగ్గరలో ఉన్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వీరికి పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న లక్ష్మినారాయణ, ఫైరోజా, జాకబ్ మార్గనిర్దేశనం చేశారు. పాఠశాలకు ఒక కిలో మీటరు దూరంలో ఉన్న సుగవాసి సుధాకర్ వ్యవసాయ క్షేత్రాన్ని ఈ బృందం పరిశీలించింది. ఈ క్షేత్రంలో తరగతి గదిలో తాము నేర్చుకున్న పాఠ్యాంశ విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించి అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యతను గురించి ఆయన వివరించారు. సేంద్రియ ఎరువులు వాడడం వలన భూసారాన్ని పెంపొందించవచ్చునని, కాలుష్యం ఉండదని, రైతులకు కూడా ఆర్థిక భారం తగ్గుతుందని సూచించారు. బిందుసేద్యం, తుంపరసేద్యం, వర్మీకంపోస్ట్, జీవామృతం, సీమాస్త్రం, రైన్‌గన్‌ల గురించి విద్యార్థులు పూర్తిగా అవగాహన చేసుకొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి, వెంకటరామయ్య, మురళీకృష్ణ, పాఠశాల హాయకులు కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సేంద్రియ ఎరువుల తయారీని పరిశీలిస్తున్న విద్యార్థులు

ప్రొఫెసర్ దామును తొలగించి పత్రాల పునఃపరిశీలన జరపాలి

రాయచోటిరూరల్: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల అఫిలియేషన్ ప్రక్రియలో చోటు చేసుకున్న అక్రమాల్లో సీడీసీ డీన్ ప్రొఫెసర్ దాము ముఖ్య సూత్రధారి అని సీపీఐ ఏరియా కార్యదర్శి విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ఆరోపించారు. శనివారం వారు మాట్లాడుతూ కొన్ని కళాశాలల అఫిలియేషన్ కోసం నకిలీ, ఫోర్జరీ ధృవపత్రాలతో గుర్తింపు పొందే యత్నం చేస్తున్నారన్నారు. ప్రొఫెసర్ దాము లక్షలాది రూపాయలు లంచంగా తీసుకుని నకిలీ డాక్యుమెంట్లు పెట్టి వారికి శాశ్వత గుర్తింపు ఇచ్చిన ఆయన సమక్షంలో పత్రాల పునఃపరిశీలన జరపడం దారుణమన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సమగ్ర విచారణకు ఆదేశించారని, అయితే ప్రొఫెసర్ దామును తొలగించిన అనంతరం అవినీతి అక్రమాలపై విచారణ జరిపితే అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఆంజినేయులు, ఉపాధ్యక్షులు శశి, కోశాధికారి భానుప్రకాష్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె: అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి గ్యాబ్రియల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ వద్ద విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ గోడౌన్ ఒక పెద్ద అగ్నిగుండం లాంటిదని, ఇక్కడ జాగ్రత్తలు పాటిస్తే తప్ప లేకుంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గోడౌన్ నలుమూలల కార్బన్‌డయాక్సైడ్ అందుబాటులో ఉంచాలన్నారు. గ్యాస్ సిలెండర్లు లీకేజీ కాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సిలెండర్లను పరిశీలించారు. లీకయ్యే సిలెండర్లను గోడౌన్ బయట భాగంలో ఉంచాలన్నారు. కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకురాలు సరోజారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు పింఛన్ అందించాలి

లక్కిరెడ్డిపల్లె: ప్రతి యేటా కరువుతో నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం రూ.5 వేల పింఛన్ అందించి ఆదుకోవాలని సర్పంచుల సంఘం ప్రతినిధి దిన్నెపాడు రవిరాజు పేర్కొన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి పింఛన్లు ఇచ్చి ప్రభుత్వాలు ఆదుకుంటున్నాయని, రైతులకు పింఛన్ విధానం అమలు చేస్తే వలసలు వెళ్లకుండా నిలబడతారన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా రైతుల కోసమే ప్రభుత్వాలు ఉన్నాయంటూ మాటలు చెబుతున్నారే తప్ప అమలుపర్చడంలో ప్రభుత్వాలు, పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రతినెల రైతు జీవనోపాధి కోసం కొంత పింఛన్ రూపంలో అందిస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కౌన్సిల్ సభ్యుడు కొనసాని రాజారెడ్డి, వెంకట్రామరాజు, శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పోస్టాఫీసుల్లో చిన్న చిన్న పొదుపులు చేయండి

సంబేపల్లె: పోస్టాఫీసు కార్యాలయాల్లో ప్రజలు చిన్న మొత్తాల పొదుపు ఖాతాలను తెరిచి పొదుపు చేయాలని ఎస్‌పీయం జేసుదాసు తెలిపారు. శనివారం సంబేపల్లె సబ్‌పోస్టాఫీసు కార్యాలయ పరిధిలో ఇంటింటికి ఖాతా కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోస్టల్ కార్యాలయంలో ప్రజల సొమ్ముకు భద్రత ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

రామాపురం: సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పెంచాలని, అప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని రాయచోటి అటవీశాఖ రేంజర్ మణి, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ మేదరపల్లె ప్రాథమిక పాఠశాలలో శనివారం సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పాలకొండలు ప్రాంతంలో దారికి ఇరువైపులా 600 గుంతలు తీసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు, ఆలయాలు, ఆశ్రమాలు తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటుకోవడానికి వనం-మనం కింద పలు రకాల మొక్కలను ప్రభుత్వమే అందిస్తోందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ శ్రీనివాసులు, పీఎస్‌వో శ్రీరాములు, అటవీశాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
బద్వేలు
కడప । ఆదివారం 20 ఆగస్టు 2017
బద్వేలు । పోరుమామిళ్ల । గోపవరం । కలసపాడు । కాశినాయన । బి. కోడూరు । అట్లూరు

కక్కయ్యమఠం అభివృద్ధికి దేవాదాయశాఖ సహకరించాలి

బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠంలో వెలసి ఉన్న కాలజ్ఞానకర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రియశిష్యుల్లో ఒక్కరైన శ్రీకక్కయ్యస్వామి దేవాలయం అభివృద్ధికి రాష్ట్ర దేవాదాయశాఖ బృందం సహకరించాలని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దండు వీరయ్య పేర్కొన్నారు. ఆయన శనివారం కక్కయ్యస్వామి ద్వితీయ ఆరాధన మహోత్సవాలను తిలకించేందుకు బి.మఠానికి వచ్చారు. అంతకు ముందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, నాగభూషణం, క్రాంతికుమార్, చంద్రశేఖర్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శేషారాంసింగ్

పోరుమామిళ్ల: మండలంలోని గ్రామాల్లో పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీ పరిధిలోని పురవీధుల్లో బొజ్జగణపయ్య విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు పోలీసు అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తహసీల్దార్ శేషారాంసింగ్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విద్యుత్తుశాఖ, ఆరోగ్యశాఖ, ఎంపీడీఓ రామక్రిష్ణయ్య మండలస్థాయి అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు నిబంధనలను పాటించాలన్నారు. విగ్రహాల దగ్గర లైటింగ్ ఏర్పాటు చేసుకునేవారు విద్యుత్తు అధికారుల అనుమతులు కూడా తీసుకోవాలన్నారు. శాంతీయుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో టేకూరుపేట ఇన్‌చార్జి వైద్యాధికారి శివక్రిష్ణ, విద్యుత్తుశాఖ ఏఈ నరసింహారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అయూబ్‌ఖాన్, ఆర్ఐ దక్షణామూర్తి, వీఆర్వో సుధానందం, డేవిడ్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వరికుంట్లను చుట్టుముట్టిన సమస్యలు





గ్రామ సచివాలయం సమీపంలో నిలిచి ఉన్న వర్షపునీరు, మరమ్మతుకు నోచుకోని తాగునీటి మోటారు

కాశినాయన: మండలంలోని వరికుంట్ల గ్రామాన్ని సమస్యలు చుట్టుముట్టాయి. ఇక్కడి గ్రామస్తులు పారిశుధ్యంతో పాటు తాగునీటి సమస్యతో అల్లాడుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టకుండా రోడ్లు నిర్మించడంతో వర్షపు నీరు పోయే దారిలేకుండా పోయింది. అసలే గ్రామంలో రోడ్లు ఎచ్చుతగ్గులుగా ఉండటంతో కొద్దిపాటి వర్షం పడినా రోడ్లపైనే నీరునిలిచి జనజీవనానికి తీవ్ర ఇబ్బందికరంగా మారింది. గ్రామం అటవీప్రాంతం సమీపంలో ఉండటం, పశుసంపద కూడా అధికంగా ఉండటంతో నిలిచిన నీటిలో వస్తూ పోయే పశువులు మలమూత్రాలను వదలడంతో నీరంతా కలుషితమై దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు కూడా అధికంగా వృద్ధి చెంది రాత్రుల్లో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గ్రామ సచివాలయం సమీపం, ముస్లింకాలనీ తాగునీటి బోరు వద్ద నీరు వారాల తరబడి నిలుస్తూ తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రాత్రివేళల్లో వీధుల్లో తిరగాలన్నా వృద్ధులు, పిల్లలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరోవైపు గ్రామంలో తాగునీటి సమస్య కూడా అధికంగా ఉందని, ముస్లిం కాలనీ వద్ద దాదాపు సంవత్సరం క్రితం కాలిపోయిన మోటారు ఇప్పటికీ మరమ్మతులకు నోచుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో లక్షలు వెచ్చించి నిర్మించిన ఉపరితల జలాశయాల్లో నీరులేక నిలిచి ఉన్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వరికుంట్ల గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు చెడిపోయిన మోటార్లకు మరమ్మతులు చేపట్టి పారిశుధ్యంతో పాటు తాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలని, అన్ని కాలనీలకు నీరు అందేలా పంచాయితీ పాలక మండలి కృషి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నీటి సమస్యను తీర్చాలి



గ్రామంలో నీటి సమస్య ఉంది. మరీ ముఖ్యంగా ముస్లింకాలనీలో 45 కుటుంబాల వారం నివశిస్తున్నాము. తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. కాలనీకి సమీపంలో తాగునీటి మోటారు చెడిపోయి సంవత్సరమైంది. ఓవర్‌హెడ్ నిర్మించారే కానీ చుక్కనీరు అందించిన పాపాన పోలేదు. అధికారులు మా కాలనీ తాగునీటి సమస్యను తీర్చేందుకు చర్యలు చేపట్టాలి.

- ఎస్ఎం బాషా, వరికుంట్ల.

నంద్యాలలో ఎమ్మెల్యే ప్రచారం



నంద్యాల ఉపఎన్నికల్లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జయరాములు

బద్వేలు: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని ఎమ్మెల్యే జయరాములు నంద్యాల నుంచి శనివారం ఫోన్ ద్వారా ఆంధ్రజ్యోతికి తెలిపారు. శనివారం నంద్యాలలోని నూనెపల్లె గ్రామంలో ఎమ్మెల్యే జయరాములతో పాటు టీడీపీ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రచారం చేస్తూ, టీడీపీ విజయానికి కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థించినట్లు ఆయన తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ, టీడీపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ రమణయ్య, బద్వేలుకు చెందిన టీడీపీ నేతలు శ్రీనివాసులరెడ్డి, ఓబుళరెడ్డి, పొట్టి సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి తదితరులు ఉన్నారు.

ఫొటోగ్రాఫర్లకు ఇంటిపట్టాలు ఇవ్వాలి



ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న దృశ్యం

పోరుమామిళ్ల: మండలంలోని ఫొటోగ్రాఫర్లకు ఇంటిపట్టాలు ఇవ్వాలని ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక బ్లెస్డ్‌బ్రెయాన్ అనాథాశ్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ బాలబాలికలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఫొటోగ్రాఫర్ల సంఘం మాజీ అధ్యక్షుడు బడేసాహెబ్‌కు మదర్‌థెరిస్సా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు గురివిరెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా చిత్తా రవిప్రకాష్‌రెడ్డి 50 మంది ఫొటోగ్రాఫర్లకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, నబి, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

కన్వర్షన్ లేకుండా
లేఔట్లు వేయరాదు

పోరుమామిళ్ల: రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు వ్యవసాయ భూములను కన్వర్షన్ చేయించుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే చర్యలు తప్పవని తహసీల్దార్ శేషారాంసింగ్ పేర్కొన్నారు. శనివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో రియల్ ఎస్టేట్‌గా మారుతున్న వ్యవసాయ భూములు, కన్వర్షన్ లేకుండా ప్లాట్ల విభజన అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించి తహసీల్దార్ మండలంలోని వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా లేఔట్లు, వెంచర్లు వేస్తే వాటికి సంబంధించిన నివేదిక అందజేయాలన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను కమర్షియల్ భూములుగా మార్చుకొని లేఔట్లు వేసుకోవాలన్నారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

జీతాలందేలా చర్యలు తీసుకోండి


పోరుమామిళ్ల: అన్ని మండలాల్లో వీఆర్ఏలకు జీతాలు వచ్చాయని, పోరుమామిళ్ల మండలంలో నాలుగు నెలలుగా జీతాలు రాక వీఆర్ఏలు ఇబ్బంది పడుతున్నారని, ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసురత్నంతో పాటు మిగిలిన వీఆర్ఏలు తహసీల్దార్ శేషారాంసింగ్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. బడ్జెట్ నెలరోజుల క్రితమే వచ్చినా, కార్యాలయంలోని ఓ అధికారి జీతాలు ఇదో రాస్తాం, అదో రాస్తామంటున్నారని, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న చెట్లను క్లీన్ చేయమన్నారని, అంత వరకు జీతాలు రాయమని బెదిరించారని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. వెంటనే ఆయన కార్యాలయంలోని అధికారితో, రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరలో వారికి జీతాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు జిలానీ బాష, మాబు, మౌలాలి, చెన్నకేశవులు, గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

బద్వేలు	
శేఖర్	: నేనే రాజు, నేనేమంత్రి
నౌషాద్	: జయ జానకి నాయక
లక్ష్మీనరసింహ	: లై
పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
దేశాయి	: నేనే రాజు, నేనేమంత్రి

ప్రతి వ్యక్తి మొక్కను నాటాలి : వీఆర్ఓ

అట్లూరు: ప్రతి వ్యక్తి మొక్కను నాటి సంరక్షించాలని వీఆర్వో పరుశురాముడు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అమృతసాయి పాఠశాలలో వనం -మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చెట్టును నాటి సంరక్షించినప్పుడు జీవన మనుగడకు చెట్లు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రతి విద్యార్థి మొక్కనునాటి పెద్దఅయ్యే వరకు దానిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. దాదాపు 50 మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. ఈ కార్యక్రమంలో ఎలిశా, అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అమృతసాయి పాఠశాలలో మొక్కలు నాటుతున్న అటవీశాఖ అధికారులు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

బద్వేలు	9885304960
బద్వేలుటౌన్	9640614371
పోరుమామిళ్ల	9441284007
కలసపాడు	9491946171
కాశినాయన	9985408967
గోపవరం	8374482744
బి.కోడూరు	9441815476
అట్లూరు	8142454286

వ్యసనాలతో యువత భవిత బుగ్గిపాలు

ప్రొద్దుటూరు టౌన్: వ్యసనాలతో నేటి యువతరం భవిష్యత్తు బుగ్గిపాలవుతోందని జీవన జ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు గురుదేవ్ రామిరెడ్డి అన్నారు. శనివారం జీవనజ్యోతి విద్యాసంస్థలు, రాణి తిరుమలదేవి డిగ్రీకళాశాల, స్టీల్‌ప్లాంట్ సాధన సమితి, పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్టేట్‌బ్యాంక్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీరోడ్డు, విజయకుమార్ సర్కిల్, టి.బి.రోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా పుట్టపర్తి సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా విద్యార్థుల రోడ్ ఆక్సిడెంట్లపై విద్యార్థుల డ్రామా, దేశభక్తిగీతాలు, దేశ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. పుట్టపర్తి సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుదేవ్‌రామిరెడ్డి మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్, ఈవ్‌టీజింగ్, మట్కా, బైక్‌రేసింగ్, మద్యం వంటి వ్యసనాలతో యువత నిర్వీర్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.


మాట్లాడుతున్న స్టీల్‌ప్లాంట్ సాధన సమితి అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

రోడ్డు ప్రమాదాలలో యువత ఎక్కువగా మృతిచెందుతున్నారన్నారు. 18సంవత్సరాలలోపు పిల్లలకు ఖరీదైన బైకులు కొనివ్వడం వల్ల మన పిల్లల భవిష్యత్తును మనమే నాశనం చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జీవనజ్యోతి పాఠశాల కరస్పాండెంట్ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నవయస్సులోనే విద్యార్థులకు ఖరీదైన సెల్‌ఫోన్లను, బైక్‌లను కొనివ్వడం వల్ల వారు తప్పుదారి పడుతున్నారన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేని పిల్లలు ట్రిపుల్ రైడింగ్, జీరోక్రాస్‌తో ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారన్నారు. స్టీల్‌ప్లాంట్ సాధన సమితి అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పులతో యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటోందన్నారు. పట్టపగలు నడిరోడ్డుపై హత్యలు జరగడం, ఫ్యాందవి హత్య, క్రికెట్ బెట్టింగ్, మట్కాల వల్ల పట్టణానికి చెడ్డపేరు వస్తోందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రాణితిరుమలదేవి కళాశాల సిబ్బంది, మాస్టర్స్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ మునిభాస్కర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

జూదరుల అరెస్టు-నగదు స్వాధీనం

మైలవరం: చిన్నవెంతుర్లలో జూదమాడుతున్న వారిని శనివారం తలమంచిపట్నం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. చిన్నవెంతుర్లలోని గంగమ్మ దేవాలయం సమీపంలో జూదం ఆడుతున్న లక్షుమయ్యతోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.22,955 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు తలమంచిపట్నం ఎస్ఐ రాఘవేంద్రారెడ్డి తెలిపారు.

అనారోగ్యంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మృతి


ఉట్టి కృష్ణ

ప్రొద్దుటూరు అర్బన్: మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఉట్టి కృష్ణ అనారోగ్యంతో మృతిచెందారు. కిడ్నీలు పాడైపోయి డయాలసిస్ చేయించుకుంటున్న ఉట్టి కృష్ణకు గత 10 రోజుల క్రితం షుగర్ ఎక్కువై తీవ్ర అస్వస్థతకులోనై ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేరాడు. దాదాపు 10 రోజులపాటు మృత్యువుతో పోరాడిన కృష్ణ శనివారం అంతిమశ్వాస విడిచారు. ప్రొద్దుటూరు పట్టణం స్వయం సేవక్ వీధికి చెందిన కృష్ణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కృష్ణ ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా చాలా కాలం పనిచేశారు. ప్రస్తుతం జమ్మలమడుగు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్నారు. కృష్ణ మృతికి మున్సిపల్ శానిటరీ సూపర్‌వైజర్ రాంప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు నూర్‌బాషా, నర్సారెడ్డి, శంకర్‌లు సంతాపం ప్రకటించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించారు.

ఆర్టీసీ డిపోను పరిశీలించిన అధికారులు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు ఆర్టీసీ డిపోను శనివారం ఆర్టీసీ ఈడీ రామారావు, ఆర్ఎం చంగల్‌రెడ్డి పరిశీలించారు. గ్యారేజీ ఆవరణంలో, గేటువద్ద, డ్రైనేజీ కాలువ వద్ద నుంచి వచ్చే నీటిని గమనించారు. ఎత్తు పెంచుతామని, డ్రైనేజీ నీరు గ్యారేజీలో రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మానవ ఆదరణ ఉద్యమం ప్రారంభం


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్: మనుషుల మానత్వం, గౌరవం తిరిగిపొందేలా జాతీయవ్యాప్త మానవ ఆదరణ ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు ఎస్ఐవో ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షుడు రఫీక్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మానవ ఆదరణ ఉద్యమం పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల మతోన్మాదులు బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగుతుండంతో మానవత్వం మంటకలిసిపోతోందన్నారు. మానవత్వం, న్యాయం, ఆదరణ వంటి పునాదులపై నిర్మితమైన మన సమాజంలో తినడం, తాగడం వంటి ప్రాథమిక హక్కులు మృగ్యం అయ్యాయన్నారు. దేశంలో వ్యవస్థాగత జాత్యాంహాకారం విస్తరిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలోనే మానవత్వ, గౌరవం తిరిగి పొందేలా మానవ ఆదరణ ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమంలో భాగంగా సెమినార్లు, వాల్ రైటింగ్‌లు, క్యాంపస్ లెక్చర్లు, చర్చలు నిర్వహిస్తామని, ఈనెల 18 నుండి 30 వరకు జరిగే ఈ ఉద్యమంలో విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాఖాన్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు గృహ నిర్మాణ సంఘానికి పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీ ఏర్పాటు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: ప్రొద్దుటూరు సహకార గృహ నిర్మాణ సంఘం పాలకవర్గం పదవీ కాలం ఈనెల 28కి ముగియనుంది. ప్రొద్దుటూరు గృహ నిర్మాణ సంఘంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ సాగుతోంది. డిపార్టుమెంటల్ ఎంక్వైరీ, ఏపీ సీఐడీ ఎంక్వైరీ జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత పాలకవర్గం పదవీ కాలం ముగిశాక గృహ నిర్మాణ సంఘం పరిపాలన కోసం ఈనెల 29 నుంచి పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి.

కామిశెట్టిబాబు చైర్మన్‌గా...

ప్రొద్దుటూరు సహకార గృహ నిర్మాణ సంఘం మాజీ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ కామిశెట్టిబాబు చైర్మన్‌గా, మొత్తం అయిదు మంది సభ్యులతో పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఆర్.మాధవరావు, కల్లూరు ప్రసాద్‌రెడ్డి, వి.వి.రమణారెడ్డి, జొన్నలగడ్డ పవన్‌కుమార్‌లను కమిటీలో సభ్యులుగా చేరుస్తూ ఉత్తర్వుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రొద్దుటూరు నుంచి జిల్లా సహకార శాఖ అధికారి (డీసీవో), జిల్లా కలెక్టర్, రాష్ట్ర సహకార శాఖ రిజిస్ట్రార్, సహకార శాఖ కమిషనర్ల కార్యాలయాలకు కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. చాలా కాలంగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న కామిశెట్టి బాబు తనను పార్టీ, ప్రభుత్వం పట్టించుకోవడంలేదంటూ కొంత కాలంగా అసంతృప్తిలో ఉన్నారు. బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కామిశెట్టిబాబు అధ్యక్షతన ప్రొద్దుటూరు సహకార గృహ నిర్మాణ సంఘానికి పర్సన్ ఇన్‌ఛార్జి, కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే జిల్లాలోని మైదుకూరు, దువ్వూరు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల (పీఏసీఎస్)లకు పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీలు ఏర్పాటయ్యాయి.

స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దుదాం


శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు


మాట్లాడుతున్న ఎంపీపీ దివ్య అనుజ్ఞ, ఎంపీడీవో

రాజుపాళెం: గ్రామాల్లోని పారిశుద్ధ్యాన్ని నిర్మూలించి స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని ఎంపీపీ దివ్య అనుజ్ఞ పిలుపునిచ్చారు. శనివారం మన వ్యర్థపదార్థాల ద్వారా సంపద సృష్టి అనే కార్యక్రమాన్ని ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సమావేశాన్ని రాజుపాళెంలోని చెత్తసంపద కేంద్రం వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దివ్య అనుజ్ఞ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కలిగించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని ఒక ముఖ్య కార్యక్రమంగా భావించి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఆమె సూచించారు. ఎంపీడీవో శివప్రసాద్ వర్మ మాట్లాడుతూ చెత్త నుండి సంపద కేంద్రాలను రాజుపాళెం, చాపాడు, తొండూరు, ప్రొద్దుటూరు తదితర మండలాల్లో ఏర్పాటు చేశారని, త్వరలో ఈ గ్రామాల్లో కూడా ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్ జుబేదా మాట్లాడుతూ తడి చెత్త నుండి సంపద కేంద్రాల ద్వారా సంపద వస్తుందని, అదే విధంగా ఈ కేంద్రాలు ఏర్పాటు వలన గ్రామాల్లో చెత్తాచెదారం తీసివేయడంతోపాటు వాటి వలన మంచి సంపద కూడా వస్తుందన్నారు. రీసోర్స్ పర్సన్ సుబ్బారెడ్డి, అయిదు మండలాల ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఏవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ స్థాపించేంత వరకు పోరాడుతాం



కడప, రవీంద్రనగర్ : కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపించేంత వరకు తాము ఉద్యమంలో భాగస్వాములమై పోరాడుతామని మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డిసుబ్బారెడ్డి, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇలియాస్‌రెడ్డి, పీపుల్స్ అగైనెస్ట్ కరెప్షన్స ఫోరం శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు పోరాట దీక్షలను శనివారం 44వ రోజు దీక్షలో పాల్గొన్న వారికి పూల మాలలు వేసి వారు మాట్లాడారు. ఈ దీక్షలో శాంతినికేతన్ స్కూల్ పిల్లలు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

‘సమ్మెను ఆపే ప్రసక్తే లేదు’

కడప, అర్బన్ : గ్రామీణ తపాలా సేవకులకు 7వ వేతనానికి సంబంధించి కమలేష్ కమిటీ నివేదికను అమలు చేసే వరకు నిరవధిక సమ్మెను ఆపే ప్రసక్తే లేదని, సమ్మె కొనసాగుతుందని ఏఐజీడీఎస్‌యూ కడప డివిజన్ సెక్రటరీ రామిరెడ్డి అన్నారు. జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గ్రామీణ తపాలా సేవకులు చేస్తున్న సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది. జీడీఎస్ సభ్యులు అభిషేకం, శ్రీనివాసులు, కరీముల్లా, ప్రసన్న పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కడప, స్పోర్ట్స్ : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ఎన్.సుబ్బనరసయ్య అన్నారు. శనివారం కళాశాలలోని ఆయన ఛాంబరులో ఈ నెల 7నుంచి 16 వరకు తిరుపతిలో జరిగిన కంబైన్డ్ మాన్యువల్ ట్రైనింగ్ క్యాంపును నిర్వహించిన కల్చరల్, క్రీడల్లో పతకాలు సాధించిన ఎన్ సీసీ క్యాడెట్ల చిన్న బాబయ్య, ప్రతాప్, వినోద్‌నుఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, ఎన్ సీసీ అధికారులు నీలయ్య, మహేష్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ గురప్ప, రెడ్డి బాష తదితరులు పాల్గొన్నారు.

ఎన్ ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయం



ఆహారాన్ని సరఫరా చేస్తున్న విద్యార్థినులు

కడప, ఎర్రముక్కపల్లె : పాల కొండరాయ దేవస్థానంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ ఎస్ఎస్ విద్యార్థులు సేవలందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు సరఫరా, ప్రసాదాల పంపిణీ, పరిసరాలు పరిశుభ్రం చేయడం, భక్తులకు ఆహారం వడ్డించడం వంటివి భేష్ అని దేవస్థానం కమిటీ సభ్యుల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తో పాటు ఆలయ ఏవో శ్రీధర్ విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మస్తాన్ సాహెబ్, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి రామాంజులరెడ్డి, సమత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

● ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటిటౌన్: రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కఠోర శ్రమ చేస్తున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామం రాజులకాలనీలో టీడీపీ మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సైకం రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే స్థలం ఉండి పక్కా గృహం లేని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రతి వీధికి సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయించడంతో పాటు అర్హులందరికీ పక్కాగృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరయ్యేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, టీడీపీ జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు, సంబేపల్లె టీడీపీ అధ్యక్షుడు చిన్నరెడ్డెయ్యయాదవ్, సర్పంచ్ జిలానీబాషా, తెలుగుయువత నాయకులు మహబూబ్‌అలీఖాన్, మాధవరం రమణారెడ్డి, అతావుల్లా, మధుసూదన్‌రెడ్డి, సత్యారెడ్డి, ఆంజనేయులు, షాహిద్, డీలర్ గంగయ్య, న్యామత్, అమీర్‌జాన్, క్రిష్ణంరాజు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న రమేష్‌రెడ్డి

ప్రారంభమైన దర్గా మాతాజీ ఆరాధనోత్సవాలు


హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

రామాపురం: మండలంలోని నీలకంఠ్రావుపేట దర్బారు సాయినగర్ అనంతాశ్రమంలో శ్రీసద్గురు దర్గా మాతాజీ 13వ ఆరాధనోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మందిరాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. బెంగుళూరుకు చెందిన వేదపండితులు నరేంద్రాచార్యుల బృందం ఆధ్వర్యంలో విశేషంగా పూజలు, గణపతి పూజ, కలశపూజ, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా మాతాజీ సమాధి వద్ద భక్తులు పూజలు చేశారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల పంపిణీ

ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గ ప్రాంతంలో ఇంజనీరింగ్, మెడిసిన్ చదువుతున్న విద్యార్థులకు దర్గా మాతాజీ ట్రస్టు ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్పులను ట్రస్టు సభ్యులు పంపిణీ చేశారు.

పోస్టల్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

గాలివీడు: అనునిత్యం, చాలీచాలని జీతభత్యాలతో కొట్టుమిట్టాడుతున్న తపాలా ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గాలివీడు గ్రామీణ తపాలా ఉద్యోగులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సబ్ తపాలా కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలన్నారు. వెంటనే తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు రమణ, నాగిరెడ్డి, గోపాల్, వినోద్‌కుమార్, నాయక్, విశ్వనాథరెడ్డి, రెడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

22న చలో విజయవాడ

రాయచోటిటౌన్: జీవో నెంబర్-279 రద్దు కోరుతూ ఈనెల 22న చేపట్టనున్న ఛలో విజయవాడకు సంబంధించిన మున్సిపల్ కార్మికుల (సీఐటీయూ) గోడపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్డ్, సెమీస్కిల్డ్ వర్కర్లకు జీతాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కనీస వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలన్న డిమాండ్లతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ ప్రధాన కార్యదర్శి రామాంజులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెన్నయ్య, అగ్గిరామయ్య, రాంబాబు, శంకరయ్య, క్రిష్ణయ్య, అశోక్, వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శ్రామికుడికి వంద రోజులు పని కల్పించడమే లక్ష్యం

సంబేపల్లె: ఉపాధి హామీ పథకంలో ప్రతి శ్రామికుడికి వంద రోజులు పని కల్పించడమే లక్ష్యమని ఏపీడీ మొగిలిచెండు సురేష్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి క్షేత్ర సహాయకులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు, ఆకలిచావుల నివారణ కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అలాగే శ్రామికుడి స్వేదం తడి ఆరకముందే వేతనం చెల్లించేలా సిబ్బంది పని చేయాలన్నారు. ఈ పథకంలో 150 రకాల పనులు ఉన్నాయని, కేవలం కొన్ని పనులు మాత్రమే చేపట్టి ఇవే ఉపాధి పనులు అని చెప్పడం కన్నా అన్ని రకాల పనులు కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం ఉపాధి పథకం అన్ని రంగాలకు అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటడం, గ్రామీణ రోడ్లు, కాంపోస్టు తొట్లు, పశువుల నీటి తొట్లు, పండ్ల తోటల పెంపకం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు, గడ్డి పెంపకం, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం... ఇలా ప్రతి పనికి నేడు ఉపాధితో భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌బాబు, ఏపీవో హేమలత, ఈసీ, టీఏ తదితరులు పాల్గొన్నారు.


క్షేత్ర సహాయకులతో మాట్లాడుతున్న ఏపీడీ

లక్ష్యం పూర్తి చేయకపోతే వేటు తప్పదు

● డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి

రాయచోటిటౌన్: ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయకపోతే వేటు తప్పదని డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో 9 మండలాల ఏపీయంలు, సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా మండలాలకు కేటాయించిన ఉద్యానవన పంటల సాగు లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అలాగే అవెన్యూ ప్లాంటేషన్ లక్ష్యం పూర్తికాకపోతే చర్యలు తప్పవన్నారు. దీనికితోడు ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండలాల వారిగా వారికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేశారా లేదా అని విచారించారు. చాలా వెనుకబడి ఉన్న చిన్నమండెం, గాలివీడు తదితర మండలాల ఏపీయంలు, సీసీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్లు వేణుమాధవ్, మీనాకుమారి, డీయంజీ ఆనందబాబు, ఏపీయంలు శ్రీలక్ష్మి, చంద్రమోహన్, శ్రీనివాసులరెడ్డి, ధర్మరాజు, రెడ్డెయ్య, అన్ని మండలాల సీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, హాజరైన ఏపీయంలు, సీసీలు

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

గాలివీడు/చిన్నమండెం: వెనుకబడిన వర్గాల (బీసీ) వారికి చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం ఆయన పలువురు బీసీ నాయకులతో కలిసి గాలివీడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమస్యలపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలు, డిమాండ్లపై వినతిపత్రాన్ని తహసీల్దార్ భవానీకి, అలాగే చిన్నమండెం తహశీల్దార్ మల్లికార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ జనాభాను లెక్కించి రాజ్యాంగ పరిధిలో బీసీలకు చట్టబద్ధత కల్పించాలన్నారు. బీసీ సబ్‌ప్లాన్‌ను వెంటనే అమలు చేసి ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతి కల్పించుటలో రిజర్వేషన్ల విధానాన్ని అమలు చేయాలన్నారు. ఇతర కులాలను బీసీ జాబితాలో చేర్చకుండా నిరోధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ మహాసభ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో బీసీ రాజకీయ సంకల్పయాత్ర ఈనెల 10వ తేదీ నుంచి ప్రారంభమైందన్నారు. శనివారం ఈ యాత్ర గాలివీడు, చిన్నమండెం మండల కేంద్రాలకు చేరింది. కార్యక్రమంలో బీసీ నేతలు మునెయ్య, వెంకట్రమణ, నరసింహులు, జనార్దన, రాంమోహన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎస్ఏ అధికారుల తనిఖీ

సంబేపల్లె: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలపై సర్వశిక్షా అభియాన్ అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారి రాంమోహన్‌నాయుడు, ఐఇఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీనరసింహారాజు శనివారం విస్తృత తనిఖీ చేపట్టారు. ఎస్ఎస్ఏ సర్వేకి అన్ని పాఠశాలలు సిద్ధంగా ఉండాలన్నారు. గుట్టపల్లె గుదియవాండ్లపల్లె, దేవపట్ల ఉన్నత పాఠశాల, మినమరెడ్డిగారిపల్లె పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీఎల్ పెట్టినట్లు చెప్పారు. అయితే రిజస్టర్‌లో సీఎల్ నమోదు చేసుకోలేదని ఎంఈవో రామక్రిష్ణమూర్తికి తెలిపారు. ఈ విషయమై పై అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

పంట సాగు వివరాలను నమోదు చేయండి

రాయచోటిటౌన్: మండల వ్యాప్తంగా రైతులు సాగుచేసిన పంటల వివరాలను ఈ క్రాప్ యంత్రం ద్వారా నమోదు చేయాలని తహసీల్దార్ గుణభూషణ్‌రెడ్డి సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వోలు, వ్యవసాయశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పంటల వివరాలను గ్రామాలకు వెళ్లి ఈ క్రాప్ కింద నమోదు చేయాలన్నారు. అలాగే పంట నష్టపరిహారం అందని రైతుల ఖాతాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏవో వెంకటమోహన్, విస్తరణ ధికారులు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాయచోటి

ప్రసాద్	: జయజానకినాయక
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: లై
సోనీరాజ్	: జయజానకినాయక

గాలివీడు

పావని	: బాహుబలి-2

నియోజకవర్గ అభివృద్ధే ఆశయం : ఎమ్మెల్యే





చర్చావేదిక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాములు, హాజరైన ప్రజాసంఘాల నాయకులు

బద్వేలు: బద్వేలు నియోజకవర్గ అభివృద్ధే తన ఆశయమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే జయరాములు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ప్రజాక్షేత్రం పేరిట చర్చావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జయరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలన్న దృక్పథంతో ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరడం, బద్వేలు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గం చేయాలన్న ఆశయంతోనే జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తాగు, సాగునీరు, రోడ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, పక్కాగృహాల విషయంలో ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. బద్వేలు నియోజకవర్గంలో జరుగుతున్న భూ ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అట్లూరు మండలంలో జరిగిన భూకుంభకోణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో శక్తివంచన లేకుండా అభివృద్ధికి కృషి చేసినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో బాధితులకు న్యాయం జరిగే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు పలు సమస్యలపై చర్చావేదికలో చర్చించి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. చర్చావేదికలో ప్రజాసంఘాల నాయకులు, ఇతర నాయకులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొంకుల రాంబాబు, వర్మ, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్‌బాష (బిగ్‌బాస్), సామాజిక ప్రజా సంఘాల నాయకులు పుష్పరాజు, కొమ్మురాజు శ్రీను, బీసీ రమణ, జహంగీర్‌బాష, కొలవలి వేణుగోపాల్, సిపిఎం జిల్లా క్యాదర్శి ఆంజనేయులు, చంద్రశేఖర్, కేశవయ్య, శ్రీనివాసులరెడ్డి, కత్తి బ్రహ్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేయాలి

గోపవరం: మండలంలోని కాలువపల్లె పంచాయతీ, లక్కవారిపల్లె గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 415, 448/2ల్లో సుమారు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం లక్కవారిపల్లె గ్రామ సమీపంలో కబ్జాకు గురైన పొలాలను వారు పరిశీలించారు. గోపవరం మండలం కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు కొమ్ముకాశారని, వీటన్నింటిపైన ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జకరయ్య, చంద్రమోహన్ రాజు, శ్రీనివాసులు, బాబు, సంజీవ్, రాజేంద్రప్రసాద్, కొండయ్య, అనిల్, సాయి పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించుకోవాలి

బ్రహ్మంగారిమఠం: రానున్న వినాయకచవితి వేడుకలను పకడ్బందీగా నిర్వహించుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లకు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశాన్ని మండలాధ్యక్షుడు చక్రవర్తి ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం తహసీల్దార్ దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డిలు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను కమిటీ మెంబర్లు విధి నిర్వహణగా నిర్వహించుకోవాలని, అలాగే నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏఎస్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలో ఎక్కడైతే గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారో వారి గ్రామాలు, ఉత్సవ కమిటీ పేర్లను స్థానిక పోలీస్‌స్టేషన్ లో నమోదు చేయించుకోవాలని ఏఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో లెక్కల రమణారెడ్డి, జిల్లా ధర్మపరిరక్షణ సమితి మెంబర్ సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, వివిధ గ్రామాల కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

భూకబ్జాదారులను వదలొద్దు : సీపీఎం

కాశినాయన : మండల పరిధిలోని అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లె గ్రామపొలాల్లో పేదలకు భూములను ఇచ్చి, భూకబ్జాదారులను వదిలేద్దామనే ఆలోచన రాజంపేట ఆర్డీఓ మానుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం ఆయన మండల కేంద్రమైన నర్సాపురంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్కెంగుండ్ల పొలంలో భూములంతటినీ విచారణ చేయాలని ఆరు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 17, 18 తేదీల్లో ఈ టీంలు అక్కెంగుండ్ల పొలాల్లో విచారణ చేపట్టాయని, అందులో కొన్నింటిని పాక్షికంగా సర్వే చేయించడంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదన్నారు. మరిన్ని టీంలు కూడా సక్రమంగా విచారణ చేపట్టలేదని ఆయన ఆరోపించారు. రాజంపేట ఆర్డీఓ 17వ తేదీ టీంలతోపాటు అక్కెంగుండ్లకు వచ్చి పేదప్రజలతో, పాత్రికేయులతో మాట్లాడిన తీరును చూస్తే భూకబ్జాదారులను వదిలివేసే దోరణి స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ఆర్డీఓ పునరాలోచన చేసుకొని, బినామీ పట్టాలను రద్దు చేసిన తరువాతే పేదలకు భూపంపిణీ చేపట్టాలని వారు పేర్కొన్నారు. లేని ఎడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి అన్వేష్, కేవీపీఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

ఘనంగా కక్కయ్యస్వామి ఆరాధన మహోత్సవాలు

బ్రహ్మంగారిమఠం: కాలజ్ఞానకర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రియశిష్యుల్లో ఒక్కరైన కక్కయ్యస్వామి ద్వితీయ ఆరాధన మహోత్సవాలు గత మూడు రోజుల నుంచి మండల కేంద్రంలోని స్థానిక కక్కయ్య మఠంలో ఘనంగా నిర్వహించారు. ద్వితీయ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా శనివారం ఆఖరు రోజు కావడంతో స్వామి వారికి కక్కయ్యస్వామి, ముత్యమ్మలకు ఉదయం 5 గంటలకు సుప్రభాతం, 6గంటలకు నామార్చన, 7గంటలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఘనంగా స్వగ్రామమైన నరసనపల్లె గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. గత మూడు రోజుల నుంచి ద్వితీయ ఆరాధన మహోత్సవాలను కక్కయ్యస్వాముల వారి భక్త బృందం, శ్రీ ఆదిజాంబవ ధర్మరక్ష సమితి, గ్రామప్రజలు, భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.



గ్రామోత్సవంలో పాల్గొన్న నరసనపల్లె గ్రామ ప్రజలు

పోరుమామిళ్లలో తేలికపాటి వర్షం

పోరుమామిళ్ల: పట్టణంలో శనివారం ఉదయం దాదాపు 20 నిమిషాల పాటు తేలికపాటి వర్షం కురిసింది. ఆ సమయంలో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తడుస్తూనే చేరుకున్నారు. రోజూ ఈ జడివాన కురవడం కంటే మంచి పదునైన వర్షం కురిస్తే భూగర్భజలాలు పెరుగుతాయని, ఎండుతున్న పంటలకు ఊపిరి పోసినట్లు ఉంటుందని రైతులు భావిస్తున్నారు. వరుణ దేవుడు తమపై కనికరం చూపాలని రైతులు ప్రార్థిస్తున్నారు.

ఫ్రిష్ సర్వేతో పంచాయతీల అభివృద్ధి సాధ్యం

● క్రిష్ణ, పంచాయతీ సెక్రటరీ



బి.కోడూరు: ఫ్రిష్ సర్వేతో పంచాయతీలు పరిపుష్టిగా తయారవుతాయని, ప్రతి ఇంటిని జియోట్యాగ్ చేసి ఆ ఇంటికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నామని, దీని వలన భవిష్యత్తులో పంచాయతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని బి.కోడూరు పంచాయతీ సెక్రటరీ క్రిష్ణ పేర్కొన్నారు. ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్ర: మీ పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి ?

జ: బి.కోడూరు, ఎస్.పాపనపల్లె, మేకవారిపల్లె పంచాయితీలు ఉన్నాయి.

ప్ర: తాగునీటి సమస్య ఏమైనా ఉందా ?

జ: గ్రామాల్లో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు అందిస్తున్నాము.

ప్ర: ప్రతి నెలా ఎంత మందికి పింఛన్లు ఇస్తున్నారు ?

జ: బి.కోడూరులో 641లో, ఎస్.పాపనపల్లెలో 46, మేకవారిపల్లెలో 249 పింఛన్లు ప్రతి నెలా లబ్ధిదారుల ఇంటికివెళ్లి పింఛన్లు అందిస్తున్నాము.

ప్ర: నెలలో ఎప్పుడు పింఛన్లు పంపిణీ చేస్తారు ?

జ: ప్రతి నెలా 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పంపిణీ చేస్తాము.

ప్ర: వేలిముద్రలు పడనివారికి పెన్షన్లు ఎలా అందిస్తారు ?

జ: వేలిముద్రలు పడనివారికి ఐరిస్ ద్వారా పంపిణీ చేస్తాము. అవికూడా పనిచేయనప్పుడు పంచాయితీ కార్యదర్శి వేలిముద్రలతో నిజమైన లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తాము.

ప్ర: ఇంటిపన్నుల బకాయిలు ఎంతమేర వసూలైంది ?

జ: బి.కోడూరు పంచాయితీలో 91శాతం, ఎస్.పాపన పంచాయితీలో 100 శాతం, మేకవారిపల్లె పంచాయితీలో 80 శాతం పన్నులు వసూలు చేశాము.

ప్ర: డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది ?

జ: పంచాయతీల్లోని గ్రామాల్లో ఎప్పటికప్పుడు మురికిని కూలీలతో తొలగిస్తూ, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నాము.

ప్ర: సీసీరోడ్లు ఏఏ గ్రామాల్లో వేశారు ?

జ: బి.కోడూరు, ఎస్.పాపానపల్లె పంచాయతీలో వంద శాతం పూర్తి చేశాము. అరకొర ఉన్న సీసీరోడ్లను కూడా పూర్తిచేశాము.

ప్ర: గ్రామ పంచాయతీల్లో జనాభా ఎంత ఉన్నారు ?

జ: బి.కోడూరులో 4736మంది, ఎస్. పాపనపల్లెలో 345 మంది, మేకవారిపల్లె పంచాయితీలో 2,436మంది ఉన్నారు.

ప్ర: అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తున్నారా ?

జ: ఖచ్చితంగా సహకరిస్తున్నారు.

ప్ర: ఫ్రిష్ సర్వే ఉద్దేశమేమిటి ?

జ: పంచాయతీ వారిగా మౌలిక వసతులు ఎవరికి ఏ విధంగా ఉన్నాయి అనే దానిపై సర్వే చేస్తున్నాము. దీని వలన పంచాయతీలు పరిపుష్టిగా తయారై భవిష్యత్తులో ఆర్థికంగా ముందుకు వెళతాయని ఆయన అన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కొండాపురం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగలక్ష్మిరెడ్డి తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో శనివారం డీటీటీ పిచికారీ చేయించారు. పిల్లలకు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఉదయాన్నే గోరువెచ్చని నీటిని తాగాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా గండ్లూరు పునరావాస కాలనీలో కూడా డీటీటీ స్ప్రేచేయించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ షీబా పాల్గొన్నారు.

రైతులకు ఇక పాస్‌పుస్తకం సులభం

మైలవరం: అన్నదాతల కష్టాలు తీర్చేందుకు అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమున్నత నిర్ణయం తీసుకుంది. రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీని సులభతరం చేసే నూతన విదానానికి శ్రీకారం చుట్టారు. కేవలం 15 నిమిషాల వ్యవధిలో రైతులకు పాస్‌పుస్తకం ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మీసేవా కేంద్రానికి వెళ్లి పాస్‌పుస్తకం పొందేలా మార్గదర్శకాలు రూపొందించారు.

● రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
● మీసేవ కేంద్రాల్లోనే ప్రింటింగ్



● రైతులు తమ పొలాలకు సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తకం, టైటిల్ డీడ్‌కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఇందుకు చెక్ పెడుతూ ప్రభుత్వం స్వచ్ఛ సేవా కార్యక్రమానికి నాంది పలికింది. అందుకోసం జీవోఎంఎస్‌నెం.209ని విడుదల చేసింది. ఆ ప్రకారం రైతులు తమ భూములకు సంబంధించి సులభంగా మీసేవా కేంద్రాల్లోనే భూమి హక్కు పత్రాలు పొందవచ్చు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను తహసీల్దారు కార్యాలయాలకు రెవెన్యూ శాఖ కమిషనర్ నుంచి వచ్చాయి. రైతులకు భూమి హక్కు పత్రాలను ఏ ప్రాతిపదికన ప్రచురించి ఇవ్వాలనే విషయాలపై మీసేవా కేంద్రాలకు ప్రభుత్వం గైడ్‌లెన్స్ జారీ చేసింది. రైతులే తమ భూములను రెవెన్యూ వెబ్‌లాండ్‌లో మూటేషన్ చేయించుకున్న వెంటనే ఆ భూములకు సంబంధించి టైటిల్ డీడ్ పట్టాదారు పాస్‌పుస్తకం కోసం కాళ్లరిగేలా తిరిగేవారు. మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత అప్రూవల్ అయితే పాస్‌పుస్తకం ప్రింటింగ్‌కోసం వెళ్లేది. నెలల తరబడి పాస్‌పుస్తకాలు వచ్చేవి కావు. ఒక వేళ పాస్‌పుస్తకాలు వచ్చినా రెవెన్యూ సిబ్బంది వాటిని తిరిగి రైతులకు ఇవ్వడానికి తమ చేతివాటం చూపిస్తుండేవారు. ఇటువంటి విధానాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం స్వచ్ఛసేవా కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చింది. మీసేవా కేంద్రంలో ప్రింటింగ్ ఆఫ్ టైటిల్ డీడ్, పట్టాదారు పాస్‌బుక్కు అనే సేవను ప్రారంభించింది. ఈ పాస్‌పుస్తకాన్ని 13 భద్రతా నిబంధనలతో తయారు చేసింది.

● పాస్ పుస్తకాన్ని ఇలా పొందవచ్చు

ప్రభుత్వం కొత్తగా అమలులోకి తీసుకొచ్చిన ఈ సర్వీసు ద్వారా టైటిల్ డీడ్, పట్టాదారు పాస్‌పుస్తకం పొందాలంటే దరఖాస్తు చేసుకున్న రైతు ఇప్పటికే రెవెన్యూ రికార్డుల్లో ఖాతాదారుడై ఉండాలి. ఈ పుస్తకం పొందాలనుకునే ఖాతాదారుపేరు వెబ్‌ల్యాండ్ అడంగల్‌కు చెందిన 12 కాలంలలో రైతు పేరు తప్పనిసరిగా ఉండాలి. రైతులు తమ భూములను ఆధార్‌కార్డుతోపాటు, మొబైల్ నంబరు, తమ భూమి ఖాతాకు అనుసంధానం చేయించుకోవాల్సి ఉంటుంది. మీసేవలో రూ.35 సర్వీసు రుసుం జమ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తులో పేరు, ఆధార్, మొబైల్ నంబరు, వెబ్‌ల్యాండ్ ఖాతానంబరు, జిల్లా, మండలం, గ్రామం, సర్వే నంబరు, భూమి విస్తీర్ణం లాంటి విషయాలను పొందుపరచాలి. దరఖాస్తుదారుడు తన దరఖాస్తుతోపాటు తాను ఇచ్చే సమాచారం అవాస్తవం అయితే అధికారులు తనపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు బాధ్యత వహిస్తానంటూ డిక్లరేషన్ ఇవ్వాలి. అన్ని వివరాలు పూర్తి చేసిన తర్వాత మీసేవ నిర్వాహకులు టైటిల్‌డీడ్, పట్టాదారు పాస్‌పుస్తకాన్ని ప్రింట్ చేసి అందిస్తారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో పోటీ పడాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ లక్ష్మీరాజ్యం

జమ్మలమడుగు రూరల్: విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో క్రమశిక్షణతో పోటీ పడి చదువుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ లక్ష్మీరాజ్యం అన్నారు. శనివారం జమ్మలమడుగు శ్రీనివాస డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు హాజరై అధ్యాపకులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా అవగాహన చేసుకుని పట్టుదలతో లక్ష్య సాధన కోసం చదవాలన్నారు. బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడును దూరం చేసుకుని మంచిని గ్రహించాలని సూచించారు. పెద్దలను గౌరవించి తల్లి దండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చి పెట్టాలని ఆయన సూచించారు. మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తాతిరెడ్డి సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు మంచి వసతులు కలిగి ఉన్నారని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని చెప్పారు.
మహాభారతంలోని కథలను లైబ్రరీలోనూ, బుక్‌హౌస్‌ల్లోనూ విద్యార్థులు చదువుకుని మంచి జ్ఞానాన్ని సముపార్జించాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు. ఆటల పోటీల్లో గెలుపొందినవారికి వారు బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.రామకృష్ణుడు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రాయలసీమ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న కుంచం వెంకటసుబ్బారెడ్డి

జమ్మలమడుగు రూరల్: 1951లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పటి రాయలసీమ జిల్లాలను పునరేకీకరణ చేస్తూ ప్రత్యేక రాయలసీమ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జమ్మలమడుగు ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నందు ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ పొలికేక, మహాధర్నా, అక్టోబరు 26వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుంచి కర్నూలు మహానగరంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉంటుందన్నారు. అసంఖ్యాక జనావాహినితో రాయలసీమ ప్రజలు జరిగే అన్యాయాలను చాటేందుకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ కాకినాడ సభ తీర్మాణంలో ప్రతిపాదించిన వాటిని మరచిపోయారన్నారు. చిన్న రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించాల్సిన అవసరాన్ని ఎందుకు దాటవేస్తున్నారన్నారు. సుమారు 22 డిమాండ్లను ఆయన తెలిపారు.

సర్వేను పరిశీలించిన స్పెషల్ కలెక్టర్

కొండాపురం : మండలంలోని చామలూరు గ్రామంలో జరుగుతున్న సోషల్ ఎకనామిక్ సర్వేను జీఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ కలెక్టర్ నాగేశ్వర్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించిన విషయాలను గ్రామస్థులు, తహసీల్దార్లతో మాట్లాడారు. సర్వేలో పలు సందేహాలను ఆయన గ్రామస్థులకు నివృత్తి చేశారు.

ఇంటి నంబర్లు సరి చేసుకోండి

జమ్మలమడుగు: నగర పంచాయతీ పరిధిలోని ఇంటి పన్నులకు సంబందించి ఇంటి నంబర్లు తేడా ఉన్నయెడల నగర పంచాయతీ కార్యాలయానికి వచ్చి సరి చేసుకోవాలని కమిషనర్ లక్ష్మిరాజ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబందించి ఇంటి పన్ను రశీదు, ఆధార్‌కార్డు, ఇంటి యజమాని ఫోన్ నంబరు కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

● మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

● ఎర్రగుంట్ల - 9441112349
● ముద్దనూరు - 8099575259
● జమ్మలమడుగుటౌన్ - 9948300003
● జమ్మలమడుగురూరల్- 9848855313
● మైలవరం - 9912265711
● పెద్దముడియం - 9494835608
● కొండాపురం- 9440941345

పరివర్తన కార్యక్రమానికి తరలిన ప్రజలు


బస్సులలో తరలి వెళుతున్న పోలీసులు, ప్రజలు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు అర్బన్ పోలీసు స్టేషన్ వద్ద నుంచి శనివారం ఉదయం సుమారు మూడు బస్సుల్లో 200 మంది ప్రజలు కడపకు తరలి వెళ్లారు. జిల్లా ఎస్పీ జడ్పీ సమావేశ భవనంలో కడపలో జరిగిన పరివర్తన సమావేశానికి మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ తదితర ఆటల్లో డబ్బులు పోగొట్టుకున్న వారిని జమ్మలమడుగు అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్, రూరల్ సీఐ ఉమామహేశ్వర్‌రెడ్డి, వారి సిబ్బంది తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హనుమంతు, హెడ్‌కానిస్టేబుల్ నూర్‌బాష తదితరులు సీపీవోలు కడపకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కడపు వెళుతున్న ప్రజలు భవిష్యత్తులో మట్కా తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగ ఉండి మంచి పరివర్తనతో జీవనం సాగిస్తూ కుటుంబ సంక్షేమం కోరుతూ జీవించాలని వారికి సూచించారు.

సినిమా గ్రేడ్

జమ్మలమడుగు

టీపీఆర్:	జయజానకి నాయకి
టీఎన్ఆర్:	ఫిదా
సాయిరాం :	నేనే రాజు నేనే మంత్రి

ఫొటోగ్రాఫర్లలో ఐక్యత పెరగాలి



మాట్లాడుతున్న ఫొటోగ్రాఫర్ల కమిటీ అధ్యక్షుడు బండి నాగప్రసాద్

జమ్మలమడుగు రూరల్: ఫొటోగ్రాఫర్లలో ఐక్యత పెరగాలని ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బండి నాగప్రసాద్ అన్నారు. శనివారం జమ్మలమడుగులోని ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాలకు చెందిన ఫొటో గ్రాఫర్లు పట్టణంలో ఉదయం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండులోని గాంధీ విగ్రహం, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాయత్రి వృద్ధాశ్రమంలో చీరలు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, గూడెం చెరువు మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులకు బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ఎస్‌వీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లకు జీఎస్టీ భారం పడ బోతోందన్నారు. ఉపాధ్యక్షుడు లోటన్‌సాగారి ఫకృద్దీన్, హెచ్.కిరణ్‌కుమార్, సెక్రటరి శ్యాంకుమార్, ట్రెజరర్ జనార్దన్ , జాయింట్ సెక్రటరి గురునాథ్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, చౌడం శ్రీనివాసులు, స్వామి, గురుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

హజ్‌యాత్రకు బయలుదేరిన హాజీలకు శుభాకాంక్షలు

కడప, రవీంద్రనగర్ : కడప నుంచి హజ్‌యాత్రకు బయలుదేరిన హాజీలకు, ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ అబ్దుల్ వాజీద్ హాజీలకు శుభాకాంక్షలు తెలిపారు. హజ్‌యాత్రకు అవకాశం రావడంతో అదృష్టం అన్నారు. హజ్‌యాత్ర విజయవంతం కావాలన్నారు. ఈ యాత్రికులు శుక్రవారం రాత్రి 11.30 గంటలకు 7 రోడ్ల సర్కిల్ నుంచి బస్సు ద్వారా బయలు దేరి శనివారం ఉదయం హజ్‌హౌస్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో హాజీలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు టాలెంట్ షో



వివిధ వేషధారణలో చిన్నారులు

కడప, ఎర్రముక్కపల్లె : విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు టాలెంట్ షో నిర్వహిస్తున్నట్లు పుష్పగిరి విద్యా సంస్థల అధినేత జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షుడు ఎం.వివేకానందరెడ్డి పేర్కొన్నారు. చిన్నచౌక్ పుష్పగిరి రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్లో శనివారం పుష్పగిరి కల్చరల్‌క్లబ్, జూటూరు ఎల్‌జీ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో నృత్యం. ఏకపాత్రాభినయం, పాట పోటీలు చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షహనాబ్, ఎల్‌జీ గ్రూప్ మహేష్ పాల్గొన్నారు.

రక్తదానం చేయండి - ప్రాణాలు కాపాడండి



కడప, అర్బన్ : రక్తదానం ప్రతి ఒక్కరూ చేయాలని అలా చేయడం వల్ల ఒకరి ప్రాణాలు కాపాడిన వారమవుతామని హరూX వీలర్ మేనేజింగ్ డైరెక్టర్ ఆసిఫ్ బాష, ఖూX కారిష్టా అసోసియేషX అధ్యక్షుడు మన్సూర్‌అలీఖాX అన్నారు. శనివారం హరూX ఆటోమెటిక్స్ ఆవరణలో హరూX గ్రూప్స్, ఖూX కారిష్టా సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖూX కారిష్టా వర్కింగ్ ప్రెసిడెంట్ తారీఖ్‌ఆలీ, ఉపాధ్యక్షుడు పటాX సోహైల్, డైరెక్టర్ అంజద్‌అలీఖాX , గౌస్, మౌలా, ఆలీ, సయ్యద్, అజ్మతX , సుహైల్, జావీద్, నిస్సార్, అబుబకర్, సభ్యులు తన్వీనర్, జిలాX తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ సదస్సు

కడప, అర్బన్ : కేవోఆర్‌ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఐసెX స్రషో రోబోటిక్స్ మీద రెండు రోజుల వర్కుషాపులో శనివారం రెండో రోజు జాతీయ సదస్సు ఘనంగా ముగిసింది. రోబో కార్ట్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో రీసోర్స్ పర్సX వినీతX వార్ సాంకేతిక పరిజ్ఞానం గురించి పూర్తిగా వివరించారు. రోబోటిక్స్ ప్రాముఖ్యం ఉపయోగాలు విద్యార్థులకు తెలిపారు. రోబోటిక్స్ ప్రయోగాత్మకంగా వివిధ విభాగాలలో ఏ విధంగా ఉపయోగించవచ్చు ప్రదర్శించి చూపారు. కళాశాల ఛైర్మX శివానందరెడ్డి, డైరెక్టర్ మోహX , ఈసిఈహెచX ఓడీ చంద్రకళ కో-ఆర్డినేటర్ శాంతమ్మ, వి.నాగేంద్ర, విద్యార్థి, కో-ఆర్డినేటర్స్ వెంకటేశX భరతX కుమార్ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వారెంట్ కేసుల జడ్జిమెంట్‌కు సహకరించాలి

● కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా ప్రధాన జడ్జి శ్రీనివాస్






సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన జడ్జి శ్రీనివాస్, హాజరైన జ్యుడీషియల్, పోలీస్ అధికారులు

కడప లీగల్ : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పెండింగ్ కేసులతో పాటు, వారంట్ కేసుల జడ్జిమెంట్‌కు కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సహకరించాలని జిల్లా ప్రధాన జడ్జి జి. శ్రీనివాస్ సూచించారు. జిల్లా కోర్టు ఆవరణలోని డీఎస్‌ఎస్‌ఏ కార్యాలయంలో శనివారం కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులైన కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ బాపూజీ అట్టాడా, డీఎస్‌ఎస్‌ఏ కార్యదర్శి, యు.యు. ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాస్ మాట్లాడుతూ విస్తృత న్యాయసేవలకు పోలీస్, రెవెన్యూశాఖల సమన్వయం అందించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్‌శాఖల పరిధిలోని వారంట్ కేసులకు త్వర గా జడ్జిమెంట్ చేయాలని హైకోర్టు సూచించిందన్నారు. అలాగే 2012 ముందున్న అన్ని రకాల పెండింగ్ కేసుల పరిష్కరించాలని పేర్కొందని చెప్పారు. ఈ సమావేశంలో సెంట్రల్ జైలు సూపరింటెండెంట్, ఫారెస్ట్, ఎక్సైజ్‌శాఖల ముఖ్య అధికారులు, జ్యుడీషియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా సాగుతున్న క్రికెట్ మ్యాచX లు

158 పరుగులు చేసిన చిత్తూరు బ్యాట్స్‌మెన్ ధరణికుమార్ ● 4 వికెట్లు తీసిన క్రిష్ణా బౌలర్ సుబాన్



కడప, స్పోర్ట్స్ : కడప నగరంలోని వైఎస్‌ఆర్‌ఆర్, ఏసీఏ, కేఎస్‌ఆర్‌ఎం, కేవోఆర్‌ఎం ఇంజనీరింగ్ క్రికెట్ క్రీడామైదానంలో జరుగుతున్న అండర్-16 అంతర్‌జిల్లా క్రికెట్ పోటీల్లో చిత్తూరు, క్రిష్ణా జిల్లా మ్యాచX లో చిత్తూరు బ్యాట్స్‌మెX ధరణి కుమార్ 158 పరుగులు చేయగా ఇటు క్రిష్ణా బౌలర్ 4 వికెట్లు తీశారు.

వైఎస్‌ఆర్‌ఆర్ ఏసీఏలో...

చిత్తూరు-క్రిష్ణా జిల్లాల మ్యాచX లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చిత్తూరు 105.5 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో ధరణి కుమార్ 158 పరుగులు చేశారు. క్రిష్ణా బౌలింగ్‌లో సుబానీ 4 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన క్రిష్ణా జట్టు 3 ఓవర్లలో 9 పరుగులు చేసి వికెట్లు ఏమీ కోల్పోలేదు.

కేఎస్‌ఆర్‌ఎంలో... తూర్పు, పశ్చిమ గోదావరి జట్ల మధ్య మ్యాచX లో తూర్పుగోదావరి టాస్ గెలిచి ఫీలింగ్ ఎంచుకుంది. పశ్చిమగోదావరి 48.2 ఓవర్లలో 64 పరుగులకు ఆలౌట్‌అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన తూర్పు గోదావరి 45 ఓవర్లలో రెండు వికెట్లు నష్టానికి 108 పరుగులు చేశాడు. ఇందులో సూర్య చైతన్య 64 పరుగులు చేశారు.

కేవోఆర్‌ఎంలో... విశాఖ, నెల్లూరు మ్యాచX లో విశాఖ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. నెల్లూరు 68.5 ఓవర్లలో 180 పరుగులకుఆలౌట్‌అయింది. ఇందులో భరద్వాజ్ 59 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన విశాఖ 22 ఓవర్లలో 88 పరుగులు చేసి రెండు వికెట్లు కోల్పోయింది. ఇందులో నితీష్ 51 పరుగులు చేశారు.

రైతులకు అండగా 'ఆత్మ'

లాభసాగు వ్యవసాయమే లక్ష్యం ● ఏడీఏ వెంకట నరసింహారెడ్డి

కడప, ఐటిఐ సర్కిల్ : రైతులకు లాభసాటి వ్యవసాయ ఉత్పత్తులను సాధించి పెట్టడానికి ఆత్మ అండగా ఉంటుందని కడప వ్యవసాయ డివిజX అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. వెంకట నరసింహారెడ్డి పేర్కొన్నారు. కడప వ్యవసాయ డివిజX కార్యాలయంలో శనివారం ఆత్మ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడీఏ ఏ.వీ, నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు లాభసాటి వ్యవసాయ ఉత్పత్తులను సాధించిపెట్టడానికి ఆత్మ వెన్నంటి ఉంటుందన్నారు. ఎవరైనా రైతులు నూతన పద్ధతుల్లో పంటలను సాగుచేయడానికి ముందుకు వస్తే అలాంటి వారిని ప్రోత్సహించటానికి వ్యవసాయ శాఖ, ఆత్మ, పశుసంవర్ధక శాఖలు చేయూతనిస్తుందన్నారు. రైతులకు నష్టాలు లేని వ్యవసాయ పద్ధతులను వివరించి వారిని ప్రోత్సహించటానికి ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ పొలంబడి, పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాలను నిర్వహించి వారిని చైతన్యవంతులను చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను రక్షించుకోవడానికి అవసరమైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప మండల వ్యవసాయశాఖ అధికారి రామక్రిష్ణయ్య, ఆత్మ బీటీఎం సునీల్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ, పెండ్లిమర్రి ఏఓ నాగాచరణి, రైతులు, ఆత్మ కమిట సభ్యులు తదితరులు పాల్గొన్నారు,





సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ వెంకట నరసింహారెడ్డి, హాజరైన ఆత్మ కమిటీ సభ్యులు, రైతులు

కేసుల పరిష్కారంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి

● జిల్లా ప్రధాన జడ్జి జి. శ్రీనివాస్

కడప లీగల్ : కేసుల పరిష్కారంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని జిల్లా ప్రధాన జడ్జి యు.యు. ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని డీఎల్‌ఎస్‌ఏ కార్యాలయంలో జ్యుడీషియల్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 ముందున్న అన్ని రకాల కేసులను మార్చి 31 నాటికి పరిష్కరించాలని సుప్రీంకోర్టు, హైకోర్టు సూచించిందన్నారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలోని ఆయా కోర్టుల పరిధిలోని అన్ని రకాల పెండింగ్ కేసులను పరిష్కరించాలన్నారు. లోక్ అదాలత్ లక్ష్యాలను సాధించాలన్నారు. డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యు.యు. ప్రసాద్, నాలుగో అదనపు జిల్లా జడ్జి జి అన్వర్‌బాషా, ఒకటో అదనపు జిల్లా జడ్జి వి.వి శ్రీనివాస్ మూర్తి పలు రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. జూవైనల్ యాక్టు గురించి వివరించారు. అరెస్టు విషయంలో మైనర్‌ను మేజర్‌గా చూపిస్తూ కోర్టులో ప్రొడ్యూస్ చేస్తున్నారన్నారు. ఈ సమావేశలో జిల్లాలోని ఆయా కోర్టుల న్యాయాధికారులు పాల్గొన్నారు.

ఆరాధనలో సింహాద్రిపురం కళాకారుల ప్రతిభ

సింహాద్రిపురం: బ్రహ్మంగారిమఠంలో జరిగిన కక్కయ్య, ముత్యమ్మ ఆరాధన భజన పోటీల్లో విశేష ప్రతిభ చూపి సింహాద్రిపురం భజన కళాకారులు ప్రశంసలు అందుకున్నారు. సింహాద్రిపురం ఆదిజాంబవదర్మ రక్షా సమితి ప్రముఖ్ గంగాధర ఆధ్వర్యంలో బి.మఠంలో జరిగిన కక్కయ్యస్వామి ఆరాధనకు భజన కళాకారులు తరలివెళ్లారు. ఈ భజనలో ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసిస్తూ సన్మానించారు. కార్యక్రమంలో ఆదిజాంబవధర్మరక్షా సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూకల రవీంద్ర, కళాకారులు పుల్లయ్య, గంగులప్ప, గోపాల్, చిన్నమల్లయ్య, చౌడానందం తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ సంఘ ఎన్నికలకు నామినేషన్

పులివెందుల టౌన్: 28వ తేదీ జరిగే ఉద్యోగుల గృహ నిర్మాణ సంఘ ఎన్నికలకు పలువురు నామినేషన్ దాఖలు చేశారు. శనివారం స్థానిక ఎన్జీఓ సభాభవనంలో గృహ నిర్మాణ సంఘ ఎన్నికల గెలుపుపై ఎన్జీఓ నేతలు, డైరెక్టర్ అభ్యర్థులు సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్, తాలూకా ఎన్జీఓ నేతలు జగన్నాథరెడ్డి, కృష్ణారెడ్డి, సుకుమార్, పద్మావతమ్మ, రమణమ్మ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో సమర్థులే గెలుస్తారన్నారు. మాకు సంపూర్ణ మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాలూకా ఎన్జీఓ సంఘం, గృహ నిర్మాణ సంఘ సభ్యులంతా ఐక్యంగా ఉన్నామని, మా ప్యానెల్ గెలుపు ఖాయమన్నారు. అనంతరం వారు స్థానిక బొగ్గుడుపల్లె సొసైటీ కార్యాలయంలో నామినేషన్ వేశారు. అనేక మంది ఉద్యోగులు ఎన్జీఓ నేతలు, డైరెక్టర్ అభ్యర్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ అభ్యర్థి గురుప్రసాద్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కేవిరంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నిత్యపూజయ్య, ట్రెజరర్ శ్రీనివాసులు, రాయచోటి నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, జయచంద్ర, బాబాసింగ్, రమణారెడ్డి, మునెప్ప, చిన్నపుల్లయ్య, కిషోర్, శిఖామణి, పలువురు నేతలు పాల్గొన్నారు. 143 మంది సభ్యులున్న ఉద్యోగుల గృహ నిర్మాణ సంఘ ఎన్నికలకు 9 మంది డైరెక్టర్లు పోటీలో నిలిచారని వారు తెలిపారు.


నామినేషన్ దాఖలు చేస్తున్న ఎన్జీఓ నేతలు

పరిశుభ్రతతో వ్యాధులు దూరం


అంబకపల్లెలో మురికినీటిలో పైరిత్రం చలుతున్న వైద్యసిబ్బంది

లింగాల: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఇళ్లపరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు రావని పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ప్రజలకు సూచించారు. శనివారం అంబకపల్లెలో వైద్యసిబ్బంది పర్యటించారు. ఈ సందర్భంగా మురికినీరు ఉన్నచోట లార్వా వృద్ధిచెందకుండా పైరిత్రం పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదన్నారు. ఎవరికైనా జ్వరాలు వచ్చినట్లు లక్షణాలు కనిపిస్తే రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. పగటిపూట కుట్టే దోమలు చాలా ప్రమాదకరమని సాయంత్రం 5 గంటలు దాటిన వెంటనే తలుపులు, కిటికీలు వేసి దోమతెరలు వాడాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, సౌభాగ్యమ్మ, అంగన్వాడీ కార్యకర్త సూర్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వనిత కార్డును సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల టౌన్: ఆర్టీసీలో ప్రయాణికులకు అందిస్తున్న వనిత కార్డును సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం అజ్మతుల్లా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో వనిత కార్డుల జారీకి నిర్వహించిన పక్షోత్సవాల్లో ఆయన మాట్లాడుతూ వనిత కార్డు రూ. 100తో కొనుగోలు చేస్తే ఆర్టీసీ బస్సుల్లో 10శాతం రాయితీ పొందవచ్చన్నారు. దీనికి రెండేళ్ల వినియోగించవచ్చన్నారు. అంతేకాకుండా రూ. 2లక్షల వరకు బీమా ఉంటుందన్నారు. మరో రూ. 20 చెల్లిస్తే వ్యక్తిగత కార్డులను కుటుంబంలోని అందరికీ రేషన్ కార్డు ఆధారంగా ఇస్తామన్నారు. ఈ కార్డుతో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సుల్లో రాయితీ ఇస్తారన్నారు. కావున ప్రయాణికులు వనితకార్డును సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో ప్రయాణికులను కోరారు.

ఘనంగా శనిత్రయోదశి పూజలు

సింహాద్రిపురం: నిడివెలగల ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాస చివరి శనివారం శని త్రయోదశి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు మధుసూదనాచారి ఆధ్వర్యంలో నవగ్రహ పూజ, తైలాభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

నేడు భాగవత ప్రవచనం

వేంపల్లె: తాటిమాకులపల్లె గురివిరెడ్డి స్వామి ఆశ్రమంలో ఆదివారం ఉదయం విశేష భాగవత ప్రవచనం ఉంటుందని కార్యక్రమ నిర్వాహకులు శివారెడ్డి తెలిపారు. విజయవాడకు చెందిన రామానుజ జీయర్ స్వామి ఈ ప్రవచనం చెబుతారని, ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ప్రజలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలకు పూర్వవైభవం తెస్తాం


పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి

సింహాద్రిపురం: కోవరంగుట్టపల్లె పాఠశాలకు పూర్వవైభవాన్ని తీసుకొస్తామని ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం కోవరంగుట్టపల్లె ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులతో నిర్వహించిన ఆత్మీయ అభినందన, స్వాగత సమావేశంలో విద్యార్థుల ప్రగతి కోసం పాటుపడుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. అదే స్ఫూర్తిని కొనసాగించేందుకు బదిలీపై విచ్చేసిన నూతన ఉపాధ్యాయులను స్వాగతిస్తూ కమిటీ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాఠశాల కమిటీ, గ్రామస్థుల సహకారంతో పూర్వవైభవం తీసుకొస్తూ పాఠశాలల ఖ్యాతిని దశదిశలా చాటుతామన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నరేంద్ర మాట్లాడుతూ గతంలో ఎంతో పేరుగాంచిన పాఠశాలలో పనిచేయడం ఎంతో గర్వకారణమని పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు కృషిచేస్తామన్నారు. ప్రాథమిక పాఠశాల కమిటీ ఛైర్మన్ నర్సోత్తమరెడ్డి, ఎంపీటీసీ ఆదినారాయణ, పాఠశాలల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, విశ్రాంత డీఈ, పీఈటీ, తెలుగు పండిట్లు లక్ష్మిరెడ్డి, కొండారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉత్సవ సమితి సమావేశం

పులివెందుల టౌన్: స్థానిక శ్రీమిట్టమల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించనున్నట్లు సమితి కోఆర్డినేటర్లు భానుప్రకాష్, దినేష్ గుప్త, బ్లడ్‌బ్యాంక్ రాజులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వినాయక నిమజ్జనోత్సవం చేసేందుకు మిట్టమల్లేశ్వరస్వామి కళ్యాణమండపంలో ఆదివారం ఉదయం 7 గంటలకు సమితి సమావేశం జరుగుతుందన్నారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు, నిమజ్జన ఏర్పాట్లపై చర్చించేందుకు అన్ని రాజకీయ పార్టీ నేతలతో, మతపెద్దలతో, వివిధ సంఘాల వారితో, వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసే నిర్వాహకులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. మున్సిపల్, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులను కూడా ఆహ్వానించామని, వినాయక ప్రతిమలను ఏర్పాటుచేసే వారు తప్పకుండా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

స్పోర్ట్స్ కోటాలో ట్రిపుల్ఐటీకి తేజస్విని



సింహాద్రిపురం: రాష్ట్రంలో నాలుగు ట్రిపుల్ ఐటీలకు స్పోర్ట్స్‌కోటా కింద 20సీట్లు కేటాయించగా అందులో అంకాళమ్మగూడూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని తేజస్వినికి సీటు వచ్చినట్లు పాఠశాల పీఈటీ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. తేజస్విని 10లో 8.7జీపీఏ సాధించింది. ఈ విద్యార్థిని 2015-16లో జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొన్నందుకు సీటు వచ్చిందన్నారు. తేజస్విని సీటు సాధించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

వే బ్రిడ్జితో రైతులకు సమయం, ఖర్చు ఆదా


లింగాలలో ఏర్పాటు చేసిన వేబ్రిడ్జిని ప్రారంభిస్తున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి

లింగాల: లింగాల వేబ్రిడ్జి ఏర్పాటుతో రైతులకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని వైసీపీ నేత వైఎస్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. లింగాలలో సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఏర్పాటు చేసిన వేబ్రిడ్జిని శనివారం ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ మండల రైతులు అరటి, చీనీ పంటలు విరివిగా సాగుచేస్తున్నారు. వ్యాపారులకు అమ్మినప్పుడు కాటా వేసేందుకు అటు పులివెందులకు గానీ, ఇటు వెలిదండ్లకు గానీ వెళ్లాల్సి ఉండేది. దీంతో రైతుకు ఖర్చు, సమయం ఎక్కువ అవుతుండేది. లింగాలలో వేబ్రిడ్జి ఏర్పాటు వలన రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎంపీపీ సుబ్బారెడ్డి, ఉపఎంపీపీ సూర్యనారాయణ, జడ్పీటీసీ అనసూయమ్మ, ఎంపీటీసీ లక్ష్మీనారాయణమ్మ, సర్పంచు పద్మావతి, పాల్గొన్నారు.

భూమి పన్ను వసూలు

వేముల: బచ్చయ్యగారిపల్లెలోని భూములకు అధికారులు పన్ను వసూలు చేశారు. శనివారం వీఆర్వో గోపీనాథ్ ఆధ్వర్యంలో గ్రామ భూములకు ఎకరాకు ఐదు రూపాయల ప్రకారం పన్ను వసూలు చేశారు. వీఆర్వో మాట్లాడుతూ పదేళ్ల పన్నులు వసూలు చేశామన్నారు. రైతులు పాల్గొన్నారు.

పాపాఘ్నిలో ఆంజనేయ చిత్రం


చైతన్య విద్యార్థులు వేసిన ఆంజనేయ స్వామి చిత్రం

వేంపల్లె: వేంపల్లె చైతన్య హైస్కూల్ విద్యార్థులు వీరన్నగట్టుపల్లె సమీప పాపాఘ్ని నదిలో ఆంజనేయస్వామి చిత్రాన్ని వేశారు. గండి శ్రావణమాసోత్సవాలను పురస్కరించుకుని కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల రంగులతో పెద్ద ఆంజనేయస్వామి చిత్రాన్ని నదిలో వేశారు. గండికి వచ్చిన భక్తులు విద్యార్థులు వేసిన చిత్రాన్ని బ్రిడ్జిపై నుంచి ఆసక్తిగా తిలకించారు.

అభివృద్ధి పనులు శాశ్వతమైనవి : పుట్టా



కార్యక్రమంలో మాట్లాడుతున్న సుధాకర్‌యాదవ్, కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

చాపాడు: రాజకీయాలు శ్వాశ్వతం కాదని, ప్రజలకు చేసే సేవ, అభివృద్ధి పనులు శాశ్వితమైనవని మైదుకూరు టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. చాపాడులో శనివారం వైసీపీకి చెందిన 70 కుటుంబాలవారు టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ప్రభాకర్‌రెడ్డి, బయపురెడ్డి, జోగిరెడ్డి, దొరసానిరెడ్డి, సుబ్బరాయుడు, సుబ్బారావు, ఇంకా 60 కుటుంబాల వారు ఉన్నట్లు సుధాకర్‌యాదవ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు అన్నివిధాల అండగా ఉంటానన్నారు. టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన తపన అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు వ్యవసాయం ప్రధానమైనది కాబట్టి రాజోలి ఆనకట్టను నిర్మిస్తే సుమారు 4 టీఎంసీల సాగు నీరు పొందవచ్చన్నారు. తెలుగుగంగకు అయిదు టీఎంసీల సాగునీరు విడుదల చేస్తే దువ్వూరు, బి.మఠం మండలాలకు ఉపయోగపడతాయన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో టీడీపీ రోజు రోజుకు బలపడుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో సుధాకర్‌యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్లు మల్లం వెంకటసుబ్బయ్యయాదవ్, రామాంజనేయులు, మండల తెలుగుయువత అధ్యక్షులు నారపురెడ్డి, ఉపాధ్యక్షుడు వీరశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకులు అక్బర్, రామచంద్రారెడ్డి, నాయబ్‌రసూల్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుపై దుష్ప్రచారమా ?



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న
రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

దువ్వూరు: కడప, పులివెందుల వైసీపీ కార్యకర్తలు, శిల్పా మోహన్‌రెడ్డి సమీప బంధువులు నంద్యాల ఓటర్లకు డబ్బులు పంచుతూ అడ్డంగా దొరికినా చంద్రబాబు నంద్యాలలో డబ్బు సంచులు దించుతున్నారని దుష్ప్రచారం చేయడం హాస్యాస్పదమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. శనివారం దువ్వూరులోని కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ రమణయ్యనాయుడు స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌కు ప్రజలపై నమ్మకం లేక డబ్బు సంచులను, సారా బాటిళ్లను నమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. అందరూ జగన్ మాదిరే డబ్బు పంపకంపైనే ఆధారపడుతున్నట్లు భావిస్తున్నారని, ఇది నీచ రాజకీయానికి పరాకాష్ట అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి 30 వేల మెజార్టీతో గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కటారి కృష్ణ, టీడీపీ మండల నాయకులు బందే ఖాన్, శివారెడ్డి పాల్గొన్నారు.

మురికినీటిలో తాగునీటి పథకం

మైదుకూరు: పట్టణంలోని శాంతినగర్‌లోని తాగునీటి పథకం మురికికుంటగా మారింది. మురికినీరు పోయేందుకు ఉన్న కల్వర్టు పూడికతో నిండిపోయింది. కల్వర్టులో పూడికను తొలగించాలని స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి తెలిపినా పట్టించుకోలేదని వారు పేర్కొన్నారు. ఈ నీటి పథకం వద్దకు శాంతినగర్‌తో పాటు ఆర్‌సీఎం చర్చి, మాబునగర్, జోప్‌పేట బద్వేలు రోడ్డులోని పలువురు నీరు పట్టుకునేందుకు చాలామంది వస్తుంటారు. అంతేగాక విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు ఎక్కువ సంఖ్యలో నీళ్లు పట్టుకపోతుంటారు. కాగా కల్వర్టు పూడికతో నిండిపోవడంతో నీళ్లు నిలబడ్డాయి. ఇప్పుడు వర్షాలు పడుతుండటంతో మురికి నీరు ఎక్కువ నిలబడే అవకాశముంది.



నీటి పథకం వద్ద నిలిచిన మురికినీరు

ఆలయాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

మైదుకూరు: అనంతపురం జిల్లా హిందూపురంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయాన్ని కూల్చి అమ్మవారి విగ్రహాన్ని చోరీ చేసిన వారిపై కఠిన శిక్ష విధించాలని ఆర్యవైశ్య సంఘాల నాయకులు వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. హిందూపురంలో శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకుందని, ఆలయాన్ని కూల్చడం హిందూమతాన్నే కించపరచినట్లని సభ అధ్యక్షుడు తల్లం వెంకటసుబ్బయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్, వాసవీక్లబ్ డిప్యూటీ గవర్నర్ తల్లం సుధాకర్, అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి సతీష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పేర్కొన్నారు. అయితే పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకోవడం అభినందనీయమని, భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండేలా వారిపై కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

అంజన్న, వెంకన్నకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో అంజన్న,
ప్రత్యేక అలంకారంలో శ్రీ వేంకటేశ్వరస్వామి మూలవిరాట్

ఖాజీపేట: శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల పరిధిలోని కె.సుంకేసుల, ఆంజనేయ కొట్టాలు తదితర గ్రామాలలో శ్రీ వీరాంజనేయస్వామి వెలిశాడు. ఆయా గ్రామాల భక్తులు స్వామివారికి ఆకు పూజ నిర్వహించారు. వేకువజామునే ఆలయాలకు చేరుకొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తమభక్తిని చాటుకున్నారు. చివరి శనివారం కావడంతో అంజన్నను భక్తి శ్రద్ధలతో పూజించారు.

ప్రత్యేక అలంకారంలో శ్రీ వేంకటేశ్వరస్వామి

ఖాజీపేట వక్కిలేరు సమీపంలోని కోటంగరువాయపల్లెలో శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. ఈ ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తమ భక్తిని చాటుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించారు.

జనసంచారం వున్న చోటే ఎర్రదుంగలు

- దొంగల బరితెగింపుకు నిదర్శనం
- 12 దుంగలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న దుంగలు

ఖాజీపేట: డబ్బుకు లోకం దాసోహమన్నట్లుగా ఎన్ని దెబ్బలు పడినా, ఎన్నిసార్లు జైలుకు వెళ్లినా డబ్బు ముందు ఇవేవి దుంగల దొంగలకు కనిపించడం లేదు. స్థానిక దొంగలు ఊరుకున్నా తమిళ తంబీలు బరితెగిస్తూనే వున్నారు. అదుపు చేసేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా, లక్షల రూపాయలను చిటికెలో సంపాదించాలన్న లక్ష్యం ముందు ఇవేవి ఫలించనట్లే అయింది. శుక్రవారం రాత్రి కూడా దుంగలు తరలిస్తున్నారనే సమాచారంతో ఖాజీపేట పోలీసులు దాడిచేయగా ఖాజీపేట పట్టణానికి దగ్గరలోని పత్తూరు నుంచి నాగపట్నంకు వెళ్లేదారి జాతీయరహదారి పక్కనే గడ్డిలో 12 దుంగలను దాచి వుంచ గా వాటిని స్వాధీనం చేసుకొని పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. జాతీయ రహదారి పక్కన గ్రామాల సమీపంలో దుంగలను దాచడం ఇంటి దొంగల ప్రమేయం కూడా వుండచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనప్పటికీ స్మగ్లర్లు, అటు పోలీసులు, ఇటు అటవీశాఖకు సవాల్ విసురుతూనే వున్నారు. భవిష్యత్తులోనైనా వీరి సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో వేచి చూడాల్సిందే.

ముమ్మరంగా వరి నాట్లు



వరినాట్లు వేస్తున్న
మహిళా కూలీలు

చాపాడు: మండలంలోని కుందూ నది తీరం వెంబడి, ఫిల్టర్ల కింద రైతులు వరి నాట్లు వేస్తున్నారు. కుందూ నదికి ఇటీవల సాగు నీరు రావడంతో ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. మడూరు, సీతారామపురం, అయ్యవారిపల్లె, తిమ్మాయపల్లె, నక్కలదిన్నె, ఇంకా కొన్ని గ్రామాల పరిధిలో వరి నాట్లు నాటుతున్నారు. ఇప్పటికే నారు కయ్యలు సిద్ధం చేశారు. జీలుగలు, పచ్చిరొట్టె ఎరువును వేశారు. ట్రాక్టర్లతో జీలుగను భూమిలో దమ్ము చేస్తున్నారు. కూలీలకు పనులు దొరుకుతున్నాయి. ఒక్కో కూలి రోజుకు రూ.250 నుంచి రూ.500 వరకు సంపాదిస్తున్నారు. చాపాడు చానెల్‌కు సాగునీరు రానందున మండలంలోని చాలా గ్రామాల్లో నారుకయ్యలు వేయలేదు. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో మాత్రమే వరి పైరు సాగు చేస్తున్నారు.

మంత్రి ఆదిని బర్తరఫ్ చేయాలి

మైదుకూరు: ఎస్సీ, ఎస్టీల పట్ల అనుచిత వాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు నర్రా వెంకటసుబ్బయ్య, బండి పుల్లయ్య, ఎం.చిన్న మాధవయ్య, జేసీ చెన్నయ్య, కొత్తపల్లె శ్రీనివాసులు, టీపీ నరసింహులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. దళితుల ఓట్లతో గెలచి వారి ఆచార వ్యవహారాలు, ఆచరించే విధానాలపై, ఆటవికంగా చదువుకోని హీనులంటూ అనుచిత వాఖ్యలు చేయడంపై మంత్రిపైన కేసు నమోదు చేసి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

సినిమా గైడ్

మైదుకూరు

విజయ్	: లై
భారత్	: నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక

ఖాజీపేట

రాజ్	: జయ జానకి నాయక

దువ్వూరు

రాయల్	: శతమానం భవతి

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

నేడు ఓపెన్‌స్కూల్‌పై అవగాహన సదస్సు

జమ్మలమడుగు: విజ్ఞాన్ ఓపెన్ స్కూల్ జమ్మలమడుగు వారి ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్‌పై జిల్లాస్థాయి అవగాహన సదస్సు ఎంపీడీవో కార్యాలయం వద్దగల ఎస్‌ఎస్‌ఆర్ యాదవ్ స్కూలులో ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంట లకు నిర్వహించనున్నట్లు కో ఆర్డినేటర్ బి.చంద్రమౌళి తెలి పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సద స్సుకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర సమన్వయ కర్త వెంకటేశ్వర్‌రావు, కడప జిల్లా సమన్వయకర్త ఉలసాల రామసుబ్బన్న హాజరవుతారన్నారు. నియత పాఠశాలలో చదువుకునే అవకాశం లేని విద్యార్థినీ విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, గృహిణిలు, డ్రైవర్లు, వృత్తి వ్యాపార రంగంలో ఉన్నరు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘ సభ్యులు సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం


వినియోగదారులకు సూచనలు ఇస్తున్న ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ శివప్రసాదరెడ్డి

ముద్దనూరు: విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేర మని, ప్రజలు అక్రమ విద్యుత్ వినియోగించ రాదని, అక్రమ విద్యుత్ వేపడితే చట్టపర మైన చర్యలు తప్పవని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ శివప్రసాద్ హెచ్చరించారు. మండల పరిధి ఉప్పలూరు గ్రామంలో శనివారం విద్యుత్ వినియోగంపై గ్రామ సభ నిర్వహిం చారు. అందులో భాగంగా ఎస్ఈ మాట్లా డుతూ విద్యుత్ మీటర్లు లేని వారు కొత్తమీ టర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ మీటర్లు ఉండి అధికలోడు ఉన్న వినియోగ దారులు అడిషనల్ లోడు చెల్లించాలన్నారు. వినియోగదారులు సకాలంలో విద్యుత్ బి ల్లులు చెల్లించి ట్రాన్స్‌కో అభివృద్ధికి సహకరిం చాలన్నారు. విద్యుత్ సర్వీసు ఉన్న వినియో గదారులు కొక్కీలు తగిలించకుండా విద్యుత్ స్తంభం వద్ద కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాల న్నారు. డీఈ విజయన్, ఏడీఈలు మల్లారెడ్డి, చక్రపాణి, ఏఈ ఓబులరెడ్డి పాల్గొన్నారు.

మైలవరం ఉత్తర కాలువలోకి మురికినీరు


మైలవరం ఉత్తర కాలువలోకి ప్రవహిస్తున్న జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని మురికినీరు

జమ్మలమడుగు: నగర పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ, డాక్టర్ ఎంపీ మునిరెడ్డి కాలనీ, రామిరెడ్డిపల్లె రోడ్డు నివాస ప్రాంతాల గృహాల నుంచి వెలువడే మురికినీరు మైల వరం జలాశయం ఉత్తర కాలువలోకి చేరుతోంది. కొందరు రైతులు కాలువలోని మురికినీటిని సాగు పంటలకు ఉపయో గిస్తూ ప్రజలకు అనారోగ్యాన్ని అంటగడుతున్నారు. జమ్మల మడుగు గ్రామ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా 2005 సంవత్సరంలో రూపాంతరం చెందింది. పట్టణంలో మురికినీటి కాలువల నిర్మాణం సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో ప్రతి వార్డులో సమస్యలున్నాయి. చాలా కాలనీల్లో మురికినీటి నీరు సక్రమంగా ప్రవహించడంలేదు. డాక్టర్ ఎంపీ మునిరెడ్డి కాలనీలో నిర్మించిన కాలువలు సక్ర మంగా లేకపోవడంతో కాలువల్లోని మురికినీరు ప్రధాన కాలువకు చేరడంలేదు. కాలువలోని మురికినీరు వెనక్కు వస్తుండటంతో చాలా మంది వారి ఇంటి ముందున్న కాలు వను మట్టితో పూడ్చేశారు. పెద్దపసుపుల మోటు నుంచి విద్యుత్తు స్టేషన్ వరకు నిర్మించిన మురికినీటి కాలువ చాలా చోట్ల మట్టితో కూరుకుపోయింది. కొందరు వాణిజ్య సముదా యాలు నిర్మించేందుకు వేసిన మట్టితో కాలువలను వారికి అనుకూలంగా ఉద్దేశ్యపూర్వకంగా పూడ్చివేశారు. పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలు చేసి డ్రైనేజీ సమస్యలను పరిష్కరిం చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అవీ.. ఇవీ..

ఏటూరు గ్రామాన్ని పరిశీలించిన స్పెషల్ కలెక్టర్


స్పెషల్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న జనం

కొండాపురం : జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ నాగేశ్వర్‌రావు శనివారం మండలంలోని ఏటూరు గ్రామాన్ని పరిశీలిం చారు. గ్రామాన్ని పూర్తిగా ముంపులోకి తీసుకునేందుకు సాధ్యాసాధ్యాలను తెలుసుకునేందుకే ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. ఇప్పటికే కలెక్టర్ గ్రామాన్ని పరిశీలించిన నేప థ్యంలో మరోసారి స్పెషల్ కలెక్టర్ గ్రామానికి వచ్చారు. 212 కాంటూరు కింద చిత్రావతి నది వద్ద నుంచి తమ గ్రామం లోకి నీరు పూర్తిగా వచ్చి మునిగిపోయే అవకాశం ఉందని గ్రామస్తులు స్పెషల్ కలెక్టర్‌కు చెప్పారు. వర్షాకాలంలో అయితే ఈ పరిస్థితి తీవ్రంగా ఉంటుందని వారు ఆయన విన్నవించారు. ఇప్పటికే సగభాగాన్ని ముంపులోకి తీసుకు న్నారని ఇలాంటి పరిస్థితుల్లో నీరు పూర్తిగా గ్రామంలోకి వచ్చే అవకాశం ఉన్నందున గ్రామాన్నంతా ముంపులోకి చేర్చాలని వారు కోరారు. ఈ విషయాలన్నీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని స్పెషల్ కలెక్టర్ గ్రామస్తులకు చెప్పారు. సర్పంచు వెంకటమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

'మంత్రి ఆదిపై ఎందుకు చర్యలు తీసుకోవాలి'

జమ్మలమడుగు రూరల్: మంత్రి ఆదినారాయణరెడ్డిపై కొంతమంది దళిత సంఘ నాయకులు చర్యలు తీసుకోవా లని కోరుతున్నారని, ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవా లని ఓసీ సమాఖ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాముల బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి ఏదైనా తప్పు మాట్లాడి ఉంటే నేరుగా అడగాల న్నారు. ప్రజలను రెచ్చగొట్టకుండా ఉండాలని కోరారు.

మృతురాలు జయమ్మకు సంతాపం

జమ్మలమడుగు రూరల్: డి.కె.జయమ్మ మృతిని పురస్కరించుకుని శనివారం విశ్రాం త ఉపాధ్యాయులు, ఆ సంఘం గౌరవాధ్య క్షులు పొన్నారి దస్తగిరి, అధ్యక్షుడు దేవ దానం సంతాపం తెలిపారు. అనంతరం పెన్న నర్స్ హోం నందు పెన్ననర్సు మృతురాలి ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో వెంకటయ్య, రామచంద్రుడు, లాల్ మియా, బాలమద్దిలేటి, ఓబుళరెడ్డి, ఆనంద రావు, రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బరా యుడు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

జమ్మలమడుగు రూరల్: అంగన్వాడీ కార్య కర్తల సమస్యలు పరిష్కరించాలని శనివా రనం సాయంత్రం అంగన్వాడీ కార్యకర్తలు సీడీపీవో ముంతాజ్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త లు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రతి ఆవాస ప్రాంతంలో అంగన్వాడీ సేవలు అందించాలని ఆదేశాలు ఉన్నాయ న్నారు. 150 నుంచి 400 మంది జనాభా కలి గిన చోట అంగన్వాడీ కేంద్రంకానీ, మినీ అంగన్వాడీ కేంద్రం కానీ ఉండాలని నిబం ధన ఉందన్నారు. 500 నుంచి వెయ్యి మంది జనాభా కలిగిన చోట మెయిన్ అంగన్వాడీ కేంద్రం సెంటర్ ఏర్పాటు చేయాలని ఉంద న్నారు. ప్రస్తుతం ఆ నిబంధనలు తుంగలో తొక్కి అంగన్వాడీ కేంద్రాలను 2 నుంచి 3, 3 నుంచి 4 అంగన్వాడీ కేంద్రాలు కలిపి ఒక చోట ఏర్పాటు చేయాలని చూస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి ఇబ్బంది కలుగ కుండా చూడాలన్నారు.

అక్రమాలపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోండి


రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ వెంక టేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల యాజమాన్యం నకిలీ డా క్యుమెంట్లతో యూనివర్సిటీ గుర్తింపు తెచ్చుకుంది. అఫిలియే షన్ ప్రక్రియలో యూనివర్సిటీ అధికారులు అవినీతికి పాల్పడి గుర్తింపునిచ్చారని ఆర్ఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు ఓబు లేసు పేర్కొన్నారు. శనివారం ఆర్ఎస్ఎఫ్ నేతలు తహసీ ల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, ఎస్వీ డిగ్రీ కళాశాల అఫిలియేషన్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల అనుమతులు గుర్తిం పుకోసం నకిలీ భూపత్రాలు పెట్టి యూనివర్సిటీ అఫిలియే షన్ తెచ్చుకున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా చాలా కళాశాలలోని అక్రమంగా అఫిలియేషన్ పొందాయన్నారు. ప్రొద్దుటూరులోని ఎస్వీ డిగ్రీక ళాశాల సొంత భవనాలు లేకున్నా అద్దె భవనాల్లో కొనసాగుతున్న యూనివర్సిటీ అధికా రులను సైతం తప్పుదోవ పట్టించి శాశ్వత ఉర్తింపు తెచ్చుకు న్నారన్నారు. యూనివర్సిటీ సీడీసీ అధికారులు గతంలో ఈ కాలేజీకి గుర్తింపు ఇవ్వడానికి నిరాకరించిన ఆ అధికారి మార గానే భారీగా ముడుపులు చెల్లించి అక్రమ మార్గంలో రెండు ఎకరాల భూమి ఉన్నట్లు నకిలీ భూపత్రాలతో అఫిలియేషన్ పొందినట్లు యూనివర్సిటీ అధికారులు గుర్తించారన్నారు. ఆర్ ఎస్ఎఫ్ పట్టణ కమిటీ నేతలు అనిత, జామవా, కల్యాణ్, నాగరాజు, రామ్‌సంజీవ్‌లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ముద్దనూరు: స్థానిక బాలికల ఉన్నత పాఠశాల, అభ్యుదయ ప్రాథమిక పాఠశాలలో బాధ్యతలు నిర్వహించి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను శనివారం విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ ముఖ్యఅతిథిగా ఎంఈఓ విజయభాస్క రరెడ్డి పాల్గొన్నారు. అందులో భాగంగా చిన్నారులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులకు పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. అలాగే గ్రా మంలో ఊరేగించారు. ప్రధానోపాధ్యాయుడు మనోహర్‌రెడ్డి, జీసీఎం.రెడ్డి, రామ్మోహనరావు, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం



బాలసూర్యారావును సన్మానిస్తున్న రోటరీక్లబ్ వారు

ప్రొద్దుటూరు క్రైం : అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని స్థానిక అమ్మవారిశాలవీధిలోని వాసు స్టూడియోలో శనివారం ఘనంగా నిర్వహించారు. రోటరీక్లబ్ ప్రొద్దుటూరు వారి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాయలసీమలో మొట్టమొ దటి సారి కరెంట్ ఫొటోను పరిచయం చేసిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ టి.బాలసూర్యారావును రోటరీక్లబ్ అధ్యక్షుడు ఎండీ అయూబ్‌ఖాన్, కార్యదర్శి పెంచలయ్య తదితరులు ఘ నంగా సత్కరించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సమా వేశంలో అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ బాలసూర్యారావు ఫొటోగ్రాఫర్‌గా, మంచి వక్తగా, సేవాభావం కలిగిన వ్యక్తి పట్టణ ప్రజలకు సుపరిచితులని కొనియాడారు. రొటేరియన్ సాధు గోపాలక్రిష్ణ మాట్లాడుతూ ప్రొద్దుటూరు వాసి వాసుదే వరావు కుమారుడైన బాలసూర్యారావు 1934లో వాసు స్టూడియో స్థాపించి, మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, మాజీ ముఖ్యమంత్రులు ఎన్‌టీ రామారావు, వైఎస్ రాజశేఖరరెడ్డి లాంటి ఎందరో ప్రముఖులను పోటోలు తీసిన ఘనత బాల సూర్యారావుది అన్నారు. డాక్టర్ రాజారామ్మోహన్‌రెడ్డి, రాజ్‌కు మార్, సూర్యనారాయణరెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పరివర్తన కార్యక్రమానికి తరలిన జనం

ముద్దనూరు: మండలం నుంచి కడపలో నిర్వహించే పరి వర్తన కార్యక్రమానికి శనివారం 30 మందిని తరలించినట్లు ఎస్ఐ నరసింహారెడ్డి తెలిపారు. గతంలో పట్టుబడిన మట్కా నిర్వాహకులను, బెట్టింగ్ రాయుళ్లను తరలించినట్లు ఈ సందర్భంగా ఎస్ఐ వివరించారు.

లక్ష్మీనృసింహ స్వామికి ప్రత్యేక పూజలు

పెండ్లిమర్రి: నాలుగవ శ్రావణ శనివారం పురస్కరించుకుని వెయ్యినూతలకోనలో వెలసిన లక్ష్మీనృసింహస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

తెగుళ్ల నివారణ చేపట్టండి

సికెదిన్నె: రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో తెగుళ్ళను నివారించాలని ఏరువాక సెంటర్ సమన్వయకర్త డాక్టర్ అంకయ్యకుమార్ తెలిపారు. జిల్లాలోని గాలివీడు మండలంలోని లక్ష్మీనారాయణతో గరుగుపల్లె, చిక్కనవాళ్ళవాళ్ళపల్లె, కొత్తపల్లె గ్రామాలలో పర్యటించి వరి పంటను ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వరిపైరుకు వెన్నుదశలో బ్యాక్టీరియా తెగులు ఎక్కువగా ఆశిస్తుందని, ఇది ఆకులపై పసుపు పచ్చ నీటిమచ్చలు, ఆకుల చివరనుంచి మొదలై మట్టలపై వ్యాపిస్తుందాన్నరు. ఇటువంటి తెగుళ్ళ తట్టుకునే ఎంటీయు 9992, జెజిఎల్ 1118, ఎంటీయు 7029, 4870 సాగుచేయడం మంచిదన్నారు. అంతేగాక ఆకుచుట్టు పురుగు గొంగళి పురుగు ఆకు మడతలో ఉండి పత్రహరితాన్ని తినేయడం వల్ల ఆకులు తెల్లబడతాయన్నారు. ఈ తెగుళ్ల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఏ లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.


వరి పంటలను పరిశీలిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

సాక్షరభారత్ కేంద్రాలను విధిగా తెరవాలి


పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎంపీడీవో

పెండ్లిమర్రి: మండల పరిధిలోని సాక్షర భారత్ కేంద్రాలను గ్రామ కో-ఆర్డినేటర్లు విధిగా తెరవాలని ఎంపీడీవో మల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఎంపీడీవో సభా భవనంలో గ్రామ కో-ఆర్డినేటర్లకు నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో ఎన్ ఐవోఎస్ (15వ దశ) పరీక్ష ఈనెల 28వ తేదిన జరుగుతుందన్నారు. గత పరీక్షలో ఫెయిలైన వారు, సి గ్రేడ్ వచ్చిన వారు, 18 సంవత్సరాలు నిండిన వయోజన నిరక్షరాస్యులు ఈ పరీక్షకు అర్హులన్నారు. అనంతరం ఎన్ ఐవోఎస్ పరీక్ష పొసెస్సర్ ఎంపీడీవో విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంసీవో చంద్రమోహన్ రెడ్డి, వీసీవోలు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

సికెదిన్నె: మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మిగతా మండలాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతామని జడ్పీటీసీ వెంటక సుబ్బమ్మ తెలిపారు. మండల కేంద్రమైన చింతకొమ్మదిన్నెలోని ఎంపీడీవో కార్యాలయంలోఎంపీపీ వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మండంలోని అన్ని పంచాయతీలను అభివృద్ధి పరిచి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎంపీపీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అధికారులు కృషి చేయాలని అన్ని రకాలుగా అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు నివేదికను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రారెడ్డి, తహసీల్దార్, మధుసూదన్ రెడ్డి, ఎంఈవో నాగమునిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

సికెదిన్నె: అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని కడప నగర కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి తెలిపారు. కడప నగర శివారు ప్రాంతమైన పాలకొండల్లో చివరి శ్రావణ శనివారం సందర్భంగా శ్రీబాలాజీ ట్రస్టు చైర్మన్ ఏటూరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణ మాసంలో ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తున్న ఏటూరు రామచంద్రారెడ్డి భక్తుల ఆకలి తీరుస్తున్నారన్నారు. ఆకలి మనిషికి ప్రధాన శత్రువని శత్రువుని, దాన్ని జయించడం అంటే ఆకలి తీర్చడమేనన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పాలకొండ్రాయుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఏటూరు కుటుంబ సభ్యులతో పాటు ట్రస్టు సభ్యులు, న్యాయవాది వేణుగోపాల్, 15వ డివిజన్ టీడీపీ ఇన్ చార్జి శంకర్‌నాయక్, సుబ్బారెడ్డి, జాఫర్, తదితర భక్తులు పాల్గొన్నారు.


అన్నం వడ్డిస్తున్న కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి

కన్నులపండువగా వీరాంజనేయస్వామి గ్రామోత్సవం

వీరపునాయునిపల్లె: వీరపునాయునిపల్లెలో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి గ్రామోత్సవం కన్నులపండువగా జరిగింది. శ్రావణ శనివారం సందర్భంగా ఆలయ నిర్వాహకుడు సుబ్బానాయుడు ఆధ్వర్యంలో గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. వీరాంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్ పల్లకిలో ఉంచి పుష్పాల అలంకరణలు చేశారు. గ్రామంలోని పురవీధుల గుండా డప్పువాయిద్యాలతో బాణసంచా పేల్చుతూ గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయకర్పూరాలను సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమంలో సంగమేశ్వర విద్యాసంస్థల అధ్యక్షుడు సుధీర్, సునీల్, ఉపాధ్యాయులు బ్రహ్మనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, ప్రభాకర్, కండక్టర్ గంగాధర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా రాహుకాల అభిషేకం

వల్లూరు: శ్రావణ మాసం చివరి శనివారం, అంతేకాకుండా శని త్రయోదశి కూడా రావడంతో వివిధ దేవాలయాల్లో శనేశ్వరునికి తైలాభిషేకం నిర్వహించారు. పైడికాలువ గ్రామంలో ఉన్న రాజ్యలక్ష్మీసమేత చెన్నకేశవ ఆలయంలో రాహుకాల సమయంలో అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి రుద్రంతో కూడిన అభిషేకాన్ని నిర్వహించారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులు అన్నదాన కార్యక్రమాలను హరినారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే గోటూరు, వల్లూరు, కోట్లూరు తదితర గ్రామాలలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయాల్లో ఆకుపూజలు, వడమాలలతో భక్తులు పూజించారు. గోటూరు ఆంజనేయస్వామి గుడి వద్ద రాత్రి నిరంతర రామభజనను నిర్వహించారు.

నిరవధిక సమ్మెలో తపాలా గ్రామీణ ఉద్యోగులు

వల్లూరు: కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాల పట్ల గ్రామీణ ప్రాంతంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న గ్రామీణ డాక్ సర్వీసు ఉద్యోగస్తులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తోందని తపాలా ఉద్యోగులు పేర్కొన్నారు. శనివారం తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మె నాల్గో రోజుకు చేరింది. దీంతో మండలంలో తపాలా సేవలు నిలిచిపోయాయి. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలని గ్రామీణ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కంటి పరీక్షలు నిర్వహించిన ఎయిమ్స్ వైద్యులు

● 50 సంవత్సరాలు వృద్ధులకు పరీక్షలు ● జిల్లాలో 10 రోజుల పర్యటన

సికెడిన్నె: కంటి చూపు ఎంతో ముఖ్యమైనదని, వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకుని అద్దాలు వాడాలని ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. మండల కేంద్రమైన చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 50 సంవత్సరాల వయస్సు కలిగిన వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎయిమ్స్‌కు చెందిన వైద్యబృందం నాలుగు విభాగాలుగా ఏర్పడి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి అద్దాలు అందించడం లేదా ఆపరేషన్ కు సిఫార్సు చేశారు.

3 వేల మందికి పరీక్షలు

జిల్లా వ్యాప్తంగా 3 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి జాతీయ నేత్ర సర్వేలో రిపోర్టు అందించనున్నారు. జిల్లాలో 10 రోజల పాటు వివిధ గ్రామాలలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. అందులో భాగంగా మండలంలోని బాలుపల్లె, మూలవంక గ్రామంలో ఈనెల 26, 27 తేదీలలో కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్య బృందంతో పాటు స్థానిక వైద్యుడు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

తేనేటీగల పెంపకం లాభదాయకం

సికెదిన్నె: తేనెటీగల పెంపకం ఎంతో లాభదాయకమని కేవీకే సమన్వయకర్త డాక్టర్ వీరయ్య తెలిపారు. మండలంలోని కృషి విజ్ఞాన్ కేంద్రంలో శనివారం తేనే టీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేనె ఎంతో మధురమైనదని, అలాగే అనేక రకాల జబ్బులకు దివ్య ఔషధంగా పని చేస్తుందన్నారు. అటువంటి తేనె కల్తీమయంగా మారి ప్రజలకు అందుతోందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తేనె అందించుటకు యువత ముందుకు వచ్చి తేనెటీగల పెంపకం చేపట్టాలన్నారు. తేనెటీగల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎంతో సులభమన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త కరుణాసాగర్, డాట్ సెంటర్ సమన్వయకర్త వీరయ్య, కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్తలు

కుళాయి నీటిని పరిశీలించిన అధికారులు

చెన్నూరు: ఉప్పరపల్లె గ్రామ దళితవాడలో తాగునీటికి ఉపయోగిస్తున్న కుళాయిలో వస్తున్న తెల్లని శుద్ధ నీటిని ఎంపీడీవో మహబూబ్‌బీ, తహసీల్దార్ సత్యానందం శనివారం పరిశీలించారు. నీరు కాసేపు మామూలుగా వచ్చినప్పటికీ ఆ తర్వాత తెల్లగా రావడంతో తాగేందుకు వాడుకోరాదని ప్రజలకు తెలిపారు. బోరులో అదనపు పైపులు వేసినా బాగుండవని, కొత్తగా మరో బోరును వేసుకోవాలంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. దీంతో బోరు పాయింటు ఆలస్యం కాకుండా వేస్తారని కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ పరమేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ సిలిండర్ పేలి 4 బస్తాల ధాన్యం బుగ్గి

సికెదిన్నె: మండలంలోని రసూల్‌పల్లెలో శనివారం గ్యాస్ సిలిండర్ లీకై ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. రసూల్‌పల్లెకు చెందిన గజ్జల అప్పయ్యగారి సుబ్బారెడ్డి ఇంట్లో వంట చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. గ్యాస్‌లీకై ఒక్కసారిగా మంటలు రావడంతో సుబ్బారెడ్డి కుమార్తె వెంకటలక్షుమ్మ బయటకు వచ్చి కేకలు వేసింది. దీంతో చుట్టు పక్క ల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయ త్నం చేశారు. మంటలు ఎగిసి పడటంతో పక్కనే ఉన్న 4 బస్తాల వడ్లు, బట్టలు, మంచం తదితర వస్తువులతో పాటు రూ.4వేల నగదు కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. ఈప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణహాని జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

సినిమా గైడ్

కమలాపురం

ప్రదీప్	: నేనే రాజు నేనే మంత్రి

చెన్నూరు

కృష్ణ	: ఫిదా

ఆంధ్రజ్యోతి
13
పులివెందుల
కడప । ఆదివారం 20 ఆగస్టు 2017
పులివెందుల । తొండూరు । వేముల । వేంపల్లె । లింగాల । సింహాద్రిపురం । చక్రాయపేట

సింహాద్రిపురం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	7674950740	హౌసింగ్ ఏఈ	7093931133
ఎంపీడీఓ	9959558658	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122393
ఎస్ఐ	9440796978	ఎంఈఓ	9966452012
పీఆర్ ఏఈ	9440979754	ఏఓ	9966438569
విద్యుత్ ఏఈ	9440811936	వైద్యాధికారి	9491358849

భక్తులతో కిటకిటలాడిన అంజన్న క్షేత్రాలు





తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి, పాటిమీద ఆంజనేయస్వామి, అన్నదానం నిర్వహిస్తున్న రాఘవేశ్వర

పులివెందుల టౌన్: శ్రావణ మాసం చివరి శనివారం అంజన్న ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా ఉదయం నుంచి ఆంజనేయస్వామి క్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి ఎంతో ఇష్టమైన ఆకుపూజలు చేయించి నైవేద్యాలు సమర్పించారు. పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి, పాతమార్కెట్‌లోని ఆంజనేయస్వామి ఆలయం, కోతి సమాధి, ముద్దనూరు రోడ్డులోని పీడబ్ల్యూడీ కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయాల్లో శ్రావణ మాస పూజలు చేశారు. దీంతో భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. మార్కెట్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో అంజన్నను వెండి ఆభరణాలతో అలంకరించి భజనలు నిర్వహించారు. సాయంత్రం అంజన్న గ్రామోత్సవం నిర్వహించారు. పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శనివారం ఘనంగా ముగిశాయి.

తొండూరులో.....

తొండూరు: శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో తొండూరు పాటిమీద ఆంజనేయస్వామి ఆలయంలో ఆకుపూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆకుపూజలు చేశారు. అలాగే అన్నదానం చేపట్టారు.

వేములలో...

వేముల: శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో మండల కేంద్రమైన వేములలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వేముల వాసి రాఘవేశ్వర ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గండికి వెళ్లే భక్తులతో పాటు గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చుక్కల భూములను పట్టా చేసుకోవచ్చు



మండలంలోని చుక్కల భూములను రైతుల అధీనంలో 12 ఏళ్లు ఉంటే పట్టా భూములుగా చేసుకోవచ్చు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో తహసీల్దార్ కనకదుర్గయ్య వెల్లడించిన అంశాల్లోకెళితే....

తొండూరు

?: చుక్కల భూములపై స్పందన

!: చుక్కల భూములను రెవెన్యూ రికార్డుల్లో పరిశీలించి రైతులు ఇచ్చిన అర్జీని బట్టి వాటిని పరిశీలిస్తామన్నారు.

?: చుక్కల భూములు ఎన్నేళ్లు వారి అధీనంలో ఉండాలి

!: రైతులు చుక్కల భూములను 12 ఏళ్లు ఎవరి అధీనంలో ఉంటే వారు పట్టా చేసుకునే అవకాశం ఉంటుంది.

?: రైతులు చుక్కల భూములకు పట్టా ఎలా పొందాలి

!: రైతులు చుక్కల భూములను పట్టా భూములుగా మార్చుకునేందుకు మొదట రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి వారి అదీనంలో ఉన్నట్లు నకలు తీసుకుని 1బి, పాసుబుక్కు జిరాక్సు తీసుకుని మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి. ఆ దరఖాస్తును పరిశీలించి కలెక్టర్ కార్యాలయానికి పంపుతాము. కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత పట్టా భూములు చేసుకునే అవకాశం ఉంటుంది.

?: గ్రామ సభలకు స్పందన ఎలా ఉంది

!: ప్రభుత్వం చేపట్టిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలపై స్పందన బాగా ఉంది. వచ్చిన అర్జీలపై పరిష్కరిస్తున్నాం.

?: కార్యాలయానికి వచ్చిన అర్జీలను ఎలా పరిష్కరిస్తున్నారు?

!: రైతులు కార్యాలయంలో ఇచ్చిన అర్జీలను రికార్డులు పరిశీలించి అనువుగా ఉంటే ఇక్కడే పరిష్కరిస్తాం, లేకుంటే ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుంది.

కనకదుర్గయ్య, తహసీల్దార్, తొండూరు

ప్రతి విద్యార్థి పరిశోధనలు చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గోవిందరాజులు, హాజరైన విద్యార్థులు తల్లిదండ్రులు

పులివెందుల టౌన్: ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పరిశోధనలు చేయాలని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరాజులు పేర్కొన్నారు. శనివారం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతిలో విద్య, ప్రాక్టికల్స్‌పై పట్టుసాధించాలన్నారు. కళాశాల ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రముఖ కంపెనీలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. క్రీడలు, ఆధునిక లైబ్రరీ అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. అనంతరం కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువు, వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంబల్లె దళితులకు గేదెలు మంజూరు

సింహాద్రిపురం: 22 మంది కాంబల్లె దళిత మహిళలకు ప్రభుత్వం గేదెలు మంజూరు చేసిందని సర్పంచు భూమిరెడ్డి ఉమాదేవి తెలిపారు. శనివారం లబ్ధిదారులకు వెలుగు అధికారులతో కలిసి కాంబల్లెలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఒక్కో గేదెకు రూ. 15వేలు చెల్లిస్తే ప్రభుత్వం రూ. 45వేలు ఇస్తుందన్నారు. దీంతో లబ్ధిదారునికి రూ. 60వేలు విలువైన గేదె వారిసొంతం అవుతుందన్నారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో ప్రత్యామ్నయ ఆదాయ వనరులపై దృష్టిసారించాలన్నారు. మహిళలు పాడిపరిశ్రమపై శ్రద్ధచూపితే కుటుంబ పోషణ సులభతరమవుతుందన్నారు. మహిళలకు కూడా ఆర్థిక పరిపుష్టి ఒనగూరుతుందన్నారు. ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ సబ్సిడీ పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకుని ఆర్థిక వనరులు పెంచుకోవాలని సర్పంచు ఉమాదేవి సూచంచారు. కార్యక్రమంలో వెలుగు అధికారి గంగాధర్, లబ్దిదారులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో సూచనలిస్తున్న సర్పంచు ఉమాదేవి

మీజిల్స్, రుబెల్లాపై అవగాహన

వేముల: దుగ్గన్నగారిపల్లె వద్దనున్న సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ స్కూల్లో శనివారం మీజిల్స్, రుబెల్లాపై టీకాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ అంకాళమ్మ విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా గురించి వివరించారు. ఈ వ్యాక్సిన్ వేసుకోవడం వలన ప్రాణాంతక వ్యాధుల నుంచి బయటపడవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బషీరున్, వైద్యసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




టీకాపై విద్యార్థులకు వివరిస్తున్న హెచ్ఈ, టీకా వేస్తున్న డాక్టర్

టీటీడీ విజిలెన్స్ తనిఖీ

తొండూరు: తొండూరులోని టీటీడీ కళ్యాణమండపాన్ని తిరుపతి తిరుమల దేవస్థాన విజిలెన్స్ అధికారులు శనివారం తనిఖీ చేశారు. 16,17వ తేదీల్లో జరిగిన ఓ వివాహం కోసం అద్దెకు తీసుకున్న వారు టెంట్లను తొలగించక పోవడంతో టీటీడీ అధికారులకు విషయం తెలిసింది. దీంతో వారు తొండూరుకు చేరుకుని అక్కడ పని చేస్తున్న వాచ్ మెన్ ను ఎందుకు అలాగే ఉంచారని ప్రశ్నించారు. అలాగే కళ్యాణమండప రికార్డులను పరిశీలించినట్లు సమాచారం.

సినిమా గ్రేడ్

పులివెందుల	
మారుతి	: ఫిదా
లక్ష్మీ	: నక్షత్రం
రాఘవేంద్ర	: లై
శ్రీనివాస	: జయ జానకి నాయక
సుజాత	: నేనే రాజు నేనే మంత్రి
వేంపల్లె	
తిరుమల	: శమంతకమణి
వెంకటేశ్వర	: ఫిదా
మూర్జహాన్	: గౌతంనంద